LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 236, | పేజీలు -12 | గురువారం - 03 - జూలై - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## ‘నితీష్‌కు తెలివే లేదు’ తేజస్వి సంచలన వ్యాఖ్యలు




పట్నా: ఈ ఏడాది చివరిలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో అక్కడి రాజకీయాలు హీటెక్కుతున్నాయి. రాజకీయ నేతలు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ, ఎన్నికల వాతావరణానికి కొత ఊపు తెస్తున్నారు. తాజాగా బీహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు.

## నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం... దేశం దాటిస్తాం

తీవ్ర నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను దేశం నుంచి బహిష్కరించాలని ట్రంప్ ప్రతిపాదన




ఫ్లోరిడాలోని వలసదారుల నిర్బంధ కేంద్రంలో సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తీవ్రమైన నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను కూడా దేశం నుంచి బహిష్కరించాలనే కొత్త ఆలోచనను ఆయన తాజాగా బయటపెట్టారు.

## జీఎస్టీ తగ్గింపు ఆలోచనలో కేంద్రం.. భారీగా తగ్గనున్న ధరలు

మధ్యతరగతికి త్వరలో గుడ్ న్యూస్ చెప్పనున్న కేంద్ర ప్రభుత్వం




వంట సామాగ్రి, బట్టలు, టూత్‌పేస్ట్, కుక్కర్లు, బట్టలు వంటివి చౌకగా మారే ఛాన్స్

12% జీఎస్టీ శ్లాబును రద్దు చేసేందుకు యత్నం.. కొన్ని రాష్ట్రాల అభ్యంతరం

త్వరలో జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం




## కాంగ్రెస్ లో చేరుతున్నారనే వార్తలపై రాజాసింగ్ స్పందన

ఇటీవల బీజేపీకి రాజీనామా చేసిన రాజాసింగ్

కాంగ్రెస్, బీఆర్ఎస్ లలో చేరబోనని స్పష్టీకరణ

శివసేనలో చేరే అవకాశాలపై ఊహాగానాలు

హైదరాబాద్: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. తాను బీజేపీకి రాజీనామా చేసిన

## చంద్రబాబు, రేవంత్ మధ్య చీకటి ఒప్పందం ఉంది: హరీశ్ రావు

- చంద్రబాబుకు రేవంత్ బ్యాగ్ మ్యాన్ గా మారారన్న హరీశ్
- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా బనకచర్లకు మద్దతిస్తున్నారని విమర్శ
- రేవంత్ కు బేసిన్ల గురించి తెలియదని ఎద్దేవా




హైదరాబాద్: ఏపీ సీఎం చంద్రబాబు కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ‘బ్యాగ్ మ్యాన్’గా మారి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రాష్ట్ర హక్కులు, ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కేవలం తన రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతి భవన్‌లో నీటిపారుదల శాఖపై

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి!

## సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

- ★ కార్పొరేట్ వైద్యులు నెలకు ఒకసారైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ చేయాలని విజ్ఞప్తి
- ★ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచినట్లు వెల్లడి
- ★ రూ. 3 వేల కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం, నిమ్స్‌లో మరో 2 వేల పడకలు
- ★ డిసెంబర్ 9 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7 వేల పడకలతో కొత్త ఆసుపత్రులు




హైదరాబాద్: కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు ఏడాదిలో కనీసం ఒక నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు సేవలు అందించే ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. ఒక సామాజిక బాధ్యతగా సామాన్య ప్రజలకు సేవలు అందించడం వల్ల వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తుందని అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఏఐజీ నెలకొల్పిన నూతన ఆసుపత్రిని ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్పొరేట్ రంగంలో ఉన్న వైద్యులు ప్రభుత్వ సేవలు అందించాలంటే అనుసంధానం చేయడానికి వీలుగా ఇప్పటివరకు

## హిమాచల్‌లో జల ప్రళయం.. 10 మంది మృతి, 34 మంది గల్లంతు




ఢిల్లీ: హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. కుండపోత వర్షాల కారణంగా సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో ఇప్పటివరకు 10 మంది మరణించగా, మరో 34 మంది గల్లంతయ్యారు. ముఖ్యంగా మండి జిల్లాలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గత 32 గంటల్లో సుమారు 332 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాష్ట్రంలో నిన్న 11 కుండపోత వర్షాలు (క్లౌడ్‌బరస్ట్), నాలుగు ఆకస్మిక వరదలు, ఒక భారీ కొండచరియ విరిగిపడిన ఘటన నమోదైనట్టు అధికారులు తెలిపారు. వీటిలో ఎక్కువ శాతం మండి జిల్లాలోనే




## పాశమైలారం ఘటన సిగాచీ పరిశ్రమ వద్ద బాధితుల కుటుంబసభ్యుల ఆందోళన

గల్లంతైన వారి ఆచూకీ చెప్పాలంటూ డిమాండ్

## జులై 9న చిత్తూరు జిల్లాకు వైఎస్ జగన్




తిరుపతి: కూటమి ప్రభుత్వంలో మామిడి రైతులకు ఆర్థిక కష్టాలు రెట్టింపు అయ్యాయి. ఆరుకాలం కష్టపడి పండించిన మామిడి పంటను కొనేవారు కరువవడంతో రైతు కంట కన్నీరు కారుతోంది. బరువెక్కిన హృదయంతో వెనుదిరిగి వెళుతున్న రైతులు ఈ ప్రభుత్వంలో బతకలేమని మామిడి చెట్లను నరికివేస్తున్నారు. ఈ క్రమంలో జులై 9న వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తురు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్‌ను సందర్శించనున్నారు. అక్కడ మామిడి రైతులను పరామర్శించనున్నట్లు పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి బుధవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తిరుపతి క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లాలో లక్షల హెక్టార్లలో సాగు చేసిన మామిడి పంటను కొనేవారు లేకపోవడంతో

## ఏడాది తర్వాత శ్రీశైలంలో ఉచిత స్పర్శ దర్శనాలు ప్రారంభం




భక్తుల స్పర్శ దర్శనం కోసం కొత్తగా టోకెన్ విధానం అమలు

మంగళ, బుధ, గురు, శుక్రవారాల్లో స్పర్శ దర్శనానికి అనుమతి

మధ్యాహ్నం 1:45 నుంచి 3:45 వరకు స్పర్శ దర్శన భాగ్యం

# ఏడాది కాలంగా ఇదే మా పాలసీ

- కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన
- దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ
- ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు
- స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు
- విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి




అమరావతి: తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, ‘స్వర్ణ కుప్పం’ ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. “అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు,” అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు.

## ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి.. రైతులకు అండగా నిలుస్తాం: పవన్ కల్యాణ్




- లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్
- రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస

అమరావతి: రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు. రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని




## 140 రోజుల తర్వాత జైలు నుంచి విడుదలైన వల్లభనేని వంశీ...

- ▶▶ విజయవాడ సబ్ జైలు నుంచి విడుదలైన వల్లభనేని వంశీ
- ▶▶ ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి బెయిల్ మంజూరు చేసిన నూజివీడు కోర్టు
- ▶▶ ఫిబ్రవరి 16న అరెస్ట్ అయిన నాటి నుంచి 140 రోజులుగా జైల్లో ఉన్న వంశీ

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి!

మొదటి పేజి తరువాయి

కార్పొరేట్ రంగంలో ఉన్న వైద్యులు ప్రభుత్వ సేవలు అందించాలంటే అనుసంధానం చేయడానికి వీలుగా ఇప్పటివరకు సరైన వేదిక లేదని, అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్టు చెప్పారు. "అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఎప్పుడైనా ఇక్కడికి వచ్చినప్పుడు వారు సేవలు అందించాలంటే అందుకు తగిన ప్లాట్‌ఫామ్ ఏదీ లేదు. వారిక్కడ ఉన్న సమయంలో వారి సేవలు అందించాలనుకుంటే అందుకు అనుగుణంగా ఒక వేదిక ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం. ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ప్రాణాలు పోతాయన్న అభిప్రాయం నుంచి దూరం చేయాలన్న ఆలోచనతో కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ రంగంలో వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగానే వందేళ్ల ఉస్మానియా ఆసుపత్రికి 30 ఎకరాల స్థలం కేటాయించి 3 వేల కోట్లతో కొత్త ఆసుపత్రి నిర్మిస్తున్నాం. నిమ్స్‌లో మరో 2 వేల పడకల విభాగం ప్రారంభించబోతున్నాం. అలాగే వరంగల్, అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్ తదితర ప్రాంతాల్లో కార్పొరేట్‌కు దీటుగా రాష్ట్రంలో 7 వేల పడకలతో ఆసుపత్రులను వచ్చే డిసెంబర్ 9 నాటికి అందుబాటులోకి తేవాలని నిర్దేశించాం. పెరిగిన వైద్య ఖర్చులను దృష్టిలో పెట్టుకుని




అధికారం చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 2 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాం. దాంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇప్పటివరకు 14 వందల కోట్లు ఖర్చు చేశాం. నిరుపేదలకు వీలైనంత వరకు విద్య, వైద్యం అందించాలన్న ఆలోచనతో ఆ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. బడ్జెట్‌లో వైద్య రంగానికి 11,500 కోట్లు, విద్యకు 21 వేల కోట్లు కేటాయించాం. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్పించడమే కాకుండా వారందరి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలన్నది మా లక్ష్యం. వారందరికీ వారివారి హెల్త్ ప్రొఫైల్స్‌తో ఒక యూనిక్ ఐడీ నంబర్‌తో కార్డులను జారీ చేయాలి. మహిళలు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారు. అందుకే నివారణ చర్యల్లో భాగంగా హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయాలన్న ఆలోచన చేశాం. రాబోయే వంద సంవత్సరాలు లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌లో ఒక చాప్టర్ ఆరోగ్య రంగం. అందుకోసం డాక్టర్ నాగేశ్వర రెడ్డి గారి భాగస్వామ్యం కావాలి. క్యాన్సర్ చికిత్సకు సంబంధించి ఇటీవలే ప్రఖ్యాత ఆంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. హైదరాబాద్ నగర ప్రజలకు రెండో అతిపెద్ద ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చినందుకు డాక్టర్ నాగేశ్వరరెడ్డి గారికి అభినందనలు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 65 దేశాల నుంచి చికిత్స కోసం ఏఐజీ ఆసుపత్రికి వస్తున్నారంటే అది రాష్ట్రానికి గర్వకారణం. ఏఐజీ ఆసుపత్రి రూపొందించిన జననీ మిత్ర యాప్ వినియోగానికి సంబంధించి అధికారులను పంపించి అధ్యయనం చేయమని చెబుతాం. ప్రస్తుతం నర్సింగ్ ప్రొఫెషన్ కు జపాన్ దేశంలో మంచి డిమాండ్ ఉంది. అందుకే మన వాళ్లకు జపనీస్ ల్యాంగ్వేజ్ నేర్పించాలని నిర్ణయించాం. భారత్ వెనుకబడిన దేశం అన్న అభిప్రాయం నుంచి బయటకు తీసుకురావాలి. ప్రపంచంలోనే అనేక విషయాల్లో ఎన్నో విజయాలు సాధించిన చరిత్ర మనకున్నది" అని ముఖ్యమంత్రి గారు వివరించారు.

# జులై 9న చిత్తూరు జిల్లాకు వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి

చిత్తూరు జిల్లాలో లక్షల హెక్టార్లలో సాగు చేసిన మామిడి పంటను కొనేవారు లేకపోవడంతో రైతులు రోడ్లపైనే పారబోస్తున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే మామిడి రైతులు నష్టాలతో కుదేలవుతున్నా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు. మామిడి రైతుల కష్టాలను తెలుసుకుని, ప్రభుత్వ మెడలు వంచి గిట్టుబాటు రేటు కల్పించేందుకు వైఎస్ జగన్ ఈ ప్రాంతంలో పర్యటించనున్నారని వెల్లడించారు. ఇంకా వారేమన్నారంటే..

98 శాతం పల్ప్ ఫ్యాక్టరీలు టీడీపీకి చెందిన వారివే : పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం, పొగాకు, మిర్చి, పత్తి, మామిడి, చెరకు ఇలా ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారు. చిత్తూరు జిల్లా మామిడిపంటకు ప్రసిద్దిగాంచింది. ఈ ప్రాంతంలో అనేక పల్ప్ పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడి నుంచి పలు రాష్ట్రాలు, దేశాలకు కూడా ఎగుమతులు జరుగుతుంటాయి. కానీ ఈ ఏడాది మామిడి రైతుల పరిస్థితి దారుణంగా మారింది. జిల్లాలోని ప్రధాన మామిడి మార్కెట్‌ల వద్ద ఎక్కడ చూసినా మామిడి పంటతో కూడిన లారీలు, ట్రాక్టర్‌లే బారులు తీరి కనిపిస్తున్నాయి. రైతుల నుంచి పల్ప్ కొనుగోలు చేయాల్సిన ఫ్యాక్టరీలు గత ఏడాది ఉత్పత్తి చేసిన పల్ప్ నిల్వలే అధికంగా ఉండటం వల్ల ఈ ఏడాది మళ్ళీ పల్ప్ ఉత్పత్తి చేస్తే తమకు నష్టం వస్తుందని చెబుతున్నాయి. దీనిలో అధికశాతం పల్ప్ ఫ్యాక్టరీలు కొనుగోళ్ళు నిలిపివేశాయి. ఫలితంగా మార్కెట్‌లో మామిడి కొనేవారు లేక, రైతులు తెచ్చిన పంటను రోడ్ల మీద పారవేసి వెళ్లిపోయే దుస్థితి ఏర్పడింది. గతంలో ఎప్పుడూ రైతులు ఇంత




దారుణంగా నష్టపోలేదు. గతంలో మామిడికి రేటు పడిపోయినప్పుడు కోల్డ్ స్టోరేజీలను నిర్మించి, పల్ప్‌ను స్టోరేజీ చేసేందుకు సదుపాయాలు కల్పించారు. దీనిపై కూటమి ప్రభుత్వం ఏ మాత్రం దృష్టి సారించడం లేదు. పైగా పల్ప్ ఫ్యాక్టరీల సిండికేట్ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఉందని పథకం ప్రకారం ఒక తప్పుడు ప్రచారాన్ని ఎల్లో మీడియా ద్వారా ప్రారంభించారు. ఈ జిల్లాలో 98 శాతం పల్ప్ ఫ్యాక్టరీలు తెలుగుదేశంకు చెందిన వారివే. వారికి చెందిన పల్ప్ ఫ్యాక్టరీలతో కొనుగోళ్లు చేయించలేక, ప్రతిదానికీ వైఎస్సార్‌సీపీపై నెపాన్ని నెట్టేయడం, ఎల్లో మీడియా ద్వారా విష ప్రచారం చేయించడం చంద్రబాబుకు అలవాటుగా మారింది. సమస్యను పరిష్కరించలేక, దానిపై ఎదురుదాడి చేయడం చంద్రబాబుకు అలవాటు. ఈ పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచేందుకు, వారి పక్షనా పోరాడేందుకు జగన్ ఈ ప్రాంతంలో మామిడి మార్కెట్‌ను సందర్శించి, రైతులతో మాట్లాడనున్నారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.

దద్దమ్మ ప్రభుత్వమిది : భూమన కరుణాకర్‌రెడ్డి

కూటమి ఏడాది పాలన సందర్భంగా అబద్దాలతో పండుగలు చేసుకుంటున్న సీఎం చంద్రబాబుకు చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల కన్నీరు, వారి కష్టాలు కనిపించడం లేదు. మార్కెట్‌లో కేజీ రూ.2 లకు కూడా ఎవరూ కొనుగోలు చేసే పరిస్థితి లేదు. ఈ తరుణంలో మద్దతుధరను పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? గతంలో ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిబడింది వైఎస్సార్, వైఎస్ జగన్. చిత్తూరు జిల్లాలో లక్షల హెక్టార్లలో మామిడి పండించిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కనీసం తోటల్లోని మామిడిని కోయడం కూడా నష్టదాయకమేనంటూ రైతులు చెట్లమీదనే వదిలేస్తున్నారు. ఈ పరిస్థితిలో కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునే చర్యలు చేపట్టాలి. కానీ చంద్రబాబు మాత్రం తనకు నిత్యం భజన చేసే ఈనాడు పత్రిక, టీవీ5 మీడియాల ద్వారా మామిడి రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడానికి మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కారణమంటూ దిగజారుడు ప్రచారం చేయిస్తున్నాడు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వంలో ఉంది ఎవరో కూడా వారికి తెలియదా? పల్ప్ ఫ్యాక్టరీలు గత ఏడాది నిల్వలను చూపి, కొత్తగా మామిడి కొనుగోళ్ళు చేయడానికి ముందుకు రావడం లేదు. ఇలాంటప్పుడు ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టాలో కూడా తెలియకుండా పాలన చేస్తున్నారా? తూతూ మంత్రంగా జిల్లా కలెక్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించి, ప్రభుత్వం మద్దతుధర ఇస్తుంది, ఫ్యాక్టరీలు కేజీ రూ.4 కి కొనుగోలు చేయాలని చెప్పి వెళ్ళిపోయారు. అంతేకానీ ఫ్యాక్టరీలను ఒత్తిడి చేసి, పంటను కొనుగోలు చేయించడం లేదు. ఈ దారుణమైన పరిస్థితుల్లో రైతులు స్వచ్ఛందంగా రైతులు మామిడి తోటలను నరికేస్తున్నారు. గిట్టుబాటుధర కల్పించలేని దద్దమ ప్రభుత్వం చంద్రబాబుది. స్వయంగా మామిడి రైతులను కలిసి, వారి సమస్యలను తెలుసుకునేందుకు వైఎస్ జగన్ బంగారుపాళ్యం మార్కెట్‌కు రానున్నారని భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

# 'నితీష్‌కు తెలివే లేదు' తేజస్వి సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

తాజాగా బీహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. నితీష్ కుమార్‌కు ప్రజల్లో విశ్వసనీయత లేదని, ఆయన బీహార్‌ను ఇకపై పరిపాలించలేరని తేజస్వి యాదవ్ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్రం సిద్ధమవుతున్న వేళ తేజస్వి ఈ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది. రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)నేత తన మాజీ మిత్రుడైన నితీష్‌పై పలు వ్యాఖ్యలు చేయడమే కాకుండా, జేడీయూ కార్యాలయంలో ఎప్పుడూ లేనిది.. ఇప్పుడు ప్రధాని మోదీ ఫొటో కనిపిస్తున్నదన్నారు. నితీష్‌కు తెలివే లేదు... అందుకే మోదీ ఫోటోను కార్యాలయంలో తగిలించారని అన్నారు. ఇదే ముఖ్యమంత్రి ఒకప్పుడు ?ప్రధాని మోదీతో కరచాలనం చేసి, వివాదాల్లో చిక్కుకున్నారని తేజస్వి పేర్కొన్నారు. నితీష్ కుమార్ అతని వ్యాధయం (?) చెప్పిన మాట వినరని, ఎందులో అతనికి సమ్మతి ఉందని తేజస్వి ప్రశ్నించారు. ఆయన పార్టీ మారనని చెబుతూ, అందుకు పదే పదే ఇందుకు రుజువులు ఇవ్వడానికి ప్రయత్నిస్తుంటారని ఆరోపించారు. ఆయనకు ప్రజల్లో విశ్వసనీయత లేదని,అతని వయస్సు కూడా ఇందుకు ఒక కారణమని తేజస్వి వ్యాఖ్యానించారు. బీహార్‌లో ఎన్నో సంఘటనలు చోటుచేసుకున్నాయని, అటువంటి సందర్భాల్లో ఆయన ఇంటర్వ్యూ ఇవ్వని దాఖలాలే లేవని ఆరోపించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితాల సవరణకు రెండేళ్ళు పట్టవచ్చని, ఎన్నికలకు ఆరు నెలల కన్నా తక్కువ సమయమే ఉన్నందున ఈ కసరత్తు ఇప్పుడు ఎందుకని తేజస్వి ప్రశ్నించారు. ఈ ఏడాది నవంబర్‌లో ఎన్నికలు జరగనున్నాయి. నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభానికి రెండు నెలలలోనే మిగిలి ఉంది. ఇప్పుడు ఎన్నికల కమిషన్ ఎనిమిది కోట్ల మందితో కూడిన కొత్త జాబితాను కేవలం 25 రోజుల్లో తయారు చేయాలి. రాష్ట్రంలోని 73 శాతం మంది వరదల బారిన పడిన సమయంలో కొత్త ఓటర్ల జాబితా రూపకల్పన సాధ్యమవుతుందా? అని తేజస్వి యాదవ్ ప్రశ్నించారు.

## నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం... దేశం దాటిస్తాం

మొదటి పేజి తరువాయి

కొత్త ఆలోచనను ఆయన తాజాగా బయటపెట్టారు. అయితే, ఈ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లోరిడా ఎవర్‌గ్లేడ్స్‌లోని వలసదారుల నిర్బంధ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. అమెరికా పౌరసత్వం పొందిన కొందరు తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. "వారు మన దేశానికి కొత్త కారు, వాళ్ల కాలంగా ఇక్కడే ఉంటున్నారు. వారిలో చాలామంది ఇక్కడే పుట్టారు. నిజం చెప్పాలంటే, వాళ్లను కూడా ఇక్కడి నుంచి తరిమికొట్టాలని నేను భావిస్తున్నాను. బహుశా ఇదే మా తదుపరి పని కావచ్చు" అని ఏబీసీ న్యూస్ కథనం ప్రకారం ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, తన ప్రతిపాదనకు చట్టపరమైన వెసులుబాటు ఉందో లేదో తనకు కచ్చితంగా తెలియదని ట్రంప్ అంగీకరించడం గమనార్హం. "చట్టపరంగా మాకు ఆ హక్కు ఉందో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ ఆ అధికారం ఉంటే మాత్రం, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఆ పని చేస్తాను. ప్రస్తుతం దానిపైనే మేం దృష్టి సారించాం" అని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు కొన్ని వారాల ముందే, ఆయన నియమించిన సహాయ అటార్నీ జనరల్ బ్రెట్ షుమేట్ ఒక మెమో జారీ చేశారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉన్న కేసుల్లో పౌరసత్వం రద్దు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన యూఎస్ అటార్నీలను ప్రోత్సహించారు. ముఖ్యంగా వేధింపులు, యుద్ధ నేరాలు, మానవ అక్రమ రవాణా, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని లక్ష్యంగా చేసుకోవాలని ఆ మెమోలో పేర్కొన్నారు. మరోవైపు, నేరాలకు పాల్పడ్డారనే కారణంతో, అమెరికా గడ్డపై సహజంగా జన్మించిన లేదా సహజ పౌరసత్వం పొందిన వారిని దేశం నుంచి బహిష్కరించడం రాజ్యాంగంలోని ఎనిమిదో సవరణను ఉల్లంఘించడమే అవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్రూరమైన, అసాధారణ శిక్షలను ఈ సవరణ నిషేధిస్తుందని వారు గుర్తు చేస్తున్నారు. వర్జీనియా యూనివర్సిటీకి చెందిన న్యాయశాస్త్ర ప్రొఫెసర్ అమండా ఫ్రాస్ట్ మాట్లాడుతూ, "పౌరసత్వం పొందే ప్రక్రియలో మోసానికి పాల్పడటం లేదా దేశద్రోహం వంటి నిర్దిష్ట సందర్భాల్లో మాత్రమే సహజ పౌరుల హోదాను రద్దు చేయగలరు. అంతేకానీ, సంబంధం లేని నేరాలను కారణంగా చూపి ఒకరి పౌరసత్వాన్ని రద్దు చేసి, వారిని దేశం నుంచి బహిష్కరించడం కుదరదు" అని ఏబీసీ న్యూస్‌కు వివరించారు. ట్రంప్ సందర్శించిన ఈ నిర్బంధ కేంద్రాన్ని, కఠిన వలస విధానాల కారణంగా విమర్శకులు 'అలిగేటర్ అల్కాట్రాజ్' అని పిలుస్తుండగా, ట్రంప్ మాత్రం ఆ వివాదాన్ని పట్టించుకోకుండా తన పర్యటనను పూర్తి చేశారు.

## జీఎస్టీ తగ్గింపు ఆలోచనలో కేంద్రం.. భారీగా తగ్గనున్న ధరలు

ఢిల్లీ: ఆదాయపన్నులో రాయితీలతో వేతన జీవులకు కొంత ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు మధ్యతరగతి, పేద ప్రజలకు మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రస్తుతం 12 శాతం పన్ను శ్లాబును పూర్తిగా తొలగించడం లేదా ఆ శ్లాబ్ లోని చాలా వస్తువులను 5 శాతం శ్లాబులోకి మార్చడం వంటి ప్రతిపాదనలను కేంద్రం పరిశీలిస్తోంది. ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల భారం పడొచ్చని అంచనా. అయినప్పటికీ, ధరలు తగ్గితే వినియోగం పెరిగి, దీర్ఘకాలంలో పన్ను వసూళ్లు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. జీఎస్టీ రేట్లను హేతుబద్ధీకరిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇటీవల పరోక్షంగా సంకేతాలిచ్చారు. ఈ నిర్ణయం అమలైతే టూత్‌పేస్ట్, కుక్కర్లు, గీజర్లు, సైకిళ్లు, రూ. 1000 పైబడిన రెడీమేడ్ దుస్తులు, రూ. 500–1000 మధ్య ధర ఉండే పాదరక్షలు వంటి అనేక వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయి. అయితే, ఈ ప్రతిపాదనకు పంజాబ్, కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. జీఎస్టీకి సంబంధించిన ఏ మార్పులకైనా జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి. ఈ నెలాఖరులో జరగనున్న 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై చర్చకు వచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. కౌన్సిల్‌లో రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదిరితేనే సామాన్యుడికి ఈ ఊరట దక్కనుంది.

## కాంగ్రెస్ లో చేరుతున్నారనే వార్తలపై రాజాసింగ్ స్పందన

హైదరాబాద్: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. తాను బీజేపీకి రాజీనామా చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్‌లో చేరతారంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. హిందూత్వ సిద్ధాంతానికి వ్యతిరేకంగా పనిచేసే ఏ పార్టీలోనూ తాను చేరబోనని కుండబద్దలు కొట్టారు. "కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు హిందూత్వం మీద ఏమాత్రం గౌరవం లేదు. అలాంటి పార్టీలలోకి నేను వెళ్లను" అని ఆయన తేల్చిచెప్పారు. తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లకు వీరాభిమానినని, వారి కోసమే చివరి వరకు పనిచేస్తానని పేర్కొన్నారు. మరోవైపు, రాజాసింగ్ తన హిందూత్వ ఎజెండాకే కట్టుబడి ఉంటానని చెప్పడంతో, అదే సిద్ధాంతాన్ని అనుసరించే శివసేన పార్టీలో చేరవచ్చనే ప్రచారం రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. గతంలో కూడా రాజాసింగ్ శివసేనలో చేరి, మహారాష్ట్రలోని నాందేడ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణలో శివసేన పార్టీ నామమాత్రంగానే ఉంది. ఈ నేపథ్యంలో రాజాసింగ్ వంటి బలమైన, ప్రజాదరణ ఉన్న నాయకుడు పార్టీలోకి వస్తే, ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించి రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసుకోవాలని శివసేన నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలోనే రాజాసింగ్ అడుగులు శివసేన వైపు పడుతున్నాయని ఊహాగానాలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల విషయంలో స్పష్టత ఇచ్చినప్పటికీ, ఆయన తదుపరి రాజకీయ గమ్యం ఏంటనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# చంద్రబాబు, రేవంత్ మధ్య చీకటి ఒప్పందం ఉంది: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి




ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతి భవన్‌లో నీటిపారుదల శాఖపై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ప్రజెంటేషన్ చూస్తే హైదరాబాద్‌లో కాకుండా అమరావతిలో ఇచ్చినట్లుందని, దాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే తయారు చేసిందనే అనుమానం కలుగుతోందని ఆయన ఎద్దేవా చేశారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ సీఎం ఎలా ముందుకు తీసుకెళ్తున్నారో, ఎలాంటి వ్యాఖ్యలు చేశారో ఆ ప్రజెంటేషన్‌లో ఉద్దేశపూర్వకంగానే చూపించలేదని ఆరోపించారు. "బనకచర్ల కట్టే చంద్రబాబు రేవంత్‌కు దేవుడిలా కనిపిస్తున్నారు. అదే బనకచర్లను ఆపాలని పోరాడుతున్న బీఆర్ఎస్ మాత్రం చచ్చిన పాములా కనిపిస్తోంది" అని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్‌ను చచ్చిన పాముతో పోల్చడంపై హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ నిజంగానే చచ్చిన పాము అయితే, కాంగ్రెస్ నేతలు నిద్రలో కూడా దాని గురించే ఎందుకు కలవరిస్తున్నారని ప్రశ్నించారు. పదకొండేళ్లుగా కేంద్రంలో అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ కూడా చచ్చిన పామేనా? అని ఆయన నిలదీశారు. టెక్నికల్‌గా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినా, ఆయన మనసంతా ఏపీ వైపే ఉందనే విషయం రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. బనకచర్ల విషయంలో రేవంత్ రెడ్డి, చంద్రబాబు మధ్య తెరవెనుక ఒప్పందాలు జరిగాయని హరీశ్ రావు ఆరోపించారు. 2024లో ప్రజాభవన్ వేదికగా రేవంత్ రెడ్డి, బెజవాడ వేదికగా ఉత్తమ్ కుమార్ రెడ్డి గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపారని అన్నారు. దీనికి కొనసాగింపుగా, 2024 నవంబర్ 15న, ఆ తర్వాత డిసెంబర్‌లోనూ ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశారని, ఈ లేఖలన్నీ బయటకు వచ్చినా రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఈ కుట్రను తాను ఈ ఏడాది జనవరి 24న ప్రెస్ మీట్‌లో బయటపెట్టానని, ఆ తర్వాతే తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంతకు ముందు తేదీ వేసి కేంద్రానికి లేఖ రాశారని హరీశ్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ చేసిన పోరాటం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్) ప్రక్రియ తాత్కాలికంగా ఆగిందని, ఇది తమ పోరాట ఫలితమేనని స్పష్టం చేశారు. అపెక్స్ కమిటీ సమావేశంలో బనకచర్ల అంశం చర్చకు రాలేదని, కేవలం సముద్రంలోకి వృథాగా పోతున్న 3 వేల టీఎంసీల నీటిపై ఇరు రాష్ట్రాలు కూర్చుని మాట్లాడుకోవాలని మాత్రమే నిర్ణయించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి నదీ బేసిన్లపై కనీస అవగాహన లేదని, అహంకారంతో మాట్లాడితే ప్రజలు అధఃపాతాళానికి తొక్కడం ఖాయమని హెచ్చరించారు.

# హిమాచల్‌లో జల ప్రళయం.. 10 మంది మృతి, 34 మంది గల్లంతు

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలో నిన్న 11 కుండపోత వర్షాలు (క్లౌడ్‌బరస్ట్), నాలుగు ఆకస్మిక వరదలు, ఒక భారీ కొండచరియ విరిగిపడిన ఘటన నమోదైనట్టు అధికారులు తెలిపారు. వీటిలో ఎక్కువ శాతం మండి జిల్లాలోనే సంభవించాయి. సోమవారం సాయంత్రం నుంచి మండిలో రికార్డు స్థాయిలో 253.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ జల ప్రళయానికి వందలాది రహదారులు కొట్టుకుపోగా, విద్యుత్ సరఫరా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. తీవ్రంగా నష్టపోయిన గోహర్, కర్సోగ్, థునాగ్ పట్టణాల్లో జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్) బృందాలను రంగంలోకి దించారు. ఒక్క మండి జిల్లాలోనే 316 మందిని కాపాడగా, హమీర్‌పూర్‌లో 51 మంది, చంబాలో ముగ్గురిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ కేంద్రం (ఎస్ఈఓసీ) ప్రకారం, ఈ విపత్తులో 24 ఇళ్లు, 12 పశువుల పాకలు, ఒక వంతెన పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 406 రహదారులు మూతపడగా, వాటిలో 248 రోడ్లు మండి జిల్లాలోనే ఉన్నాయి. మండి జిల్లాలో 994 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోహర్‌లో ఐదుగురు, పాత కర్సోగ్ బజార్, థునాగ్, పాండవ్ శీలా, ధార్ జరోల్‌లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. మరో మృతదేహాన్ని జోగిందర్‌నగర్‌లోని నేరి–కోట్లా వద్ద గుర్తించారు. ఈ వరదల్లో 30 పశువులు కూడా మృత్యువాత పడ్డాయి. గల్లంతైన వారి కోసం పోలీసులు, హోం గార్డులు, సహాయక బృందాలు రాత్రింబవళ్లు గాలిస్తున్నాయని మండి జిల్లా డిప్యూటీ కమిషనర్ అపూర్వ్ దేవగణ్ తెలిపినట్లు పీటీఐ వార్తా సంస్థ పేర్కొంది. మండి జిల్లాలోని ప్రధాన నదులు, వాగులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. పాండో డ్యామ్ నీటిమట్టం 2,922 అడుగులకు చేరడంతో, లక్షన్నర క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఛండీగఢ్–మనాలి జాతీయ రహదారి పలుచోట్ల మూసుకుపోయింది. మరోవైపు, హమీర్‌పూర్‌లోని బల్లా గ్రామంలో బియాస్ నది ఉప్పొంగడంతో 30 మంది కూలీలతో సహా 51 మందిని సహాయక బృందాలు కాపాడాయి. రుతుపవనాలు ప్రారంభమైన జూన్ 20 నుంచి రాష్ట్రానికి సుమారు రూ. 500 కోట్ల నష్టం వాటిల్లినట్టు ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తెలిపారు. ప్రజలు నదులు, వాగుల దగ్గరకు వెళ్లవద్దని ఆయన హెచ్చరించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) బుధవారం కాంగ్రా, సోలన్, సిర్మౌర్ జిల్లాలకు భారీ వర్షాలు, ఉరుములతో కూడిన ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. జూలై 5 వరకు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు యెల్లో అలర్ట్ కొనసాగుతుందని పేర్కొంది.

## పాశమైలారం ఘటన సిగాచీ పరిశ్రమ వద్ద బాధితుల కుటుంబసభ్యుల ఆందోళన



హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర అగ్నిప్రమాదం పెను విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో తమ వారిని కోల్పోయిన కుటుంబసభ్యులు, ఆచూకీ తెలియక ఆందోళన చెందుతున్న బంధువులు గురువారం పరిశ్రమ వద్ద నిరసన వ్యక్తం చేశారు. తమ వారికి ఏమైందో చెప్పాలంటూ కన్నీటిపర్యం తమయ్యారు. సహాయక చర్యలు నెమ్మదిగా సాగుతున్నాయని, గల్లంతైన వారిని గుర్తించడంలో అధికారులు విఫలమవుతున్నారని బాధితులు ఆరోపించారు. ప్రమాదం జరిగి రోజులు గడుస్తున్నా, తమ వారి ఆచూకీ ఇంతవరకు తెలియకపోవడంపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత సమాచారాన్ని వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకున్నారు. మరోవైపు, ఈ దుర్ఘటనలో మరణించిన వారి మృతదేహాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. మృతదేహాలు తీవ్రంగా కాలిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉండటంతో వైద్యులు డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మృతుల బంధువుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరించి, వాటితో సరిపోల్చిన తర్వాతే మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. ఈ ప్రక్రియ సంక్లిష్టంగా ఉండటంతో కొంత ఆలస్యం అవుతోందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో 5 మృతదేహాలను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. దీంతో ఇప్పటి వరకు మొత్తం 11 మంది మృతదేహాలను వారి బంధువులకు అప్పగించినట్లయింది. మరో 18 మృతదేహాలు పటాన్‌చెరు ఆసుపత్రి మార్చురీలోనే ఉన్నాయని, వాటి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. ప్రమాదంలో గల్లంతైన మరో 11 మంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# ఏడాది కాలంగా ఇదే మా పాలసీ

మొదటి పేజి తరువాయి

తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు. 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

## ఏడాది తర్వాత శ్రీశైలంలో ఉచిత స్పర్శ దర్శనాలు ప్రారంభం

అమరావతి: శ్రీశైల మల్లికార్జున స్వామి భక్తులకు దేవస్థానం శుభవార్త అందించింది. సుమారు ఏడాది కాలంగా నిలిచిపోయిన ఉచిత స్పర్శ దర్శనాలను నిన్నటి నుంచి పునరుద్ధరించింది. నిన్న ఉదయం ఆలయ అధికారుల పర్యవేక్షణలో ఈ సేవను తిరిగి ప్రారంభించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉచిత స్పర్శ దర్శనం కోసం అధికారులు కొత్తగా టోకెన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. శ్రీశైలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈ టోకెన్లను ఆఫ్‌లైన్‌లో జారీ చేస్తారు. టోకెన్ పొందాలనుకునే భక్తులు తమ పేరు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. దర్శనానికి వెళ్లే ముందు ఈ టోకెన్లను స్కాన్ చేశాకే లోపలికి అనుమతిస్తామని ఆలయ అధికారులు స్పష్టం చేశారు. ఈ విధానం ద్వారా భక్తుల రద్దీని నియంత్రించడం సులభమవుతుందని భావిస్తున్నారు. గతంలో అమలులో ఉన్న విధానాన్నే పాటిస్తూ వారంలో నాలుగు రోజుల పాటు ఈ సేవను అందుబాటులో ఉంచనున్నారు. ప్రతి మంగళ, బుధ, గురు, శుక్రవారాల్లో మధ్యాహ్నం 1:45 గంటల నుంచి 3:45 గంటల మధ్య భక్తులను స్పర్శ దర్శనానికి అనుమతిస్తారని ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) శ్రీనివాసరావు వెల్లడించారు. భక్తుల చిరకాల కోరిక మేరకు, ప్రతి ఒక్కరూ శ్రీ మల్లికార్జున స్వామివారిని స్వయంగా స్పృశించి, ఆధ్యాత్మిక అనుభూతిని పొందేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈఓ వివరించారు. ఏడాది విరామం తర్వాత ఈ సేవలు పునఃప్రారంభం కావడంతో స్వామివారిని నేరుగా తాకి మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు.

## 140 రోజుల తర్వాత జైలు నుంచి విడుదలైన వల్లభనేని వంశీ...

అమరావతి: గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ జైలు నుంచి విడుదలయ్యారు. ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన కేసులో నూజివీడు కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయడంతో, సుమారు 140 రోజుల తర్వాత ఆయన విజయవాడ సబ్ జైలు నుంచి బయటకు వచ్చారు. వివరాల్లోకి వెళితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల నేపథ్యంలోనే గత ఫిబ్రవరి 16న ఏపీ పోలీసులు ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసి జైలుకు తరలించారు. అప్పటి నుంచి జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఆయన, తన అరెస్టుపై న్యాయపోరాటం చేస్తూ వచ్చారు. తాజాగా ఇళ్ల పట్టాల కేసులో ఆయన పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన నూజివీడు న్యాయస్థానం, షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో ఆయన విడుదలకు మార్గం సుగమమైంది. వంశీ విడుదల సందర్భంగా విజయవాడ జైలు వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఆయనకు స్వాగతం పలికేందుకు ఆయన భార్య పంకజ శ్రీతో పాటు వైసీపీ ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వీరిలో కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎమ్మెల్యేలు సింహాద్రి రమేష్, కైలే అనిల్, పెనమలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవభక్తుని చక్రవర్తి తదితరులు ఉన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా భారీగా చేరుకుని ఆయనకు మద్దతుగా నినాదాలు

# ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి.. రైతులకు అండగా నిలుస్తాం: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు. రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# బ్రిడ్జి నిర్మాణానికి 121.92 కోట్ల రూపాయల మంజూరు పట్ల హర్షం

## - కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత.



గద్వాల, లోకల్ గైడ్ :ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పై హై లెవెల్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి 121.92 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు గద్వాల నియోజకవర్గ ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత కృతజ్ఞతలు తెలిపారు. శనివారం రోజు జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జూరాల హై - లెవెల్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి జీవో వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జీవో ఇచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల పరిధిలోని రేవులపల్లి గ్రామం దగ్గర ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు హై లెవెల్ రోడ్డు బ్రిడ్జ్ నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం 121.92 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ నరసింహ, జిల్లా మంత్రి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి లకు గద్వాల నియోజకవర్గ రైతాంగం ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చదువురాని యువతి, యువకులకు గుర్తించాలి

**-మండల విద్యాధికారి దూస రాములు వెల్లడి**

**-వయోజన విద్యకు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహణ -పాల్గొన్న మండల ఐకెపి సిబ్బంది**



లోకల్ గైడ్ /బషీరాబాద్:బషీరాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చదువురాని యువతి, యువకులను గుర్తించి విద్యను అందించాలని మండల విద్యాధికారి దూస రాములు తెలిపారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బషీరాబాద్ లో బుధవారము ఐకెపి సిబ్బందికి వయోజన విద్యకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాములు మాట్లాడుతూ..చదువు మధ్యలో మానేసిన,చదవడం రాయడం రాని యువతీ, యువకులను గుర్తించి వారికి విద్యను అందించాలని ఐకెపి సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా వారి వివరాలను ఉల్లాస్ యాప్ నందు పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మారావు, సిఆర్పిలు దత్తాత్రేయ, రాములు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కమల్నాథ్, ఐకెపి సిబ్బంది సీసీలు మరియు వివో ఏ లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బ్బూరి పరమేశ్వరరావు జన్మదిన వేడుకలు

# -పాల్గొన్న..యలమంచి ఉదయ్ కిరణ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్‌లో అబ్బూరి పరమేశ్వర రావు పుట్టినరోజు వేడుకలు యలమంచి ఉదయ్ కిరణ్ ఆర్ బిఆర్ పెద్దలు, యువకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మియాపూర్‌కు ఆర్ బిఆర్ చెందిన అబ్బూరి పరమేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్, పెద్దలు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర రావుని శాలువాతో సత్కరించి, ప్రేమపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని, జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలని ఆ భగవంతుని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో రావిపాటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, యలమంచి సురేంద్ర, సుబ్బారావు, శేఖర్, ఎంఆర్ కె చౌదరి, వినోద్, నాని, బాల మురళి, చిరంజీవి, ప్రసాద్, తులసి చౌదరి, దేవేందర్, సాంబశివరావు, గురువులు, శ్రీకాంత్, సింహాచలం, రాంబాబు, నవీన్, నాగ సాయి, శ్రేయోభిలాషులు, యువత, యలమంచి ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు

## -తెలియజేసిన..బేరి రామచందర్ యాదవ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బేరి మాట్లాడుతూ.. వైద్యో నారాయణ హరి అని అంటారు అంటే వైద్యుడు దేవునితో సమానమని అన్నారు. వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషులు బ్రతికించి ఓ మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ దేవుడి తర్వాత చేతులెత్తి మొక్కవలసిన ఒకే ఒక వృత్తి వైద్యం దాన్ని నిర్వర్తించేవారు వైద్యుడు. దేవుడే వైద్యుడి రూపంలో పుట్టి ప్రజలను సకల రోగాల నుండి కాపాడుతున్నాడు అని నా నమ్మకం. వైద్యులసేవ మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బిసి సంఘం అధ్యక్షులు, అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, హాసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాల సమస్యలను పరిష్కారించాలి

## -మంత్రి అట్లూరి లక్ష్మణ్ కు వినతిపత్రం అందజేసిన

## -రాష్ట్ర అధ్యక్షులు.. సిరిపాటి వేణు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ ని కలిసి బేడ బుడగ జంగాల సమస్యలు, రాష్ట్రంలో బేడ బుడగ జంగాలకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ప్రత్యేక కార్పొరేషన్, హైదరాబాద్ లో బేడ బుడగ జంగాల సంఘానికి స్థలం, భవనం నిర్మాణం కొరకు నిధులు విడుదల చేయాలనీ కోరారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో బేడ బుడగ జంగాల కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల విషయంపై స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పత్తి బసవ శివ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పస్తం పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్




లోకల్ గైడ్: ఖమ్మం:పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళల ఫిర్యాదుల పట్ల తక్షణమే చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకుఆదేశించారు. బుధవారం మహిళా పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు, చార్జిషీట్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించి అధికారులు




పలు సూచనలు చేశారు.ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకై చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల సమస్య పరిష్కారంలో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, ఫిర్యాదులవట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు.అదేవిధంగా విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసుల సహాయం పొందే విధానం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.

# కాల్వవోడ్డు మున్నేరు వద్ద నీటి ప్రవాహం నేపథ్యంలో ట్రాఫిక్ మళ్ళింపు: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



లోకల్ గైడ్: ఖమ్మం:ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు నుండి నాయుడు పేట మున్నేరు వంతెన వద్ద వున్న చాప్టా రోడ్డు పై ఉదయం నుండి వరద నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు నిలిపివేయడం జరిగిందని, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలైన ప్రకాష్ నగర్, కరుణగిరి వంతెన మీదుగా ప్రయాణం కొనసాగించాలని ట్రాఫిక్ ఇనస్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. కాల్వవోడ్డు మున్నేరు చాప్టా పైవరద నీరు తగ్గిన వెంటనే తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. అప్పటి వరకు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

# సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

## - సైబర్ సెక్యూరిటీ బ్యూరో సీఐ రాజు.




గద్వాల, లోకల్ గైడ్ :సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని, ఆశ, అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని జోగులాంబ గద్వాల్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిఐ రాజు అన్నారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా బుధవారం గద్వాల పట్టణంలో కొట్టం కాలేజ్ విద్యార్థులకు, సైబర్ అవేర్నెస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. డబ్బులు పోయాక బాధపడటం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని సీఐ కళాశాల యువతకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ ఏపీకి ఫైల్స్ వాట్సాప్ లో ఫార్వర్డ్ చేస్తున్నారన్నారు. ఈ ఏపీకి ఫైల్ ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురై డబ్బులు పోయే అవకాశం ఉంటుందన్నారు. అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు సీఐ అవగాహన కల్పించారు. మన ఆశ, అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని, డబ్బులు ఎవ్వరు ఉరికే ఇవ్వరనే విషయాన్నీ ప్రజలు గ్రహించాలని అన్నారు. అలాగే బ్యాంక్ అదికారులు ఎవరు ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరనే విషయాలను గుర్తించాలని, బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దని, అలాంటి వారు ఓటీపి అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు గ్రూప్ లలో వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్, ఈ మెయిల్స్ ద్వార, వాట్సాప్ ట్వీట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దన్నారు. అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దని, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి ఎన్ సీ ఆర్ పీ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారన్నారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో కానిస్టేబుల్ రమేష్ ఆచారి, గద్వాల టౌన్ సైబర్ వారియర్ బి రాజు, కలశాలల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష**

**సీజనల్ వ్యాధుల నియంత్రణ, వనమహోత్సవం, ఎల్ఆర్ఎస్ అనుమతులపై అధికారులకు దిశా నిర్దేశం**



ఆర్మూర్ ,లోకల్ గైడ్ : పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పురోగతి సాధించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్మూర్ మున్సిపాలిటీని సందర్శించి, పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం చేపడుతున్న ముందస్తు చర్యలు, ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులకు అనుమతుల మంజూరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఒక్కో వార్డు వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 617 మందికి ఇళ్లను



మంజూరు చేయగా, కేవలం 183 మాత్రమే గ్రౌండింగ్ జరిగాయని అధికారులు, వార్డు ఆఫీసర్ల పనితీరును ఆక్షేపించారు. పరిస్థితి ఇలాగే ఉంటే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని ఎలా సాధిస్తారని నిలదీశారు. అలసత్వ వైఖరిని వీడాలని, ఇకనైనా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైతే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరూ నిర్మాణం చేపట్టేలా అవసరమైన తోడ్పాటును అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక స్తోమత లేని లబ్దిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రుణాలు ఇప్పించేలా చొరవ చూపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మహిళా సంఘాలలో సభ్యులుగా లేనట్లయితే, వారిని సభ్యులుగా చేర్పించి రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే సభ్యులుగా ఉన్న వారికి మూడు రోజులలో, కొత్తగా సభ్యత్వం కల్పించే వారికి వారం వ్యవధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల వరకు రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. తాను వచ్చే వారం మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. తీసుకున్న రుణాన్ని ఇంటి నిర్మాణానికి వెచ్చించేలా నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. కాగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. నర్సరీల్లో మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, వాటిని నాటి పరిరక్షించేలా అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. గత సీజన్ లో నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను ఆయా కేటగిరీలుగా విభజిస్తూ, పూలు, పండ్ల మొక్కలను నివాస గృహాల కోసం పంపిణీ చేయాలని, మూడు మీటర్ల వరకు ఎత్తు కలిగిన మొక్కలను అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ ల కోసం వినియోగించాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నివాస ప్రాంతాల నడుమ ఖాళీ ప్రదేశాలలో నిలువ నీరు ఉండకుండా చూడాలని అన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయాలని, మంచినీటితో కూడిన వనరులలో గంబుషియా చేప పిల్లలు వదలాలని సూచించారు. ప్రతి శుక్రవారం అన్ని నివాస ప్రాంతాల్లో, వ్యాపార వాణిజ్య సంస్థలలో విధిగా డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఎక్కడైనా మలేరియా, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదు అయితే, పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని, స్థానికుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ అనుమతి మంజూరు చేయాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించేలా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పోర్టల్ లో లబ్ధిదారుల వివరాలు వెంటదివెంట అప్డేట్ చేయాలని అన్నారు. సమీక్ష అనంతరం కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని 11, 12 వార్డులలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులను వారి నివాసాల వద్దకు వెళ్లి కలిశారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంజూరీ లభించినందున వెంటనే పనులు ప్రారంభించాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు ఉంటే, మెప్మా ద్వారా రుణం ఇప్పిస్తామని, ఉచితంగా ఇసుక సరఫరా చేయిస్తామని, ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంట వెంటనే రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తోందని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా మలేరియా నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు ఉన్నారు.



# కార్మికుల కుటుంబాలకు అధికారులు, పరిశ్రమల యాజమాన్యం భరోసా ఇవ్వాలి

## పరిశ్రమ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ న్యూస్ షాద్ నగర్) పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో పేలుడు సంభవించి సుమారు 50 మందికి పైగా కార్మికులు మరణించడం తీవ్రంగా కలిచి వేసిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శవాలు గుర్తుపట్టలేని స్థితిలో మాంసపు ముద్దలుగా పడిన తీరు చూస్తుంటే ఆ పేరులు ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. ఇలాంటి సంఘటనలే గత సంవత్సరం షాద్ నగర్ లో గ్లాస్ కంపెనీలో జరిగిన దుర్ఘటనలో అనేకమంది మరణించిన తర్వాత కూడా అధికారులు అన్ని కంపెనీలు తిరిగి తనిఖీ చేసి భద్రత ప్రమాణాలు సరిగా ఉన్నాయా లేదా అని ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఈ సందర్భంగా ఫ్యాక్టరీల యజమానులు, రెవెన్యూ అధికారులు ,పోలీసు అధికారులు ఫ్యాక్టరీల భద్రత అధికారులు సమిష్టిగా ఒక కార్యక్రమాన్ని రూపొందించి తక్షణమే షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని పరిశ్రమలను తనిఖీ చేసి ప్రజలకు కార్మికుల కుటుంబాలకు భరోసా ఇవ్వవలసిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ప్రజల నుండి ప్రజా సంఘాల నుండి ప్రతిపక్ష పార్టీల నుండి తీవ్రమైన నిరసనలు పోరాటాలు తప్పవని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు..

# జిల్లా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో .తెలంగాణలోకల్ గైడ్,: భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా మరియు రెండు నియోజకవర్గలకు సంబంధించిన అన్ని శాఖలకు సంబంధించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అధికారులకు చూసించారు గ్రామాలలో పట్టణాలలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు రైతు సోదరులు కూలీలు పొలాల వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు స్తంభాలు వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు చిన్నపిల్లలను వృద్ధులను తడిచిన స్తంభాలు ప్రమాదకరంగా ఉన్న వైర్ల వద్దకు వెళ్లకుండా చూడాలని తల్లిదండ్రులను కోరారు శిథిలమైన పురాతనమైన భవనాలలో నివసించేవారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ప్రజలకు తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రత పాటించాలి



లోకల్ గైడ్ తెలంగాణ:డిపిఓ వెంకటేశ్వర్ రావు లక్షెట్టిపేట : 1జులై పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర్ రావు అన్నారు. బుధవారం అయన లక్షెట్టిపేట పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ విద్యాలయం ఒక దేవాలయం లాంటిదని పవిత్రంగా, పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత విద్యార్థులపైనే ఉన్నదని గుర్తుచేశారు. గోడల పై పిచ్చి రాతలు, గీతలు గీయవద్దని చిత్తు పేపర్స్, చెత్త వంటి వాటిని డస్ట్ బిన్ లో వేయాలని సూచించారు.మీరు చదువుకునే విద్యాలయ వాతావరణం విద్యార్థులు చదువుకునేందుకు ఆసక్తి కలిగించేల ఏర్పారుచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతి తరగతి గదిని పరిశీలించి డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ విద్యార్థులనుంచి క్లీన్ అండ్ గ్రీన్ పై అభిప్రాయాలు తెలుసుకున్నారు. కిచెన్ షెడ్ ను పరిశీలించి వంటపాత్రలు, వంట గదిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం మధ్యాహ్నబోజనం అందజేయాలన్నారు. డిపిఓ వెంట ఎంపిడిఓ కె. సరోజ, ప్రిన్సిపాల్స్ ఉన్నారు.

# 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## ఆర్టీసీ రక్షణ, విద్యుత్ బస్సు విధానంలో మార్పు కోరుతూ జులై 9 జాతీయ సార్వత్రిక సమ్మె.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్,: కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు కోసం, ఆర్టీసీ రక్షణ మరియు విద్యుత్ బస్సు విధానంలో మార్పు కోసం జులై 9న జాతీయ సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె ఎస్ రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బాసాని వెంకటయ్య, ఎస్ డబ్ల్యూ యు రీజియన్ కార్యదర్శి యారా చంద్రయ్య పిలుపునిచ్చారు బుధవారం నల్లగొండ ఆర్టిసి డిపో ముందు ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జులై 9 సమ్మె కరపత్ర ఆవిష్కరణ, ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన దేశంలోని ఆర్టీసీలు తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం 125వ సవరణ ద్వారా ఆర్టీసీలకు కల్పించిన ప్రత్యేక హక్కులను ఎం వి యాక్ట్ 2019 ద్వారా నిర్వీర్యం చేశారని అన్నారు.ఈ చట్టం ద్వారా ప్రజా రవాణ, సరుకుల రవాణాలోకి యాప్ ఆధారిత సంస్థలను అగ్రిగేటర్స్ పేరుతో అనుమతించి ఆర్టీసీలను, చిన్న యజమానులను దివాలా తీయించాలని ఆరోపించారు. ఇంతకుముందు పర్మిట్ వ్యవస్థను సరళీకరించి ఒకే పర్మిట్ విధానం తెచ్చారు. టూరిస్ట్ పర్మిట్ విధానం తెచ్చి ఆర్టీసీలకు పోటీగా వేలాది వాహనాలను స్టేజి క్యారేజీలు గా తిప్పుతూ ఆర్టీసీ ఆదాయాలను కొల్లగొట్టేందుకు అవకాశం కల్పించారు . అందుకని ఆర్టీసీ లా పరిరక్షణకు వీలుగా ఎం వి ఆర్ 2019లో సవరణ కోసం ఈ సమ్మెలో కార్మిక వర్గం పాల్గొన వలసిన అవసరం ఉందని అన్నారు. కార్మికుల పోరాటాలకు తోడు సుప్రీంకోర్టు తీర్పుతో వచ్చిన పిఎఫ్ అయ్యర్ పెన్షన్ను కేంద్ర ప్రభుత్వం సరైన స్పూర్తితో అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈపీఎఫ్ఓ అనేక కొర్రీలు వేస్తూ లక్షలమంది జాయింట్ డిక్లరేషన్ ను రిజెక్ట్ చేస్తూ అన్యాయం చేస్తుందని, డిమాండ్ నోటీసులకు డబ్బులు చెల్లించని వారికి కూడా 2014 చట్టం ప్రకారం రావలసిన పెన్షన్ లో 1/3 వంతు కోత విధించి చెల్లిస్తూ దుర్మార్గంగా వ్యవహరించడమే కాక రివేంజ్డ్ పి పి ఓ లు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ బస్సులు మొత్తం గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు (%+జజ%)మోడల్ గానే నడపాలని విధాన నిర్ణయం చేసింది. విద్యుత్ బస్సుల సబ్సిడీ మొత్తం ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు మాత్రమే ఇస్తూ ఆర్టీసీలకు ఒక రూపాయి కూడా ఇవ్వడం లేదు. అందుకే విద్యుత్ బస్సుల విధానంలో మార్పుచేసి విద్యుత్ బస్సుల సేకరణ, నిర్వాహణ, మరియు ఆపరేషన్ లు ఆర్టీసీలే చేసేలా సబ్సిడీ మొత్తం మరియు వయోబిలిటీ ఫండ్ కూడా ఆర్టీసీలకు ఇచ్చేలా విధాన మార్పు కోసం పోరాడాలి అని లేకపోతే ఆర్టీసీ లు ఆర్టీసీ కార్మికులు కూడా మిగిలే పరిస్థితి లేదని అన్నారు.



కేంద్ర ప్రభుత్వం విధానాలతో ముడిపడి ఉన్న ఈ విధానాలు మార్పు జరగాలన్న 4 లేబర్ కోడ్ లు రద్దు కావాలన్నా విద్యుత్తు బస్సుల విధానంలో మార్పులు చేయాలన్న దేశవ్యాప్తంగా కార్మిక వర్గంతో కలిసి ఆర్టీసీ కార్మికులు కూడా జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజయన్ అధ్యక్షులు కందుల నరసింహ, డిపో అధ్యక్షులు ఎం నరసింహయ్య ,డిపో కోశాధికారి సిహెచ్ రేవతి, కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఇతర కార్మికులు పాల్గొన్నారు

# సమస్యల వలయంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు

**స్టడీ సర్కిల్స్ పునరుద్ధరించాలి.**

**అట్రాసిటీ బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి.**

**బాస్ స్కీం, పెండింగ్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలి.**

**విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ నియమించాలి.**

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో మంత్రికి వినతి.**

**సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధిలోకల్ గైడ్,: నల్లగొండ జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల విద్యార్థుల, యువత మరియు సంక్షేమ హాస్టల్స్ యొక్క సమస్యలు జఠిలంగా ఉన్నాయని వాటన్నింటిని పరిష్కారం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి కి విజ్ఞప్తి చేశారు.బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టరేట్ లో హాజరైన ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి కెవిపిఎస్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ వంటి వాటికి వారం రోజులలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.మిగతా సమస్యలన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడగు నాగార్జున మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎస్సీ ఎస్టీ బి.సి,మైనారిటీల సంక్షేమానికి సంబంధించిన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు.బడ్జెట్ లో అంకెలలో నిధులు కేటాయింపులు జరుగుతున్నా ఆచరణలో మాత్రం మంజూరు కావడం లేదని,నల్లగొండ జిల్లాకు సంబంధించిన యువత, విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,దళిత, గిరిజన,మైనార్టీ ప్రజాసంఘాలతోను, యువతతోను,విద్యార్థులతోను ప్రత్యేకమైన సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలన్నారు.నల్లగొండ జిల్లా కేంద్రంలోని బి.కే పెంటయ్య హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరిందని,నిధులు కేటాయించి నిర్మాణాన్ని చేపట్టాలన్నారు.నల్లగొండ జిల్లాలో అంబేద్కర్ భవన నిర్మాణాలకు స్వల్పమైన నిధులు మాత్రమే మంజూరు చేశారు.అవి చాలి చాలక గత నాలుగు ఏళ్లగా నిర్మాణాన్ని చేపట్టడం లేదన్నారు.మంజూరైన 70 భవనాలకు ఒక్కొక్క భవనానికి కనిష్ఠంగా 20 లక్షల నిధులు కేటాయించే విధంగా చొరవ చూపాలని,అదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సాంస్కృతిక ఆడిటోరియం సౌండ్ సిస్టం సరిగ్గా లేకపోవడం వలన నిరుపయోగంగా ఉన్నది.అవసరమైన నిధులు కేటాయించి తక్షణమే పూర్తిస్థాయిలోకి వినియోగంలోకి తీసుకు రావాలని కోరారు.జిల్లాలో ఎస్సీ ఎస్టీ ల పై జరుగుతున్న దాడులపై పోలీస్ శాఖా వేగవంతంగా స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కింద బాధితులకు వచ్చే పరిహారం నిధులు లేక పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే నిధులను విడుదలచేయయాలన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్స్ నిరాకరిస్తున్నాయని.తక్షణమే బాస్ కింద పెండింగ్ లో ఉన్న బిల్లుల అన్నింటిని మంజూరు చేయాలన్నారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న %ూూ% లకు సంబంధించిన భూముల సమస్యలను పరిష్కరించాలన్నారు.ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటిని నియమించుటకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రమోషన్ లలో దళిత గిరిజనులకు రిజర్వేషన్లను అమలు చేయడం లేదని,అడెక్వసీ విధానం ప్రమోషన్స్ ద్వారా అడ్డుకుంటున్నారని దీనిని తొలగించాలన్నారు.ా కవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా దళిత గిరిజనులకు 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు గతంలో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసిన వాటిని ఎత్తివేయడం జరిగిందని పేద విద్యార్థుల ఉద్యోగ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఆ స్టడీ సర్కిల్స్ ను పునరుద్ధరించాలన్నారు.వేయిల కోట్లలో పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్స్ పెండింగ్ లో ఉండడం వలన చదువు పూర్తయిన తర్వాత తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకునే విషయంలో ఇవ్వకుండా పేద విద్యార్థులను ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నాయని,.ఆ నిధులు మంజూరు చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలన్నారు.సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ,పక్కా భవనాలను నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లుల అన్నింటిని విడుదల చేయాలన్నారు.సంక్షేమ హాస్టల్స్ లో పెట్టెలు,దుప్పట్లు,ప్లేట్లు,గ్లాసులు,ఆట వస్తువులు కొంతకాలంగా ఇవ్వడం లేదని,వాటిని వెంటనే ఇప్పించే విధంగా చొరవ చూపాలని,వంట మనుషుల, స్కావెంజర్స్, కొరత తీవ్రంగా ఉన్నది అవసరమైన సిబ్బందిని తక్షణమే నియమించాలన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల యొక్క ఉపకార వేతనాలను పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రెమిడాల పరుశరాములు,గాదె నరసింహ,, ఒంటెపాక కృష్ణ ,బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..

## . రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల



లోకల్ గైడ్: ఖమ్మం:నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు బుధవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఎలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

## జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి. సిఐటియు



లోకల్ గైడ్,: ఐకెపి వివో ఏ లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వివో ఏళ్లకు సెర్ప్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ఐకెపి వివోఎ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య పొట్టిచెట్టి సులోచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో మార్కెట్ యార్డులో యూనియన్ మీటింగ్ జరిగింది అనంతరం ఏపీఎం కు యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి.29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని.కనీస వేతనం నెలకు రూ.26,000/-లుగా నిర్ణయించాలని.సామాజిక భద్రతా ప్రయోజనాలను కల్పించాలన్నరు.రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని.నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలని.బకాయి ఉన్న



స్త్రీనిధి ఇన్సెంట్ వ్ వెంటనే గ్రామ సంఘాలకు ఇవ్వాలన్నరు.గ్రామ సంఘం నుండి రూ.3,000/- వేతనం ఇవ్వాలి. ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలి.3 నెలలకు ఒక్కసారి వివోఏ రెన్యువల్ పద్ధతి తీసివేయాలి.ప్రభుత్వం హామీ ప్రకారం రూ. 20,000/-లు వేతనం ఇవ్వాలి.రూ. 20 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి.గ్రామ సంఘం గ్రేడింగ్తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు విఓఏల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు . జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు వివోఏలు అందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కార్మికులందరికీ పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మంత్రాల మంగమ్మ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.డి రుమానా జక్కల అనిత కోటిరెడ్డి పరశు రాములు ఆవుట సైదులు మల్లయ్య వసంత సువర్ణ విజయ సునీత సామ్రాజ్యం వసుమతి హేమలత యాదమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# గుంతల మయమైన జనగామ రోడ్లులు

## అధికారుల పర్యవేక్షణ లేక ప్రజల ఇక్కట్లు అనేక ప్రమాదాలకు నిలయం.

## మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు లేక అధికారుల పాలన.



జనగామ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్):-జనగామ పట్టణంలో పలు రహదారులన్నీ కాలనీల రోడ్లు నీటితో గుంతలమైపోయాయి ప్రమాదకర స్థాయిలో ఉన్నాయి జనగామ మున్సిపల్ కమిషనర్ స్పందించి ఒకసారి జనగామ పట్టణం పర్యటించి గుంతలుగా ఉన్న రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని ఇప్పుడు పరిస్థితులపై జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు బిజెపి సీనియర్ నాయకులు కీర్తి నరసయ్య కాసుల శ్రీనివాస్ రాజేష్ ఇల్లందుల ప్రవీణ్ పండుగ నరేష్ వెంకటరెడ్డి ఇక్కడున్న పరిసర ప్రాంతాల ప్రజలు భాగస్వాములై ప్రజలకు ఈ సమస్యలపై విన్నవించారు అక్కడ ప్రమాదం జరగకుండా ఒక కర్ర నాటి ముందు జాగ్రత్తగా ఉంచిన ప్రజలు

# పాశమైలారం ఘటనలో తొర్రూర్ కి చెందిన యువకుడు మృతి




మహబూబాబాద్ జిల్లాతొర్రూరు(లోకల్ గైడ్) మండల కేంద్రానికి చెందిన మోత్కూరి రాజేందర్ కుమారుడు మోత్కూరి అనిల్ గత రెండు సంవత్సరాలుగా పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో కెమిస్ట్ గా పని చేస్తున్నాడు. పాశ మైలారం కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ఘటనలో మృతి చెందినట్లు సమాచారం,గత రెండు రోజులుగా అఖిల్ సమాచారం లేకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రెండు రోజులుగా కుమారుడి ఆచూకీ కోసం ఘటన జరిగిన పరిసరాల్లో కుమారుడు సమాచారం కోసం వెతుకులాడుతున్నారు. కుటుంబ పోషణ కోసం ఫ్యాక్టరీలో కెమిస్ట్రీ గా పని చేస్తూ ఈ దుర్ఘటనకు బలైపోయాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వెంటనే తమ కుమారుని ఆచూకీ తెలపాలని బంధువులు కోరుతున్నారు.

# ప్రభుత్వ రంగాలను ధ్వంసం చేయడమే మోడీ టార్గెట్....

## పెంచిన రైల్వే ఛార్జీలు తగ్గించాలి - నున్నా నాగేశ్వరరావు



లోకల్ గైడ్ ఖమ్మం:పెంచిన రైల్వే చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నిరసన తెలియజేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో లాభాలను ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రులు అంబానీ అదానీ లకు కారుచౌకగా కట్టబెట్టే పనిలో దేశ ప్రధాని బిజీ గా ఉన్నారు అని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఇప్పుడు మోడీ చూపు లక్షల కోట్లు విలువ చేసే రైల్వే ఆస్తులపై పడింది అని, రైల్వే స్టేషన్ లను, ట్రైన్ లను అదానీ కంపెనీ కు ఇస్తున్నారు అని ఆరోపించారు.పేద, మధ్యతరగతి, కుటుంబాలు ఎక్కువగా ప్రయాణించే రైల్వే ఛార్జీలను పెంచి, ప్రయాణికులను ఆర్థికంగా దెబ్బ తీయడమే కాకుండా, వారి ప్రయాణాలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక భారాన్ని మోపిందని అన్నారు. వెంటనే



పెంచిన రైల్వే చార్జీలను తగ్గించి ప్రయాణికులపై భారం పడకుండా చూడాలన్నారు.ఇప్పటికే. పెరిగిపోయిన నిత్యవసర ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ప్రతి కిలోమీటర్ పై రైల్వే చార్జీలను పెంచడం, సామాన్య ప్రజలకు ఎంతో భారంగా మారిందని అన్నారు. ప్రయాణికులు వెహికల్స్ పెట్టుకునే రైల్వే పార్కు చార్జీలను కూడా అధికంగా పెంచి, వారి వద్ద నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారని, ప్రజలకు ఇబ్బందిగా ఉండే ఇటువంటి అధిక భారాలను ప్రభుత్వం వెంటనే తగ్గించక పోతే రానున్న కాలంలో ప్రజల పక్షాన పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు జబ్బార్ ,.తిరుపతిరావు, . నవీన్ రెడ్డి, బి సుదర్శన్, భుక్యా శ్రీనువాసురావు, బి.ఉపేందర్ నాగులు మీరా, పి. నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు

## : తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మర్యాద పూర్వకంగా కలిసిన టిపిసిసి

వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.



పాలకుర్తి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని వారి నివాసంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజల సంక్షేమం కోసం ఆయన తీసుకునే నిర్ణయాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ, సాంఘిక సేవలలో వివేక్ వెంకటస్వామి కలిగిన అనుభవం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు.మంత్రివివేక్ వెంకటస్వామి కూడా ఝాన్సీ రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ శక్తివంచన లేకుండా పనిచేస్తుందని తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు నాయకత్వంలో ఐక్యత అవసరమని, అందులో ఝాన్సీ రెడ్డి పాత్ర ప్రాముఖ్యతను ఆయన కొనియాడారు.

## గౌతమి కళాశాల డైరెక్టర్ రమణారెడ్డి తండ్రి పుట్ట దశరథ రెడ్డి పెద్దకర్మ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్,: నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి స్థానిక బండారు గార్డెన్స్ లో జరిగిన గౌతమి కళాశాల డైరెక్టర్ పుట్ట రమణారెడ్డి తండ్రి పుట్ట దశరద రెడ్డి పెద్ద కర్మ లో పాల్గొని వారి చిత్ర పటానికి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి,నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి.. మాజీ ఎంపీపీ నారబోయిన బిక్షం ఉట్కూరు సందీప్ రెడ్డి, తదితరులు వెంట ఉన్నారు.

## బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన గంట రవికుమార్



వరంగల్ ( లోకల్ గైడ్ ) : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావుని హైదరాబాదులో వారి స్వగృహం యందు వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి ఫలితం తప్పక దక్కుతుందని, రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించి వరంగల్ జిల్లాలో పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని, ప్రజ సమస్యల పై నిరంతరం కృషి చేయాలని నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు సూచించారని తెలిపారు.

## . విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మక మైన బోధన అందించాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం సైకిల్స్ ఏర్పాటు

### ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో ప్రారంభించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ఎలిగేడు, జూలై -02 : లోకల్ గైడ్లోకల్ గైడ్,: విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మకమైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తాన్ పూర్ గ్రామం మాజీ సర్పంచ్ కీ.శే .తానిపర్తి కాంతారావు జ్ఞాపకార్థం వారి 6 కుమారులు పాఠశాలకు అందించిన దాదాపు 5 లక్షల రూపాయల విలువ గల ఎలెక్ట్రిక్ ఆటో ను, 19977-78 సంవత్సర 7వ తరగతి విద్యార్థులు అందించిన 2 లక్షల 16 వేల రూపాయల విలువ గల డైనింగ్ టేబుల్ సెట్ లను ప్రారంభించారు. సుల్తాన్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా 9 లక్షల రూపాయలతో శిధిలావస్థలో ఉన్న డైనింగ్ హాల్ రిన్నోవేషన్ పనులు, 5 లక్షల రూపాయలతో చేపట్టిన అంతర్గత రోడ్డు, గేటు ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన షూస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిల్స్ అందించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు దాతలు అందించిన కిచెన్ షెడ్డు కు అవసరమైన 9 డైనింగ్ టేబుల్స్, 18 బెంచీలను కలెక్టర్ పంపిణీ చేశారు. విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు తహసీల్దార్ యాకన్న, ఎంపిడిఓ భాస్కర్ రావు, మండల విద్యాశాఖ అధికారి పాఠశాల హెడ్మాస్టర్ నరేంద్ర చారి, సంతోష్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాశ మైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనపై



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి హాఫీజ్ పేట డివిజన్ పరిధిలోని మదినగూడాలో గల ప్రణం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి, మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజానర్సింహ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్, డీసీసీ ప్రెసిడెంట్ చల్లా నర్సింహ రెడ్డి, కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి క్షతగాత్రులను పరామర్శించి, ప్రణం ఆసుపత్రి ఎండి గౌరవ్ ని అడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ..పాశ మైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటన దురదృష్టకరమని, తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను అని, తీవ్రంగా కలిచివేసింది అని తెలియచేసారు. ప్రభుత్వం బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సంఘటన అత్యంత దురదృష్టకరమని, దీనిపై మంత్రి దామోదర రాజానర్సింహ నిమిషం నిమిషం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్




రెడ్డి మాట్లాడుతూ..స్వయంగా ఘటన స్థలాన్ని సందర్శించి, పూర్తి వివరాలపై ఆరా తీశారని, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సంఘటనా స్థలానికి వెళ్లారని తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించామని, చికిత్సకు ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు.ఫ్యాక్టరీ స్థలంలో ప్రత్యేకంగా ఇంఛార్జీలను నియమించి, ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటున్నామని తెలిపారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 45 మంది మరణించారని, మరో 8 మంది బుధవారం డిశ్చార్జి అవుతున్నారని తెలిపారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ గుర్తించడానికే పోలీస్ డ్యూటీ మీట్

### నేరా దర్యాప్తు లో మరింత శాస్త్రీయ త: పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,





రామగుండం జులై:02- లోకల్ గైడ్:పోలీసు వృత్తిలో మరింత నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ పెంపొందించుకునేందుకు 'పోలీసు డ్యూటీ మీట్' నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ జూలై నెలలో వరంగల్ లో నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా గౌరవ డిజిపి గారి ఆదేశాల మేరకు కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల్ జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ.... విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత సాధించే దిశగా అవ గాహన కల్పించారు. సీపీ మాట్లాడుతూ, - క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని ఈరోజు కాళేశ్వరం జోన్ పరిధిలోని అధికారులకు మరియు సిబ్బంది కి 1. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫారెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 2.యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, 3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్ లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, 4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ మరియు పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెలలో వరంగల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి, ఆలోచనలను మార్పిడి పోలీసుల చేసుకోవడానికి, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి, మల్లేశం, శ్రీనివాస్ లు, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లా ల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రియాక్టర్ పేలుడు ప్రమాదంలో దంపతుల దుర్మరణం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రేమ వివాహం చేసుకున్న నూతన దంపతులు పాశమైలారంలోని సిగాచి ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదం నింపింది. ప్రమాద సమయంలో కంపెనీలోపనిచేస్తున్న కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన నిఖిల్ రెడ్డి, శ్రీరమ్య ఆచూకీ గల్లంతైంది. నిఖిల్ రెడ్డి ఇటీవలే ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన నామాల శ్రీరమ్యను ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ ఆషాఢ మాసం తర్వాత పెద్దల సమక్షంలో ఘనంగా వేడుక చేద్దామని అనుకున్నారు. ఈ క్రమంలో పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో దంపతులిద్దరూ దుర్మణం చెందారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇరు కుటుంబాలకు చెందిన వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ మృతిచెందారు. గోవన్ ప్లాంట్లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించడంతో ప్రమాద ధాటికి ఆయన కారు నుజ్జునుజ్జయింది. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి. ఈ ఘటనలో మృతుల సంఖ్య 36కు చేరింది. మరి కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు చెబుతున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారికోసం సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా ఘటనాస్థలిని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఘటనపై వివరాలను జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్, మంత్రి దామోదర రాజ నర్సింహను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాద స్థలంలోనే మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం పఠాన్ చేరు లోని ధ్రువ ఆస్పత్రికి వెళ్లారు. చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

## సిగాచి కంపెనీ ప్రమాదంపై ప్రధానిది మొసలి కన్నీరు . సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.:రాష్ట్రంలో సిగాచి కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారికి రెండు లక్షల నష్టపరిహారం ప్రకటించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొసలి కన్నీరు కారుస్తున్నారని దేశంలో అనేక సంఘటనలు జరిగితే పట్టించుకోని ప్రధాని సిగాచీ కంపెనీ ప్రమాదంపై స్పందించడం తెలంగాణ రాష్ట్ర రాజకీయ ప్రయోజనం కోసమేనని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. బుధవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో మీడియాతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల కారణంగానే నేడు సిగాచి కంపెనీ బాధితులకు భరోసా లేకుండా పోయిందన్నారు. యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ చట్టాలను రద్దుచేసి రెండు లక్షల నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. బలమైన కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కార్మికులకు భద్రత లేకుండా చేశారన్నారు. ఈ ప్రమాదంలో 46 మంది శవాలు మాత్రమే దొరికాయని ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ కంపెనీ ఎండి ఇప్పటివరకు స్పందించకపోవడం సరికాదన్నారు. సంఘటన జరిగిన తర్వాత రాష్ట్ర మంత్రులు, సీఎం సంఘటన స్థలాన్ని పరిశీలించి కోటి రూపాయల ఆర్థిక సాయం యాజమాన్యం మాత్రమే చెల్లిస్తుందని చెప్పటం హాస్యాస్పదమన్నారు. వెంటనే ప్రభుత్వం చనిపోయిన కార్మికులకు కోటి రూపాయలు, గాయపడి పనిచేయని వారికి యాభై లక్షలు తక్షణం చెల్లించి యాజమాన్యం నుండి ప్రభుత్వం వసూలు చేసుకోవాలని అన్నారు. కార్మికుల భద్రత విషయంలో బాధ్యత రైతంగా ఉన్న కంపెనీ ఎండిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రతిరోజు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏముందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నాయని బ్యారేజీలలో నిండుగా నీరు ఉంటే పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగునని అన్నారు. నీరులేక పోవడం వల్లనే ప్రమాదాలు తప్పినాయి అన్నారు. ప్రాజెక్టులు నాసిరకంగా నిర్మించి ప్రజల సొమ్మును బుగ్గిపాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే అనేక ప్రాజెక్టులు ఉన్నాయని వాటిని పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు సాగు తాగునీరు అందించాలని అన్నారు. దేనికి పనికిరాని మూసి నీటిని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు కాలువల ద్వారా వినియోగిస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మూసీ నది నీటిని శుద్ధి చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జలాలు అందించాలని సూచించారు. బస్వాపురం ప్రాజెక్టు తక్షణం నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని, గంధమల్ల ప్రాజెక్టులను పనులు వేగవంతం చేయాలని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కూడా నిధులు కేటాయించి పూర్తిచేసి లిఫ్ట్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ వంటి మండలాలకు కృష్ణా జలాలు అందేలా ప్రభుత్వము బాధ్యత తీసుకోవాలని వీరయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జల్లెల పెంటయ్య పాల్గొన్నారు.

## సింగరేణి మండల కేంద్రంలో గల షాదిఖానా అభివృధి నిధుల కొరకు ఎంపీ గారిని వినతిపత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



లోకల్ గైడ్: ఖమ్మం ఎంపీ రామాసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో షాదిఖానా అభివృధి నిధుల కోసం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి యువనేత షేక్ మజీద్ పాషా (షేరు) వినతిపత్రం అందియ్యడం జరిగింది. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సానుకూలంగా స్పందించి ఈ నిధులు విడుదల అయ్యే విధంగా కృషి చేస్తా అని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఖమ్మం షాదిఖానా మాజీ చైర్మెన్ షేక్ మజీద్, టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, తోగరు శ్రీను, ఎల్లంకి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాశమైలారంలోని సిగాచి పరిశ్రమను సందర్శించిన

### -ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ కెమికల్స్ పరిశ్రమలో ఇటీవల జరిగిన పేలుడు ఘటన నేపథ్యంలో, బుధవారం సంఘటనా స్థలాన్ని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ సందర్శించారు.వారితో పాటు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర్ రాజనరసింహ, జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి, పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పరిశ్రమ పరిసరాలను పరిశీలించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు సంఘటనా ప్రాంతంలోని పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకొని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాయపూర్ సెంట్రల్ జైలు లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసీ లఖ్మా ను పరమార్శించిన మంత్రి సీతక్క

### మంత్రి సీతక్క వెంట ట్రైకార్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్, ఇతర నేతలు




లోకల్ గైడ్:జైలులో లఖ్మాను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు సంఘీభావం తెలిపిన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క మాట్లాడుతూమాజీ మంత్రి, ఆరు సార్లు ఎమ్మెల్యే, ఆదివాసీల అగ్ర నేత కవాసీ లఖ్మాని అకారణంగా అరెస్టు చేశారు.రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే లఖ్మాని బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తుంది.నిరాధారమైన కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారుఏలాంటి సాక్షాదారాలులేకుండానే తప్పుడు కేసులతో ఆరు నెలలుగా జైలులో పెట్టారు.బస్తర్ లో ఆదివాసీల గొంతుకగా ఉన్న లఖ్మా అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని,ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలను బీజేపీ ప్రభుత్వం బలవంతంగా తరిమివేస్తోందన్నారు.ఆదివాసీల అణచివేతలో బాగంగానే లఖ్మాపై తప్పుడు కేసులు నమోదు చేశారని,కవాసీ లఖ్మా కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలుస్తోందిఆయనకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగుతోందని అని అన్నారు. మంత్రి సీతక్క వెంట ట్రైకార్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్, ఇతర నేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇవ్వాలి

యాదవ విద్యావంతుల వేదిక

నల్గొండ జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. : నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇవ్వాలని జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి, రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి,నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి లకు నల్లగొండ జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు



ఇవ్వాలని యాదవ విద్యావంతుల వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్ కోరారు. బుధవారం యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని రెవెన్యూ అతిథి గృహంలో కలిసి వినతి పత్రాలు వేరు వేరుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లి నాగరాజు యాదవ్ మాట్లాడుతూ ఈసారి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గానికి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. నల్లగొండ జిల్లాకు గతంలో ఉన్న ప్రభుత్వం రెండు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ, ఒక కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అన్నారు . ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లాలో యాదవులకు ప్రాధాన్యత లేదన్నారు. కావున సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తున్న ఈ ప్రభుత్వంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి గతంలో ఎన్ ఎస్ యు ఐ ,యువజన కాంగ్రెస్ లో పని చేసి పార్టీకి విధేయుడుగా ఉన్న యువ నాయకులకు ఇస్తే బాగుంటుందన్నారు. జిల్లా అధ్యక్ష పదవి యాదవులకు ఇస్తే భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో అండగా ఉంటామని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో యాదవ విద్యావంతుల వేదిక అసోసియేట్ అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి కుంటిగొర్ల లింగయ్య యాదవ్, డివిజన్ అధ్యక్షుడు గుండెబోయిన సురేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు నడ్డి శంకర్ యాదవ్, పట్టణ ప్రచార కార్యదర్శి జానాపాటి శంకర్ యాదవ్, పట్టణ కోశాధికారి మోదాల రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెద్ద కాంట్రాక్టులన్నీ చంద్రబాబు కోవర్టులకే..

## లేఖలు రాసినంతమాత్రాన బనకచర్ల ఆగదు
## చంద్రబాబు కోవర్టులకు కాంట్రాక్టులు కరెంటు కట్ చేయండి
## వాళ్లు చేసిన పనులకు బిల్లులు నిలిపి వేయండి మంత్రి ఉత్తమ్ కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సూచన



జడ్చర్ల/ మిడ్జిల్ జులై 2:(లోకల్ గైడ్) తెలంగాణ ప్రాంతానికి శాపంగా మారనున్న ఏపీ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్నిఆపాలంటే లేఖలు రాసినంతమాత్రాన సరిపోదని, తెలంగాణలో ఉన్న చంద్రబాబు కోవర్టులను టైట్ చేస్తేనే ఆ ప్రాజెక్టు ఆగే అవకాశం ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాష్ట్ర సాగునీటిపారుదల శాఖా



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూచించారు.బాలానగర్ మండలం మోతీఘనపూర్ గ్రామంలో బుధవారం ముడా నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఏపీ సీఎం చంద్రబాబు కోవర్టులు ఈరోజు తెలంగాణలో ఉన్నారని తెలంగాణలో పెద్ద కాంట్రాక్టులన్నీ వాళ్లే చేస్తున్నారని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలు, రోడ్డు కాంట్రాక్టులు, హైదరాబాద్ లో దందాలు కూడా వాళ్లే చేస్తున్నారని పేర్కొన్నారు. " ఆ కోవర్టులకు మొత్తం నల్లా కలెక్షన్లు కట్ చేయండి, కరెంటు కనెక్షన్లు కట్ చేయండి, ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒక్క రుపాయి లేకుండా వాళ్లను కట్ చేయండి.." అని సూచించారు. అప్పుడు వాళ్లే వెళ్లి చంద్రబాబు కాళ్లు పట్టుకొని బనకచర్ల బంద్ చేయిస్తారని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మంచిగ చెబితే ఆంధ్రోళ్లు వినరని ఈ పని చేస్తే వారం రోజుల్లో బనకచర్ల బంద్ అవుతుందని చెప్పారు. తాను ఈ విషయంగా చేస్తున్న సూచనను గమనించాలని మంత్రి ఉత్తమ్ ను కోరారు.

### మేము చేసిన అభివృద్ధికి మోతీఘనపూర్ గ్రామమే సాక్ష్యం:

గత పది ఏళ్లలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు మీ గ్రామానికి ఏం చేసారో ప్రజలు ఆలోచించుకోవాలని అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా మోతీఘనపూర్ గ్రామస్తులను కోరారు. మోతీఘనపూర్ ను అభివృద్ధి చేయకపోగా ఈ గ్రామానికి రావాల్సిన 4.50 కోట్ల మూడా నిధులు మహబూబ్ నగర్ కి మళ్లించారని విమర్శించారు. తనకు మోతీఘనపూర్ గ్రామంతో అనుబంధం ఉందని అందుకే అభివృద్ధి పనుల్లో ఈ గ్రామానికి ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు. అందులో భాగంగానే ఈ ?50 లక్షల నిధులు సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ కోసం మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు గ్రామంలో 3 కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వ 10 ఏళ్ల హయాంలో ఒక్క ఇందిరమ్మ ఇళ్లయినా,రేషన్ కార్డు అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో 28 ఇందిరమ్మ ఇళు ళ్ళ మంజూరు చేసామని, 157 కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరయ్యాని వెల్లడించారు. సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ.15 లక్షలు పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి ఇచ్చామని గుర్తు చేశారు. మోతీఘనపూర్ గ్రామాన్ని చూస్తే పదేళ్ల లో లక్ష్మారెడ్డి చూపిన నిర్లక్ష్యం, తాను సంవత్సరం కాలంలో నేను చేసిన అభివృద్ధి ఏమిటో అర్థమౌతుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు.

# అగ్నిమాపక కేంద్రం స్థలాన్ని శుభ్రం చేయండి
## -మున్సిపల్ కమీషనర్ కి వినతిపత్రం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో కొన్ని సంవత్సరాలక్రితం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఈ స్థలంలో అధికారులు అగ్నిమాపక కేంద్రం నిర్మాణం చేపట్టలేదు. బుధువారం బాలాజీ నగర్ కి చెందిన కొంతమంది యువత గుండ్ల భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ కమీషనర్ బి. కిషన్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం బాలాజీ నగర్ లో నిరూపయోగంగా ఉన్న అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చెసిన స్థలాన్ని శుభ్ర పరిచి యువత అందులో అట స్థలంగా వాడుకునేందుకు అవకాశం కల్పించాలంటూ వినతిపత్రం అందచేశారు. ఇప్పటికే ఆ స్థలంలో భవన వ్యర్థాలు, చెత్త, చెదారంతో పాటు కొన్ని నిరూపయోగ మొక్కలతో నిండిపోయిందని ఈ స్థలన్ని శుభ్రపరిచి యువకులకు క్రీడా సామర్థ్యం పెంచుకోవడానికి ఆ స్థలాన్ని శుభ్రం చేయించాలని వినతిపత్రం అందజేసారు.అనంతకు ముందు బాలాజీ నగర్ యువకులు కమిషనర్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ నరసింహులు, హరీష్, అర్జున్, ఆనంద్, ఆదర్శ్, యువరాజ్, విజయ్, ప్రిన్స్, కుందన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలికంగా రంధ్రం మూసివేత

- త్వరలోనే పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తాము.
- పంచాయతీ కార్యదర్శి లాలప్ప.
- లోకల్ గైడ్ తెలంగాణ వార్తకు స్పందన.



లోకల్ గైడ్ తెలంగాణ
www.localguidenews.com
Page 6 - 02 Jul 2025

సీసీ రోడ్డుపై పెద్ద రంధ్రం.

- కోట్ల హనుమాన్ దేవాలయం దగ్గర పొంచి ఉన్న ప్రమాదం

- సమస్యను పరిష్కరించాలని స్థానికుల ఆవేదన.

లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలోని కోట్ల హనుమాన్ దేవాలయం దగ్గర మోరీ పైన సీసీ బెడ్డు పొడై, పెద్దగా రంధ్రం ఏర్పడింది. నిత్యం ఇదే మార్గం గుండా ఎస్సీ కాలనీ నుంచి తాండూర్ సంగారెడ్డి ప్రధాన రహదారి గుండా అనేకమంది రైతులు వాహనదారులు, వెళ్తుంటారు.ఆదమరిచి వాసంపై వేగంగా వెళితే గనక రంధ్రంలో పడి ప్రమాదం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎస్సీ కాలానికి చెందిన పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల హనుమాన్ దేవాలయం ముందు భాగం నుంచి మోరి ఉండటంతో, మోరి నీరు కూడా సాఫీగా వెళ్లలేక నీరు మొత్తం రోడ్డుపైకి ప్రవహించడంతో, పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి మోరిపైన సిసి బెడ్ ను నిర్మించి తమ సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీవాసులు అధికారులను వేడుకుంటున్నారు.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలోని కోట్ల హనుమాన్ దేవాలయం పక్కన సిసి రోడ్ పైన పెద్ద రంధ్రం అనే శీర్షికతో మంగళవారం ప్రచురించిన కథనానికి, పెద్దేముల్ పంచాయతీ కార్యదర్శి లాలప్ప, కారోబార్ నర్సిరెడ్డి ప్రమాద స్థలానికి చేరుకొని, స్థలాన్ని పరిశీలించి, తాత్కాలికంగా రంధ్రాన్ని మూసివేశారు. త్వరలోనే సిసి రోడ్ పైన ఏర్పడిన రంధ్రాన్ని పూడ్చడమే కాకుండా, మురుగు కాలువను కూడా ఏర్పాటుచేసి పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారానికి చెక్ పెడతామని కార్యదర్శి లాలప్ప భరోసాని ఇచ్చారు.

ఈ నేపథ్యంలో రంధ్రాన్ని మూసి తాత్కాలిక పరిష్కార మార్గాన్ని చూపిన కార్యదర్శిపట్ల అటు వైపు నుంచి వెళ్లే ఎస్సీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి.
# మంచి వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలి.

## ఢిల్లీ తెలంగాణ భవన్ శ్రీ మహంకాళి దేవాలయంలో బోనాల ఉత్సవాలు
## శాసనమండలి చైర్మన్ గుత్తా. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్,: ఢిల్లీ తెలంగాణ భవన్ శ్రీ మహంకాళి దేవాలయంలో బోనాల ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని, అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు పడి పంటలు సంవృద్ధిగా పండాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అమ్మవారిని ప్రార్థించారు.



## హెూం గార్డు ఆఫీసర్ల కు
# వులెన్ జాకెట్ల పంపిణీ




నిర్మల్ : లోకల్ గైడ్ :పోలీసు వ్యవస్థలో హెూం గార్డులు కీలకమైన భాగస్వాములు. శ్రమ, నిబద్ధత, సేవా దృక్పథంతో ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడు ముందుంటారు. వర్షాకాలం వంటి క్లిష్టమైన కాలాల్లో సైతం తడిసి ముద్దవుతూ తమ విధులు నిర్విరామంగా నిర్వహించే హెూం గార్డుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల బుదువారం ఉదయం భైంసాలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 208 మంది హెూం గార్డులకు వర్షాల కారణంగా జరిగే అసౌకర్యాలను తగ్గించేందుకు వూలెన్ జాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హెూం గార్డుల సంక్షేమం పట్ల పోలీస్ శాఖ నిబద్ధంగా ఉందని, హెూం గార్డులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందు వీటిని వినియోగించుకోవచ్చు అని తెలిపారు.వులెన్ జాకెట్ల పంపిణీ హెూం గార్డుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. తమ శ్రమను గుర్తించి, అవసరమైన సమయంలో అవసరమైన సహాయం అందించినందుకు జిల్లా ఎస్పీకి హెూం గార్డులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల తో పాటు ఆర్ఐ రామ్ నిరంజన్ రావ్ (అడ్మిన్) హెూం గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉపాధ్యాయుల సమస్యలు
## పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేత...



కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రతినిధి: (లోకల్ గైడ్) అంగన్వాడి టీచర్ల స్థానిక సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు..అనంతరం అధికారికి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకన్న ముందు అంగన్వాడీ టీచర్లను మా సొంత బిడ్డల్లాగా చూసుకుంటామని హామీ ఇచ్చారు.. కానీ ఇంతవరకు అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు.. అంగన్వాడీ టీచర్ల స్థానిక సమస్యలు ఇప్పటివరకు అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు.. ముఖ్యంగా అంగన్వాడి సెంటర్లలో ఆయాలు లేరు అదేవిధంగా 10 సంవత్సరాల నుండి వంట సామాన్లు లేవు. అదేవిధంగా అంగన్వాడికి పక్కా భవనాలు లేవు అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు నీటి సౌకర్యం ఇప్పటివరకు కేటాయించలేదు. చాలామంది అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం రిటర్మెంట్ చేసింది.. సుమారు 80 మంది అంగన్వాడి టీచర్లు రిటర్మెంట్ అయ్యారు. ఆ సెంటర్లలో టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటివరకు దానికి భర్తీ చేయలేదు. ఉన్న అంగన్వాడి టీచర్లతో ఇన్చార్జిలుగా పెట్టి ఆ సెంటర్లను నడుపుతున్నారు. ఒక సెంటర్ లో మేడం ఉండి ఇంకో సెంటర్ లో మేడం లేకపోతే అధికారులు వాళ్లకు మెమోలు జారీ చేస్తున్నారన్నారు.. ఇప్పటికైనా అంగన్వాడి స్థానిక సమస్యలు పరిష్కరించి అంగన్వాడీలను ఆదుకుంటారని ఈ ప్రభుత్వాన్ని అంగన్వాడి అధికారులను కోరుతున్నాము. ఒకవేళ స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే అతి త్వరలో ఆ ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు మహాదేవి శివగంగ సెక్టర్ లీడర్ రేణుక గౌరమ్మ శివ జ్యోతి సవిత తదితరులు పాల్గొన్నారు..

## గుంతలమయంగా రహదారి.

- కందనెల్లి తాండలో రోడ్డుపైన ఏర్పడ్డ గుంతలు.
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.




లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్ నుండి సంగారెడ్డి వెళ్లే ప్రధాన రహదారికి సంబంధించి, కందనెల్లి తండా గ్రామం వద్ద రోడ్డు పూర్తిగా గుంతలమయంగా తయారయింది.రహదారి పైన ఏర్పడిన గుంతలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏ మరుపాటు వహించిన ఘోర రోడ్డు ప్రమాదం జరిగే ప్రమాదం పొంచి ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా,గత రెండు మూడు రోజుల నుంచి అడపాదడపా కురిసిన వర్షాలకు రహదారి పైన ఏర్పడిన గుంతల్లో నీరు నిలవడంతో, గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు మండిపడుతున్నారు.ముఖ్యంగా ఎదురెదురుగా వస్తున్న వాహనాలు పాస్ కాకపోవడంతో, ఎటుపక్క వెళ్లాలో తెలియక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు,సంబంధిత ఆర్అండ్ బి శాఖ అధికారులు స్పందించి, రహదారి పైన ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చివేసి, తమ ప్రాణాలను కాపాడాలని వాహనదారులు అధికారులను వేడుకుంటున్నారు.

## అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలి.

- ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసింది ఎమ్మార్పీఎస్.
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ.




లోకల్ గైడ్ తాండూర్: జులై 7న పెద్దేముల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ... జులై 7 ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం నేపథ్యంలో పెద్దేముల్ మండల వ్యాప్తంగా జెండాలు ఆవిష్కరించాలని ఆయన అన్నారు.దండోరా జెండా....మాదిగ అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని తెచ్చిందని తెలిపారు.సబ్బండ వర్గాలు హక్కుల కోసం గత 30 సంవత్సరాల నుంచి అనునిత్యం ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమం మరింత ముందుకు సాగుతుందన్నారు. జులై 7న గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలను హోవ్వానించి, దండోరా గుండె జబ్బుల కోసం, వికలాంగుల పెన్షన్ల కోసం, వృద్ధుల పెన్షన్ల కోసం, రేషన్ కోట పెంపు కోసం దండోరా పోరాటాన్ని సమాజనికి తెలియజేయాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బాలరాజ్ మాదిగ, నర్సింలు మాదిగ,శ్రీను మాదిగ,రాజు మాదిగ, వెంకట్ మాదిగ, ధర్మీది లక్ష్మప్ప మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజును విమర్శించడం హేయమైన చర్య

- గత 10 సంవత్సరాలలో నియోజకవర్గంలో ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయాలని బిఆర్ఎస్ అసమర్ధ పాలన- ఎస్సీ నియోజకవర్గం లో దొర పెత్తనం ఏంటి?
- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు
- వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వరంగల్ (లోకల్ గైడ్) : వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు సత్యనారాయణ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలోనే వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో వర్ధన్నపేట నియోజకవర్గం లో ఒక రేషన్ కార్డు కానీ ఒక ఇందిరమ్మ ఇల్లు గాని ఎందుకు మంజూరు చేయించలేదని నిలదీశారు. దళిత నియోజకవర్గం లో దొర అయిన దయాకర్ రావు పెత్తనం చేయడం,దళిత ఎమ్మెల్యేను విమర్శించడం తగదని అన్నారు. విద్యావంతుడు, 30 సంవత్సరాలు ఉన్నత ఉద్యోగం చేసి పదవి విరమణ పొంది, ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో ఎమ్మెల్యేగా గెలిచి నిత్యం ప్రజలలో ఉంటు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న దళితుడు అయిన మా ఎమ్మెల్యే నాగరాజును మరోసారి విమర్శిస్తే దయాకర్ రావు ను మా దళితులు నియోజకవర్గంలో తిరుగనివ్వరని,అడుగడుగున అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మైసా సురేష్,వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుళ్ళ రవి మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు గోశాల వెంకన్న గౌడ్, శ్రీపాది సతీష్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి, యూత్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్, నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి,నునావత్ బీమా నాయక్, కొండేటి బాలకృష్ణ, కొండేటి మధుకర్, తాళ్ల పెల్లి యాదగిరి గౌడ్, నల్ల తీగల రవి, చీటూరి రాజు, మరు పట్ల సాయికుమార్, ఐత సుధాకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ యుగంలో పోలీసింగ్‌కు కొత్త దిశ
## జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు నూతన ట్యాబ్ లు కెమరా లు పంపిణీలి



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లా భైంసా లోని క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లకు,నిత్యం పోలీసులు నిర్వహించే బ్లూ కోర్టు, 100 డయల్ స్పందన, ట్రాఫిక్ చలాన్ల జారీ రాత్రిపూట తిరిగే నేర అనుమానితుల ధృవీకరణ వంటి కార్యక్రమాల్లో మరింత సమర్థవంతంగా ఉపయోగించే సరికొత్త ఆధునికత తో కూడిన ట్యాబ్ లను కొత్త కెమెరా లను జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..నేటి యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ప్రతి రంగాన్ని ఆధిపత్యంగా మారుస్తోంది. ముఖ్యంగా ప్రజల భద్రతకు నిత్యం పనిచేస్తున్న పోలీస్ విభాగం కూడా ఈ మార్పులకు అనుగుణంగా అభివృద్ధి చెందుతోంది.ఈ ట్యాబ్‌లు అందించడం ద్వారా, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని తక్షణమే పొందే అవకాశం లభిస్తుంది.100 డయల్ కాల్స్‌కి తక్షణ స్పందన, బాధితుల సమాచార నమోదు, సంఘటన స్థలానికి సమీప పోలీసు బృందాన్ని గుర్తించడం వంటి అనేక కార్యకలాపాలు ఇప్పుడు మరింత వేగవంతంగా, ఖచ్చితంగా నిర్వహించబడతాయి. అంతేకాకుండా బ్లూ కోర్ట్ టీమ్‌లు తమ నియమిత పనులను ట్యాబ్‌ల సహాయంతో రికార్డు చేయడం, సమయానుగుణంగా నివేదికలు పంపడం వంటి అంశాల్లోనూ ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయి.ఈ చర్య ద్వారా పోలీస్ సేవల్లో పారదర్శకత, సమర్థత పెరగడం తో పాటు, ప్రజలకు మరింత వేగవంతమైన, నిబద్ధతతో కూడిన సేవలందించేందుకు అవకాశం ఏర్పడింది. ఇది పోలీస్ శాఖను డిజిటల్ దిశగా ముందుకు నడిపే చారిత్రక ముందడుగు అని చెప్పవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల తో పాటు ఇన్స్పెక్టర్లు గోపీనాథ్ ,మల్లేష్, ఎస్సైలు అశోక్, మహిళ ఎస్సై పెర్సిస్,అశోక్ ,శ్రీనివాస్,నవనీత్ రెడ్డి,కృష్ణా రెడ్డి, మహిళా ఎస్సై సుప్రియ,హనుమండ్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

## ప్రజా సంఘాలు పిలుపు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిదిలోకల్ గైడ్,: జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందులో కార్మిక వర్గం, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ అఖిల భారత కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా జూలై 9 న, కేంద్రం తెచ్చిన కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా జరిపే సమ్మె, ప్రజలపై భారాలు, నిత్యవసర సరుకుల ధరలు, రైతు వ్యవసాయ కార్మిక మహిళా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చందధాన్ని నిరసిస్తూ నిర్వహించే గ్రామీణ బందులో అధిక సంఖ్యలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలతో పాటు సమస్యలతో సతమతమవుతున్న ప్రజలందరూ పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. గత కొంతకాలంగా ప్రజలు, రైతాంగం, కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక వర్గ హక్కులను రద్దు చేస్తామంటే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని, కార్మిక వర్గ పోరాటాల ద్వారా బుద్ధి చెబుతామని అన్నారు. కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు లేకుండా, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠినతరం చేసి, కార్మికులను సంఘాల నుండి దూరం చేసేందుకు దీని ద్వారా పెట్టుబడిదారుల దోపిడీని విస్తృత పరిచేందుకు కేంద్రం తీసుకొచ్చిన కార్మిక చట్టాలను కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు.కార్మిక వర్గాన్ని ఐక్యం కానీయకుండా విభజన రాజకీయాలను పెంచేందుకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పగించేందుకు, కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు కేంద్రం కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడం కార్మిక చట్టాలకు సవరణ చేసి,కార్మిక సంఘాల నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులను దేశాన్ని అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగానే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చామని తెలిపారు.కార్మిక వర్గానికి శ్రమకు తగ్గ ఫలితం దక్కనీయకుండా కనీస వేతనాలు అందించకుండా,ఎటువంటి సామాజిక భద్రత పథకాలు అమలు చేయకుండా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రం తీసుకొచ్చిందని విమర్శించారు.జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, శ్రీశైలం, గంజి మురళీధర్, అవిశెట్టి శంకరయ్య, ఎండి సలీం, సత్తయ్య, శ్రీనివాస్, పరుషరాములు, మహేష్, పోలబోయిన వరలక్ష్మి, కొండ అనురాధ, వెంకన్న, శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలపై జులై 9 న జరుగుతున్న జాతీయ సమ్మెకు మద్దతు

-తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్



( లోకల్ గైడ్ న్యూస్ షాద్ నగర్ )కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక,రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జులై 9 న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ గిరిజన హక్కులను కాపాడుకుందాం అనే డిమాండ్ తో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను కాలరాస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక హక్కులను సమాధి చేస్తూ మరోవైపు దేశ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా నూతన రైతు చట్టాలను ప్రవేశ పెడుతూ అంబానీ ఆదానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానంగా చట్టాల్లో మార్పులు చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని నూతన పాలసీని రూపొందించిందని అన్నారు. బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కార్మికులు,శ్రామికులను బానిసలుగా మార్చే విధంగా కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది గిరిజనులు, దళితులు, బలహీనవర్గాలు, పేదలు ఆధారపడి జీవిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే కుట్రతో 2025 బడ్జెట్లో గతంలో ఎన్నడు లేని విధంగా కోత పెట్టిందని విమర్శించారు. తరతరాలుగా అటవీ, పోడు భూముల పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ గిరిజనులను అడవుల నుండి బలవంతంగా గెంటి వేసే విధంగా అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 పేరుతో తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో జీవో నెంబర్ 49 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వేలాది మంది ఆదివాసి గిరిజనులను అడవుల నుండి బలవంతంగా గెంటివేసేందుకు పూనుకుందని అన్నారు. భారత రాజ్యాంగంలో ఆదివాసి గిరిజనులకు ఉన్న హక్కులతో పాటు 5, 6 వ షెడ్యూల్ ప్రాంత హక్కులు, చట్టాలపై దాడిని తీవ్రతరం చేసిందని అన్నారు. శతాబ్దాలుగా ఆదివాసీ గిరిజనులు ఆచరిస్తూ వస్తున్న సంస్కృతి, ఆహార అలవాట్లు, ఆచారాలపై మూక దాడులు చేస్తూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థలు హత్యలకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతిని ప్రవేశపెట్టాలనే ఉద్దేశంతోనే ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబళే సోషలిస్టు,సెక్యులరిజం అనే మౌలిక సూత్రాలను రాజ్యాంగం నుండి తొలగించాలనే వ్యాఖ్యలు చేశారన్నారు. గత పది సంవత్సరాలు కాలంలో కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను క్రమంగా నిర్వీర్యం చేసి రద్దు చేయాలనే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగంలోని సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని అన్నారు. ఆదివాసి గిరిజన సంస్కృతి పై మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది హైందవీకరించేందుకు పూనుకుందన్నారు.ఇటువంటి నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక రైతు ప్రజా సంఘాలు జులై 9 న చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామాలు,మండలాలు, పట్టణాలు,జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రదర్శనలో గిరిజన హక్కుల సాధన కోసం గిరిజనులు, గిరిజన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని వారు అన్నారు.

## జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025 కార్యక్రమంను ప్రారంభించిన పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య...

పాల్గొన్న నిజామాబాద్ , జగిత్యాల్ , నిర్మల్ , అదిలాబాద్ పోలీస్ సిబ్బంది...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: (లోకల్ గైడ్) పోలీస్ విధినిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణా రాష్ట్రంలో రెండవ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లో కార్యాలయంలో జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ – 2025 కార్యాక్రమం నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, అదిలాబాద్ జిల్లాల సిబ్బంది పోలీస్ డిపార్ట్మెంట్ లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి సి.ఐ స్థాయి వరకు పనిపద్దతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయి , పనిలో పోటీతత్వం అలవాటుపడుతుంది. సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్ , ఫొరంసిక్ ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో నేరాలు జరిగినప్పుడు అట్టి నేరస్థలంలో సేకరించవలసిన నేర సమాచారం కోసం పోలీస్ క్లూస్ ఏ విధంగా సేకరించాల అనేదాని కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించారు.ఇందులో భాగంగా పోలీస్ హెడ్క్వార్టర్స్ గ్రౌండ్, పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యలయం పోలీస్ కార్యాలయం యందు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సమక్షంలో సి.ఐలు, ఎస్.ఐలు మరియు సిబ్బందికి ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఇందులో సైంటి ఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టగేషన్, కంప్యూటర్స్, డాగ్ స్వాడ్ , ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, ఎక్స్ ఫ్లోజింగ్ ,నార్కోటిక్, ఫింగర్ ప్రింట్స్, ఫోరెన్సిక్ మెడిసిన్ , తదితర అంశాల కోసం ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలు మూడు రోజులపాటు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను సైన్సు ఇన్వెస్టిగేషన్ టూల్ గా మార్చుకోవడం కోసం తమను తాము మెరుగుపరుచుకుని ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం తద్వారా కన్వెన్షన్ పెంచడం కోసం ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు.ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుందని తెలియజేసారు.. ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి ( ఎ .ఆర్ ) రామ్ చందర్ రావ్, సి.సి.ఎస్. ఎ.సి.పి నాగవేంద్ర చారీ, మరియు జగిత్యాల్ , నిజామాబాద్ , నిర్మల్ , అదిలాబాద్ సి.ఐల ఎ,ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం

నిజామాబాద్ ,లోకల్ గైడ్ : నిజామాబాద్ జిల్లా స్థానిక గిరిజనుల పిల్లలకు బెస్ట్ అవైలేబుల్ స్కూల్ స్కీం కింద 2025-26 విద్యా సం :రం నకు గాను ఇంగ్లిష్ మీడియం (%జుఅస్త్రశ్రీఅంష్ట్ర వీవఎఅబఎ%) లో ప్రవేశం కల్పిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె . నాగరావు ఒక ప్రకటనలో తెలిపారు . 3 వ తరగతి, 5 వ తరగతి , 8 వ తరగతి ప్రవేశము కొరకు గిరిజన బాల బాలికల నుండి దరఖాస్తులు ఈ క్రింది విధముగా స్వీకరించబడునని తెలిపారు . బెస్ట్ అవైలేబుల్ స్కూల్ స్కీంలో ప్రవేశము కొరకు తల్లిదండ్రుల సంవత్సర ఆదాయము రూ.1.50 లక్షలు గ్రామీణ ప్రాంతముల వారికి , రూ.2.00 లక్షలు పట్టణ ప్రాంతముల వారికి ఆదాయము మించరాదని తెలిపారు . (కులము మరియు ఆదాయము ధృవపత్రము మీ సేవా ద్వారా పొందిన ధృవపత్రములు సమర్పించవల్సి ఉంటుంది )3వ తరగతి, 5వ తరగతి, 8వ తరగతికి తోటి, చెంచు గిరిజన ఆదిమతి తేగలు విద్యార్థిని/విద్యార్థులు మాత్రమె) మొత్తము (2) సీట్లు కలవు . ఇట్టి దరఖాస్తుఫారములను జూలై 3వ తేదీ నుండి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయము, రూము నెం. 208, రెండవ అంతస్తు, జిల్లా సమీకృత కార్యాలయము, నిజామాబాద్ యందు లభించునని తెలిపారు . ఇట్టి పూర్తీ చేసిన దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ జూలై 7 సాయంత్రము: 5.00 గం.ల వరకు తీసుకోనబడునని తెలిపారు . ఇతర వివరములకై ఈ నెంబర్లకు 9912086022 కు కార్యాలయ పని దినములలో సంప్రదించగలరని జిల్లా గిరిజన శాఖ అధికారి తెలిపారు

## పముఖ వ్యాపారవేత్త మామిడి యుగంధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారం సురేష్ గౌడ్,ఎర్రోళ్ల జగన్



లోకల్ గైడ్ న్యూస్ కొత్తూరు.:హైదరాబాద్ లో ప్రముఖ వ్యాపారవేత్త మామిడి యుగంధర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారం సురేష్ గౌడ్,ఎర్రోళ్ల జగన్ బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రియమైన నా సోదరుడు యుగంధర్ రెడ్డికు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆ దేవుడు మీకు ఆరోగ్యాన్ని, అంతులేని సంతోషాలను ప్రసాదించాలి"అని లింగారం సురేష్,ఎర్రోళ్ల జగన్ అన్నారు.

# రైతులకి ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి సీజనల వ్యాధులు వ్యాపించ కుండా అవగాహన కల్పించాలి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.:వానాకాలం సీజన్ కి రైతులకి ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ, వృద్ధులు వికలాంగుల సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం నల్గొండ కలెక్టరేట్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్, విద్య,వ్యవసాయం, భూ భారతి, మహిళా శక్తి,ఇందిరమ్మ ఇండ్లు,ఆరోగ్యం-మౌళిక సదుపాయాలు,పౌర సరఫరాలు,ఎస్ సి, ఎస్ టి,వికలాంగులు, వృద్దులు సంక్షేమం పైరాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు %ఽ% భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీ లతో కలిసి రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి, వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో వానకాలం సీజన్ కి సంబంధించి ఎరువులు ఎంత అందుబాటులో ఉన్నాయో మూడు జిల్లాల వ్యవసాయ అధికారులని అడిగి తెలుసుకున్నారు.విద్యుత్ కి సంబందించిన వ్యవసాయ కనెక్షన్స్ పై రైతులని ఇబ్బంది పెట్టకుండా వెంటనే స్పందించి కనెక్షన్స్ ఇవ్వాలని, ఏమైనా అవసరం ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు.నిరుపేదలు నమ్మకం తో ప్రభుత్వ హాస్పిటల్ కి వస్తున్నారు కాబట్టి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకి అవగాహన కల్పంచాలని ఉమ్మడి జిల్లాలో అందుతున్న వైద్య సేవలు ముగ్గురు డి యం హెచ్ ఓ లు వివరించారు.ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని మంత్రి ఈ సందర్బంగా తెలిపారు.తదుపరి రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూఉమ్మడి నల్గొండ జిల్లా రాష్ట్రాన్ని రాజకీయంగా శాచించే సమర్థవంతమైన నాయకత్వం , సాయుధ పోరాటం లో ముందున్న జిల్లా,చారిత్రాత్మకంగా ఎంతో చైతన్యవంతమైనదని ఉమ్మడి నల్గొండ జిల్లాకి ఇంచార్జి మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మొదటి సారి విచ్చేసిన సందర్బంగా మంత్రికి స్వాగతం పలికారు.మంత్రులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయము చేసుకుంటూ జిల్లాను ఉన్నత స్థానం లో ఉంచాలని కోరారు.జూలై 14 న తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి లో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నూతన రేషన్ కార్డులు పంపిణి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు ఉప ఎన్నికలు ఉన్నచోటనే రేషన్ కార్డులు ఇచ్చారని కాని మేము అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డు, రేషన్ కార్డులో అదనంగా చేర్చటం లాంటివి మంజూరు చేస్తున్నామని జులై 13 వ తారీఖు లోపు రేషన్ కార్డులకి సంబంధించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేయాలని తెలిపారు. స్వాతంత్ర భారత దేశ చరిత్రలో సన్నబియ్యం పంపిణి మించిన సంక్షేమ పథకం మరొక్కటి లేదని, పేదవారు కడుపు నిండా సన్న బువ్వ సంతోషంగా తింటున్నాడని, దీనితో మా ప్రభుత్వం జనాభాలో 84 శాతం మందికి సన్న బియ్యం ఇచ్చి ఆహార భద్రత






కల్పించటం జరుగుతుందని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం 2.80 కోట్ల మందికి కేజీ 40 రూపాయల చొప్పున ఇచ్చిన కోళ్ల ఫారం లకి, బీర్ల తయారీకి, రి సైక్లింగ్ కి, విదేశాలకి ఎగుమతి లాంటివి తప్పుడు దారిలో వెళ్లవని దీనితో ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది అని మంత్రి తెలిపారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకి సంబంధించి భూములు కోల్పోయిన రైతులకి నష్ట పరిహారం చెల్లించేటప్పుడు మనవీయ కోణం లో అలోచించి డబ్బులు చెల్లించాలని సూచించారు. ప్రాజెక్టు లు నిర్మించుటకు స్థానిక శాసన సభ్యులు, ఎమ్మెల్సీ లు, ఎంపి లు, అధికారులు ప్రజలతో మాట్లాడి త్వరగా సేకరించాల్సిన భాద్యత ఉంటుందని సూచించారు.బ్రాహ్మణవేలెంల ప్రాజెక్ట్ గత పదేళ్లు నిర్లక్ష్యం చేసారని మన ప్రభుత్వం వచ్చాక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం తో వేగవంతంగా పూర్తి చేసి లక్ష ఎకరాలకి సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఎస్ ఎల్ బి సి టన్నెల్ 44 కి మి లలో 35 కి మి లు పూర్తి అయినదాని త్వరలో పూర్తి చేసి 3-4 లక్షల ఎకరాలకి 30 టి యం సి ల సాగు నీరు అందిస్తామని తెలిపారు.ఎస్ ఎల్ బి సి పనులపై గత పాలకులు అశ్రద్ధ పెట్టడంతో మేము వచ్చాక మంత్రి కోమటిరెడ్డి అమెరికా వెళ్ళి రాబిన్ కంపెనీ తో మాట్లాడి బేరింగ్ తెచ్చి పనులు పునః ప్రారంభించమని అనుకోని సంఘటన వల్ల ప్రాణాలు కొల్పోవటంతో పనులు ఆగినాయని తెలిపారు.టన్నెల్ నిర్మించుటలో ప్రసిద్ధి చెందిన ఆర్మీ ఇంజనీర్స్ హార్బన్ సింగ్ ని ఇరిగేషన్ సలహాదారునిగా, పరిషత్ మేళా ని ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ గా తెలంగాణాకి డిప్యూటేషన్ పై తీసుకొని రావటం జరుగుతుందని తెలిపారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ నిర్మించేందుకు జూలై 3 వ వారంలోపు ప్రపంచములోనే అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి హెలికాప్టర్ ద్వారా ఎలక్ట్రో మాగ్నిటిక్ సర్వే చేసి పనులు పున ప్రారంభిస్తామని తెలిపారు.డిండి ప్రాజెక్ట్ కి నీటి వనరులు లేవని మేము వచ్చాక వనరులు కేటాయించి, 1800 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశామని త్వరలో పూర్తి చేస్తామని, పిల్లాయిపల్లి కాల్వ, ధర్మారెడ్డి కాల్వ, బునాదికాని కాల్వ, నెల్లికల్లు లిఫ్ట్ ఇరిగేషన్, హై లెవల్ కేనాలు కి లైనింగ్ చేసేందుకు 400 కోట్లు మంజూరు చేశామని, అయిటిపాముల, గంధమల్ల రిజర్వాయర్ కి 547 కోట్లు మంజూరు చేసి పనులను సి యం చే ప్రారంభించటం జరిగిందని, బస్వపూర్ ప్రాజెక్ట్ కి 30 కోట్లు మంజూరు చేశామని,తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల చివరి ప్యాకేజీ 6 ద్వారా నీరు ఇచ్చేందుకు అంచనాలు సిద్ధం చేయాలని తెలిపారు.రాచకాల్వ కి సంబంధించిన మరమ్మతులు చేయాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకొని రాగ వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఈరోజే పంపాలని అధికారులని మంత్రి ఆదేశించారు.అలాగే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ రుద్రమచెరువు కి 800 మీటర్ల కాల్వ తవ్వితే డి బి యం 69 ద్వారా అర టి యం సి నీరు తీసుకొని రావచ్చని మంత్రుకి తెలపగా ఒక్కసారి ఈ విషయంపై క్షేత్ర స్థాయి పరిశీలన చేసి అంచనాలు తయారు చేయాలని మంత్రి అధికారులకి సూచించారు.ఏ ప్రభుత్వ సంక్షేమ పథకం అయిన అర్హులని ఎంపిక చేసేది అధికారులే అని, అర్హుల ఎంపిక లో ఎలాంటి అవినీటికి ఆస్కారం లేదని, నిజాయితీగా, పారదర్శకంగా అధికారులు పని చేయాలని, మీ పని తీరుతోనే ప్రభుత్వ పని తీరు కనబడుతుందని, ప్రజలతో చక్కగా మేలుగుతూ ప్రజా సేవచేసి మంచి అధికారిగా ఉండాలని సూచించారు.అనర్హులకి పథకాలు ఇస్తే పథకం సార్థకత కోల్పోతుందని తెలిపారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏ మ్మార్ ద్వారా నీరు ఎత్తిపోస్తే కరెంట్ బిళ్ళే వందల కోట్లు వస్తుందని,ఎస్ ఎల్ బి సి టన్నెల్ నిర్మిస్తే గ్రావిటి ద్వారా నీరు తీసుకొని రావచ్చు అని నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా 2004-05 లో ప్రారంభించి 34 కి మి లు పూర్తి చేసామని, కానీ గత పదేళ్లు నిర్లక్ష్యం చేసారని మరల మన ప్రభుత్వం వచ్చాక ప్రపంచంలోనే పొడవైనాటన్నెల్ నిర్మించబోతున్నామని తెలిపారు. గత పాలకులు కృష్ణ జలాల పంపిణిలో కేవలం 299 టి యం సి లకే ఒప్పుకోవటంతో తెలంగాణ కి అన్యాయం జరిగిందని తెలిపారు.హెల్త్ డిపార్ట్మెంట్ వారు పేదలకి మంచి వైద్యం చేయాలని తల్లి తండ్రులు జన్మ నిస్తే, డాక్టర్స్ పునర్జన్మ నిస్తారని మంత్రి ఈ సందర్బంగా అన్నారు.నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలకి అందించటం మొదటి ప్రాధాన్యత గా భావించాలని తెలి పారు.క్షేత్ర స్థాయి లో అధికారులు మంచిగా విధులు నిర్వహించాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరం కలిసి ప్రజలకి సంక్షేమ పథకాలు అందజేయాలనీ సూచించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిపిటి ద్వారా సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ సంక్షేమం పథకాలపై వివరిస్తూ నాగార్జునసాగర్, మూసి, ఎస్ ఆర్ ఎస్ పి, లిఫ్ట్ ఇరిగేషన్, చెరువుల ద్వారా 5.82 లక్షల ఎకరాలు సాగు అవుతుందని జిల్లాలో 2877 కోట్ల రూపాయలతో ముక్త్యాల బ్రాంచ్ కేనాల్, జానపాడు లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టేతండా, నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పురోగటిలో ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయంతో భూములు ఇచ్చిన రైతులకి నష్టపరిహారం చాలా తొందరగా జమ చేయటం జరుగుతుందని, 35 కోట్లతో చెక్ డ్యామ్ లు, కాల్వ లకి కాంక్రీట్ లైనింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్ట్ కింద 4322,ఫేజ్ 2 ద్వారా 2500 ఇండ్లులు మంజూరు అయ్యాయని 400-600 చదరపు అడుగులలో 5 లక్షలతో ఇల్లులు నిర్మించేందుకు ధరలు పెంపు నియంత్రణ కొరకు ప్రతి గ్రామం లో ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలో 4.8 లక్షల ఎకరాలలో వరి, 90,000 ఎకరాలలో ప్రత్తి, 28000 ఎకరాలలో మిర్చి పంట సాగు చేస్తున్నారని, ఆయిల్ పామ్ జిల్లాలో 3000 ఎకరాలలో ఈ సంవత్సరం నూతనంగా సాగు లక్ష్యం పెట్టుకోగా ఇప్పటికే 1200 ఎకరాలు గుర్తించటం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా ద్వారా 367 కోట్ల రూపాయల ముందస్తుగా రైతులకి పెట్టుబడి కొరకు అకౌంట్ లో జమ చేయటం జరిగిందని, జిల్లాలో వానాకాలం సీజన్ కి సరిపోను ఎరువులు లభ్యత ఉందని తెలిపారు.మహిళా శక్తి ద్వారా జిల్లాలో 1.19 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని వారికి 538 కకోట్లు బ్యాంకు లింకేజీ ద్వారా, 26 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. గేదెలు, పౌల్ట్రీ,డైరీ పామ్, చేపల పెంపకం, ఫుడ్ పార్క్ మహిళలచే ఏర్పాటు చేశామని హుజూర్నగర్ లో మహిళలచే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తామని, రెండు చోట్ల సోలార్ పార్క్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇటీవల మహిళలకి కంపెనీ ఏర్పాటు కి, మార్కెట్ లో లోటు మెలుకువలు, నైపుణ్యం నేర్చుకునేందుకు శిక్షణ ఇవ్వటం జరిగిందని తెలిపారు.భూ భారతి రెవిన్యూ సదస్సులు ప్రతి గ్రామంలో నిర్వహించి అధికారులు ప్రజల నుండి అర్జీలను స్వీకరించటం జరిగిందని ప్రతి ధరఖాస్తు పరిశీలించేందుకు ప్రతి మండలంలో రెండు బృందాలు ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయి లో పరిశీలించి భూ సమస్య లు పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు.పౌరసరఫరాల శాఖ ద్వారా 3నెలలకి సంబంధించి ఒకే సారి సన్న బియ్యం పంపిణి 18 మెట్రిక్ టన్నుల అందరికి ఇచ్చి విజయవంతం చేయటం జరిగిందని సన్న బియ్యం ఇస్తున్నపటి నుండి ప్రజలందరరు సంతోషంగా ఉన్నారని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రభుత్వ హాస్పిటల్ లో కాన్పులు అయ్యేలా కృషి చేస్తున్నామని, ప్రోగ్రాం అధికారులు , హెల్త్ అధికారులు ప్రతి క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త లు తీసుకునేలా ప్రజలకి అవగాహన కల్పిస్తున్నామని,టి బి 100 రోజుల కార్యాచరణ లో భాగంగా 110 మందిని వల్నర్బుల్ కేసు లు గుర్తించామని వారికి పోష కిట్స్ ఇస్తున్నామని వివరించారు. ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ శాఖల ద్వారా విద్యార్థులకి నాణ్యమైన భోజనం, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్, ఉచితంగా ఇస్తున్నామని, అంబేద్కర్ ఓవర్ సీస్ ద్వారా ఇద్దరికీ 20 లక్షల స్కాలర్ షిప్ మంజూరు చేశామని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా జిల్లాలో పనులు అన్ని పూర్తి అవ్వటం జరిగిందని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయం తో కంప్యూటర్ లాబ్స్ ఏర్పాటు చేశామని,ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట ద్వారా 10000 మంది ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా అడ్మిషన్ తీసుకున్నారని దీనితో ప్రైవేట్ పాఠశాల లు ఫీజులు తగ్గించటం, ఒక్కరికి ఫీజు చెల్లిస్తే మరొకరికి ఉచితంగా అడ్మిషన్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులకి పరికరాలు ఇవ్వటానికి అర్జీలు స్వీకరించగ జిల్లాలో 740 అర్జీలు వచ్చాయని ఈ సందర్బంగా కలెక్టర్ వివరించారు.అంతకుముందు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి కలెక్టర్ యం హనుమంత రావు వారి జిల్లాలో ప్రభుత్వ పథకాల పురోగతి వివరాలను పిపిటి ద్వారా వివరించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎంపీలు రఘువీర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే లు మందుల సామెల్, బాలు నాయక్, వేముల వీరేశం, బి లక్ష్మారెడ్డి,%ఖ% వేముల వీరేశం, జై వీర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ లు సత్యం, శంకర్ నాయక్, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఉమ్మడి జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## PDSUఆధ్వర్యంలో మొదటి రోజు డిగ్రీ మరియు పీజీ కళాశాలల బంద్ విజయవంతం...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:(లోకల్ గైడ్) పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు 7500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్త డిగ్రీ ,పీజీ మరియు ఇంజనీరింగ్ కళాశాలల మూడు రోజుల బంద్ పిలుపులో భాగంగా మొదటి రోజు నిజామాబాద్ నగరంలో గిరిరాజ్ కాలేజ్ , నిశిత,నలంద,ఎస్ఎస్ ఆర్, గౌతమి, కేర్ , కళాశాలలు బంద్ చేశారు. మరి కొన్ని కళాశాలలు స్వచ్చందంగా బంద్ చేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడం వలన పేద విద్యార్థుల సర్టిఫికెట్స్ కళాశాలలలో ఉంటున్నాయని అన్నారు.. ఉన్నత చదువులకు పేద



విద్యార్థులు దూరం అవుతున్నారని,ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్నీ ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు రీయంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ఆలోచనలో ఉందని అన్నారు..ఇంజనీరింగ్ కళాశాలల బి కేటగిరి సీట్లను కన్వీనర్ కోటాలో భర్తీ చేయాలని డోనేషన్స్ తీసుకునే కళాశాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా నాయకులు మనోజ్,హుస్సేన్, నగర నాయకులు సాయికిరణ్, దుర్గాప్రసాద్, కృష్ణ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి.



### ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి

### ఎమ్మార్పీఎస్ నూతన గద్దెల నిర్మాణానికి భూమి పూజ

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ.

లోకల్ గైడ్ న్యూస్ కొత్తూరు :తరతరాలుగా వివక్షతకు గురైన మాదిగలు ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలను ఎస్సీ వర్గీకరణ ద్వారా పొందుతున్నారని, ఇకపై సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగడానికి ముందకు నడవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు.షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలో కోడిచర్ల, శేరిగూడ భద్రయ్య పల్లి గ్రామాల్లో పర్యటించి ఎమ్మార్పీఎస్ నూతన గద్దె నిర్మానాలకు భూమి పూజ చేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న మాదిగలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ గారితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ " సమాజంలో అనేక అవమానాలు అవహేళనకు గురవుతున్న మాదిగలకు అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, హక్కులను రాజకీయ చైతన్యాన్ని అందించడమే కాదు పాలకులు విస్మరించిన, పార్టీలు, ప్రతిపక్షాలు పట్టించుకోని పలు ప్రజా సమస్యలను ప్రధాన ఎజెండాగా చేసుకొని ప్రజల కోసం పాలకుల మెడలు వంచి పోరాటాల ద్వారా ఫలితాలు సమాజానికి అందించిన మహోత్తర సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని అన్నారు.మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్దులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమాలని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు. అంబేద్కర్ గారు రిజర్వేషన్లను తీసుకువస్తే, ఆ తెచ్చిన రిజర్వేషన్లను ఎస్సి వర్గీకరణతో అందరికీ పంచి మందకృష్ణ మాదిగ గారు చరిత్రకి ఎక్కాడని అందుకే రిజర్వేషన్ల అనే నాణానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఒకవైపు అయితే, మరొకవైపు మందకృష్ణ మాదిగ గారు నిలిచారని కొనియాడారు.సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాంజూలై 7న ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు పెట్టి అన్ని కులాల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కారం చేస్తామని అన్నారు. దండోరా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని, అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ గద్దెలను నిర్మాణం చేసుకొని జెండాలను ఆవిష్కరణ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొత్తూరు మండల అధ్యక్షుడు జనిగే శ్రీశైలం మాదిగ, చెదురువల్లి లింగం మాదిగ, కొంగరి లక్ష్మయ్య మాదిగ, సాయి మాదిగ, కిరణ్ మాదిగ, దయాల శివ శేఖర్ మాదిగ, దాసరి మోహన్ మాదిగ, చింటు మాదిగ, దండు జంగయ్య మాదిగ, దండు శివ మాదిగ తదితర మాదిగలు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ గా పని చేసిన పదవి విరమణ పొందిన వారిని

### -కాగితాల శ్రీనివాస్ ను సన్మానించిన, మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ఆధ్వర్యంలో



వనపర్తి లోకల్ గైడ్,: వనపర్తి మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్ గా 36 సంవత్సరాలు విధులు నిర్వహించినారు. సోమవారం నాడు కాగితాల శ్రీనివాసులు పదవి విరమణ పొందినాడు. ఈ విషయం తెలుసుకున్న బుధవారం నాడు వారిని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ మురళి, వంశ మౌని మోహన్ జెటి నరేష్ ఆర్ టి కిరణ్ మండ్ల యాది నాగులపల్లి రాము పోలేపల్లి మోహన్ రాజ్ సుగురు భాస్కర్ మండ్ల సాయి టిఎంఆర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జూలై 7న ప్రతి గ్రామీణ ఎమ్మార్పీఎస్ జెండా ఎగరేయాలి

### ఈనెల జూలై 7తో ఎమ్మార్పీఎస్ ముప్పుట 31 వ వార్షికోత్సవం

### పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు



లోకల్ గైడ్,: జూలై 7 ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకొని స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ ఆఫీస్ నందు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పెద్దింటి మధు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 7జూలై 31వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినానికి ఒక ప్రత్యేకత ఉంది ప్రతి సంవత్సరం లక్ష్యాన్ని చేరుకోకుండా ఉద్యమ స్ఫూర్తితో ఆవిర్భావ దినాన్ని జరుపుకున్నాం కానీ ఈ సంవత్సరం ఎమ్మార్పీఎస్ లక్ష్యమైనటువంటి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించుకున్నాం కావున ఒక పండుగ వాతావరణంగా ఎమ్మార్పీఎస్ సమాజంలో కుల మతాలకతీతంగా సాధించి పెట్టినటువంటి ఎన్నో సంక్షేమ పథకాలు అయినటువంటి ముఖ్యంగా ఆరోగ్యశ్రీ మరియు వృద్ధులు వితంతువుల పెన్షన్స్ మరియు వికలాంగుల పెన్షన్స్ వికలాంగుల చట్టం 33 ఫాస్ట్ ట్రాక్ కోర్టులూ చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం రేషన్ కార్డు పైన సరిపడేంత బియ్యం పథకం ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపించినటువంటి సంఘం ఎమ్మార్పీఎస్ ఈ సంఘం మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాది అలుపెరగకుండా ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎన్ని అవమానాలు వచ్చినా ఎన్ని కుట్రలు చేసినా వాటికి ఎక్కడ అలిసిపోకుండా సొలసిపోకుండా ఆగకుండా, ముందుకు నడిచిన ధీరుడే మందకృష్ణ మాదిగ ఈ జూలై 7 మందకృష్ణ మాది జన్మదిన కూడా ఉన్నది కావున ఘనంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినాన్ని జరుపుకోవాలని అదేవిధంగా పైన సూచించిన పథకాల గురించి సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన పథకాలు అవి కావున అందరికీ వాటి పైన వివరిస్తూ ప్రతి గ్రామాన జెండా దిమ్మెలు నిర్మించి జెండా ఎగిరేయాల్సిందిగా... ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో దారూర్ మండల నాయకులు రాజు ఎంఎస్ఎఫ్ వికారాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి మధు, మనీ నవీన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్,: జిల్లా పోలీస్ శాఖలో దాదాపు 40 సంవత్సరాల కాలం పాటు విధులు నిర్వర్తిస్తూ జూన్ 30 న పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు ఎస్.ఐ విల్సన్, ఏ.ఆర్.ఎస్.ఐ చందులాల్,హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ యాదయ్య, ఎల్.జి.యస్ సత్యనారాయణను జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి గారు ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీ యొక్క సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు. పదవి విరమణ పొందిన అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఏలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. అనంతరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఏ.ఓ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకోవాలి





కామారెడ్డి,లోకల్ గైడ్ : ప్రభుత్వం మంజూరి చేసిన ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణ పరిధిలోని 13వ వార్డు టేక్రీయల్ లో ఇద్దరు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదవారు కూడా గౌరవంగా సొంత ఇంటిలో నివసించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని తెలిపారు . ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని గృహనిర్మాణ శాఖ అధికారుల సూచనల మేరకు నాణ్యతగా త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకొనుటకు లబ్ధిదారులకు సహకారం అందించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్, గృహనిర్మాణ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పేదవారి గుడిసెకు 3 లక్షలు చెల్లించి -బలవంతంగా కాలిచేపిస్తున్న భూకబ్జాదారులు

### -బసవ తారక్ నగర వాసులకు అండగా ఉంటాము -

### -బీసీ కులాల సంక్షేమ సంఘం సభ్యులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): గచ్చిబౌలి బసవతారక నగర్ బలవంతుడు అనుకుంటే ఏదైనా సాధ్యమే అనడానికి ఇదో ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుంది. పేదలు నివశిస్తున్న విలువైన స్థలంపై కబ్జా ధారులు కన్ను పడింది. అంతే శతవిధాలా దాన్ని దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల గచ్చిబౌలి డివిజన్ లోని గౌలిదొడ్డి బసవ తారక నగర్ లో గత 40 సంవత్సరాలుగా వివిధ జిల్లాల నుండీ ప్రజలు వలస వచ్చి గుడిసెలు వేసుకొని కూలి నాలి పనులు చేసుకుంటూ నివసిస్తున్నారు. వీరికి ప్రభుత్వం కొన్నిరకాల సౌకర్యాలు కూడా కల్పించింది. కరెంట్ మీటర్లు, ఓటర్ ఐడి కార్డులు, ఆధార్ కార్డులు ఇక్కడే ఉన్నాయి. స్మశాన వాటిక కూడా ఉన్నది. గత కొన్ని



సంవత్సరాలనుండి ఇక్కడే నివసిస్తున్న వీరి గుడిసెలపై కొందరి కబ్జాదారుల కన్నుపడింది. అంతే వీరిని ఇక్కడ నుండి తరలించి కబ్జా చేయాలనీ వీరిపై తరుచు దాడులు చేస్తున్నారు. బిఆర్ఎస్ ఆయంలో

గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో దౌర్జన్యంగా కాలి చేయాలనీ చూడగా ప్రతిపక్షాలు గుడిసె వాసులకు అండగా ఉండడం తో వెనక్కి తగ్గారు. మరో సారి ఇలాగే చేయాలని చూడగా వారు తీవ్ర%శీ%గా వ్యతిరేకించగా డబుల్ బెడ్ రూమ్ లు కేటాహిస్తామని కొందరిని తరిలించారు. ఇప్పుడు తాజాగా మిగిలిన వారిని కూడా కాలి చేయించేందుకు స్థానిక నాయకులను అడ్డం పెట్టుకొని గుడిసెకు 3 లక్షల చొప్పున చెల్లిస్తాం, లేదంటే అవికూడా దక్కవంటూ బె దిరింపులకు దిగడంతో చేసేదేమి లేక కొందరు అవి తీసుకొని వెళ్ళిపోయారు. ఇంకా మిగిలిన వారిని కూడా తీవ్ర భయాందోళనకు గురి చేస్తూ, గుడిసెలు కాలి చేసి వెళ్ళిపోవాలని ఒత్తిడి తెస్తున్నారు. వీరికి వామ పక్షాలు, బీసీ కులాల సంక్షేమ సంఘం నాయకుల మద్దతు..కోట్ల విలువ చేసే పేదల గుడిసె స్థలాలను కాజెయడానికి ప్రయత్నిస్తున్న కబ్జాదారులను అడ్డు కోవడానికి గుడిసె వాసులకు మద్దతుగా సిపిఎం, సీపీఐ పార్టీలు మద్దతు నిలువగా బుధవారం బీసీ కులాల సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు అడ్వకెట్ రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ ఆధ్వర్యంలో ఫెడరేషన్ అధ్యక్షులు అర్.కే.సాయన్న, సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు నర్సింలు, బసవ తారక్ నగర్ బస్తీని సందర్శించి వారికీ మద్దతుగా ఉంటామని తెలిపారు. మీరు ఎవరికీ భయప దకూడదని, మీకు అండగా మేముంటామ ని భరోసానిచ్చారు. బీసీ జె. ఏసి తరుపున అన్ని రకాలుగా అండగా ఉంటామని, ఎట్టి పరిస్థితిలో మీకు ఇవే స్థలాలు దక్కెవిధంగా చూస్తామని, మీ సమస్ ను కలెక్టర్, అర్ డీ ఓ, సిఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. వెనుక ఉండి నడిపిస్తున్న కబ్జాదారుల ఆటలు సాగవని, అలాంటి దురాలోచనను కబ్జా ధారులు విరామించుకోవాలని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల నివాస స్థలాలను

### –పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలి

### –డబుల్ బెడ్ రూములు కట్టిస్తాము అన్న అధికారులపై ఆగ్రహించిన ప్రజలు

### ఏంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి..ఇస్లావత్ దశరథ్ నాయక్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ జిహెచ్ఎంసి, రెవెన్యూ, హౌసింగ్ బోర్డ్ అధికారులు, మియాపూర్ పరిధిలోని నడిగడ్డ తాండ ఓంకార్ నగర్, ఎం.ఏ నగర్ తదితర పేదలు నివసిస్తున్న కాలనీలలో పర్యటించి మీ స్థలాలను ఖాళీ చేసి మాకు అప్పచెప్పండి ప్రభుత్వం మీకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో డబుల్ బెడ్ రూములు కట్టించి ఇస్తాము. అని మాయ మాటలు చెప్పి పేద ప్రజలు నివసిస్తున్న స్థలాలను స్వాధీన పరచుకుని పెద్దలకు అప్పచెప్పటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ఆయా బస్తీలలోని ప్రజలు ఆగ్రహించి, వ్యతిరేకించి అధికారులను నిలదీసి తిరగబడి వెల్లగొట్టారు సంవత్సరాల తరబడి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని పేదలు నివసిస్తున్న కాలనీలలో కనీస అవసరాలు, మౌలిక సదుపాయాలు కల్పించలేని ఈ అధికారులు, నిజంగా పేదలకు సహాయం చేయాలి అని భావిస్తే ఈ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అనే పథకం కింద పేదలు నివసిస్తున్న స్థలాలలో ఇండ్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టేస్తాం అన్న హామీని అమలు చేయాలని అందులో భాగంగా కాలనీలలో ఉన్న పేద ప్రజల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఐదు లక్షల చొప్పున ఇచ్చి ఇంటి నంబర్లు పట్టాలు ఇవ్వాలని, భవిష్యత్తులో పేద ప్రజల ఇండ్ల జోలికొస్తే పేద ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామని ఏంసిపిఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.

## చిన్న స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం

### తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్




వికారాబాద్, లోకల్ గైడ్:వికారాబాద్ కలెక్టరేట్ లోని పరిశ్రమల శాఖ కార్యాలయంలో బుధవారం జనరల్ మేనేజర్ మహేశ్వర్ అధ్యక్షతన ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పై వ్యవసాయ, హార్టికల్చర్, మత్స్య , పశుసంవర్ధక శాఖల అధికారులు ఇతర సంబంధిత శాఖల అధికారులకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారి నవీన్ కుమార్ బసురి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పథకం యొక్క ప్రాముఖ్యతను, ప్రభుత్వ మద్దతు గురించి సమగ్ర సమాచారమును అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫుడ్ ప్రాసెసింగ్,రైతుల ఆదాయ వృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ వృద్ధి తదితర అంశాలపై ప్రభుత్వం యోచిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం, సాంకేతిక మద్దతు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, లేబెలింగ్, మార్కెటింగ్ లింకేజెస్, రుణాల సదుపాయాలు వంటి అంశాలను ప్రభుత్వం కల్పించడం జరుగుతుందన్నారు. పథకంలో భాగంగా వ్యక్తిగత యూనిట్లకు 35% రాయితీ, గరిష్ఠంగా 10 లక్షల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.సమూహ ప్రాజెక్టులకు (ఎఫ్పిఓలు, స్వయం సహాయక సంఘాలు, ప్రొడ్యూసర్ గ్రూపులకు) గరిష్ఠంగా 3 కోట్ల వరకు రాయితీ పొందవచ్చని ఆయన వివరించారు.వ్యవసాయ, హార్టికల్చర్, పశుసంవర్ధక, మత్స్య ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువవృద్ధి, బ్రాండింగ్, మార్కెటింగ్, రుణ మద్దతు తదితర అంశాల్లో ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహాయపడుతుందని ఆయన తెలిపారు.సంబంధిత శాఖల అధికారులు ఈ పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, జిల్లాలో మరింత మంది లబ్ధిదారులు ఈ పథకం ప్రయోజనాలను పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు జిల్లా పరిశ్రమల కేంద్రాన్ని 8121009155 ద్వారా సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ అవగాహన సదస్సులో వ్యవసాయ, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పేదప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం అభినందనీయం - కొందుర్గు ఎస్సై రవీందర్ నాయక్-

### ఉమ్మెంత్యాల గ్రామంలో పట్నం మహేందర్ రెడ్డి వైద్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం అనంతరం ఎస్ ఐ రవీందర్ నాయక్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు కృష్ణా రెడ్డి తదితరులు.



కొందుర్గు, ( లోకల్ గైడ్ ): గ్రామీణ ప్రాంతాల్లో వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడే పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో మేలుచేస్తాయని కొందుర్గు ఎస్ ఐ రవీందర్ నాయక్ అన్నారు. నిరుపేదలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించడం అభినందనీయమని అన్నారు. కొందుర్గు మండలంలోని ఉమ్మెంత్యాల గ్రామంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యం అత్యవసరమైన దశలో గ్రామీణ ప్రాంతాలకు అందజేస్తున్న ఈ వైద్య సేవలు ఎల్లప్పుడూ గుర్తు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన శిబిరం ద్వారా ఎముకల సమస్యలు, స్త్రీ సంబంధిత సమస్యలు, సాధారణ సమస్యలు, చిన్నారులకు సంబంధించిన వైద్య నిపుణులు ఉచిత పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత రాయికంటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ డిప్యూటీ సర్పంచ్ వెంకటరెడ్డి, అనేగళ్ల ఆనంద్, అనంత రెడ్డి, కమ్మదనం నరసింహారెడ్డి, రామచంద్రయ్య, మల్లేష్, పాండు, కమరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యారంగానికి ఏటా ఇరవై వేల కోట్లు ఖర్చు చేస్తుంది...

### కళాశాల అధ్యాపక బృందం జీతం కోసం కాకుండా విద్యార్థుల జీవితాల కోసం కృషి చెయ్యాలి... విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు...ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్స్ వాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం...



నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రతినిధి : : (లోకల్ గైడ్) కోటగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా పరిషత్ పాఠశాలను ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్స్ వాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి సందర్శించారు.ముందుగా జూనియర్ కళాశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోసారు.కళాశాల విద్యార్థులు పూలవర్షంతో పోచారం శ్రీనివాసరెడ్డి ని కళాశాలకు ఆహ్వానం పలికారు.ముందుగా కళాశాల అవరణాన్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ విద్యార్థుల గైరాజరు ఉత్తీర్ణతపై ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేశారు.విద్యాబోధనపై ప్రతేక దృష్టి సారించాలని లేదంటే కళాశాల కోటగిరి నుండి మరోచోటికి బదిలీ తప్పదన్నారు.స్వయంగా తన మొబైల్ ద్వారా విద్య ప్రముఖ్యతపై ఓ సందేశాన్ని విద్యార్థులకు వినిపించి చైతన్య పరిచారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ లొనే జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలని సూచించారు.. బాన్స్ వాడ నియోజకవర్గంలో ఏర్పాటైన డిగ్రీ వివిధ కోర్సులకు సంబంధించిన కళాశాల గురించి తెలియచేశారు.జూనియర్ కళాశాలలో టాయిలెట్ల నిర్మాణనికి 30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.జిల్లా పరిషత్ పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు.విద్యార్థుల ఉత్తీర్ణత శాతం హాజరు శాతం పరిశీలించారు.కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల గైర్హాజరుపై పోచారం శ్రీనివాసరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు..కళాశాలలో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందాని లెక్చరర్లపై అసహనం వ్యక్తం చేశారు..విద్యార్థులకు అర్థమయ్యేలా చదువు చెప్పకపోతే లెక్చరర్లను బదిలీ చేయిస్తానని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి ఐ ఈ ఓ..రవికుమార్,ఎం ఈ. ఓ.శ్రీనివాసరావు,ప్రిన్సిపాల్ కైసర్ పాషా, ఎఎంసి.చైర్మన్. హన్మంత్,మాజీ జడ్పీటీసీలు. శంకర్ పటేల్,పుప్పాల శంకర్,విండో చైర్మన్.కూచి సిద్దు,మాజీ సర్పంచ్. పత్తి లక్ష్మణ్,మాజీ ఎఎంసి చైర్మన్లు.,హమీద్,నిరాడి గంగాధర్,నాయకులు.మనోహర్, ఎజాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు...

## పార్లమెంట్‌లో దాడి చేసిన నిందితులకు బెయిల్..



**న్యూఢిల్లీ,:** డిసెంబర్ 13, 2023న జరిగిన పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన కేసులో అరెస్టయిన నీలం ఆజాద్,మహేష్ కుమావత్‌లకు ఢిల్లీ హైకోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. ఇద్దరు నిందితులు ఒక్కొక్కరూ రూ. 50,000 బెయిల్ బాండ్, అంతే మొత్తంలో ఇద్దరు పూచీకత్తులను సమర్పించాలని ఆదేశించింది. బెయిల్ షరతుల్లో భాగంగా నిందితులు ఇంటర్వ్యూలు ఇవ్వడం లేదా కేసుకు సంబంధించిన ఏదైనా బహిరంగ ప్రకటన చేయకుండా కోర్టు నిషేధించింది. సంఘటనకు సంబంధించి సోషల్ మీడియా పోస్టులు చేయవద్దని హెచ్చరించింది. ఇంతే కాకుండా నిందితులు ఢిల్లీ నగరం విడిచి వెళ్లకుండా కోర్టు ఆంక్షలు విధించింది. ప్రతీ సోమ, బుధ, శుక్రవారాల్లో ఉదయం 10 గంటలకు నిర్ణీత పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని ఆదేశించింది. డిసెంబర్ 13, 2023లో ఆరుగురు వ్యక్తులు పార్లమెంట్ సెక్యూరిటీని దాటుకుని, పార్లమెంట్ హాలులోకి ప్రవేశించారు. జీరో అవర్ సమయంలో వారు పబ్లిక్ గ్యాలరీల నుంచి దూకి, పసుపు రంగులో ఉన్న వాయువును విడుదల చేశారు. దీంతో ఒక్కసారిగా పార్లమెంట్‌లో గందరగోళం ఏర్పడింది. ఎంపీలు భయపడిపోయారు. ఆరుగురు నిందితుల్లో సాగర్ శర్మ, మనోరంజన్ డి లోక్‌సభ హాలులోకి చొరబడ్డారు. డిసెంబర్ 13, 2001 పార్లమెంట్ ఉగ్రవాద దాడి రోజే, ఈ ఘటన జరగడంతో ప్రభుత్వం ఈ కేసును సీరియస్‌గా తీసుకుంది. పార్లమెంట్ లోపల ఇద్దరు నిందితులు పొగ డబ్బాలతో హల్చల్ చేయగా.. మరో ఇద్దరు పార్లమెంట్ వెలుపల హంగామా చేశారు. వివిధ అంశాలపై ప్రభుత్వం దృష్టిని ఆకర్షించే లక్ష్యంతో ఈ ఉల్లంఘన జరిగిందని నిందితులు విచారణ సందర్భంగా పోలీసులకు తెలిపారు. నిరుద్యోగం, రైతు సమస్యలు, మణిపూర్ హింసపై తాము కలత చెందామని నలుగురు నిందితులు పోలీసులకు చెప్పారు. ఈ విషయాలపై చట్టసభ సభ్యులు చర్చించడానికి వారి దృష్టిని ఆకర్షించేందుకు రంగు పొగను ఉపయోగించామని విచారణలో వెల్లడించారు.

## సిగాచి పరిశ్రమ పేలుడు..
## గందరగోళానికి గురి చేస్తున్న అధికారుల లెక్కలు!



**హైదరాబాద్, :** సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న జరిగిన పేలుడు పెను విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూనే ఉంది. మృతుల సంఖ్య ఇప్పటివరకు 40 దాటినట్లు సమాచారం. కార్మికులు చనిపోవడంతో సిగాచి పరిశ్రమ మేనేజ్‌మెంట్‌పై కేసు నమోదైంది. అయితే సిగాచి పరిశ్రమ, అధికారుల లెక్కలు గందరగోళానికి గురిచేస్తున్నాయి. ప్రమాద సమయంలో పరిశ్రమలో డ్యూటీకి 162 మంది వచ్చినట్టు సిగాచి యాజమాన్యం ప్రకటించింది. 143 మందే డ్యూటీకి వచ్చినట్టు ప్రభుత్వ అధికారులు లెక్కల్లో తేల్చారు. 57 మంది ప్రమాదం నుంచి బయటపడి ఇంటి వద్ద ఉన్నారని అధికారులు ప్రకటన చేశారు. ఆస్పత్రుల్లో 34 మంది చికిత్స తీసుకుంటున్నట్టు లెక్కలు చూపారు. 16 మంది ఆచూకీ దొరకడం లేదని ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రకటించారు. పటాన్ చెరు ఏరియా ఆస్పత్రి మార్చురీకి 39 మృతదేహాలు వచ్చినట్టు సమాచారం. కంపెనీ లెక్కలు, అధికారుల లెక్కలకు 19 మంది తేడా ఉంది. ఏది నిజమో తెలియక బాధిత కుటుంబాల్లో అయోమయం నెలకొంది.

## శ్రీవారి ఆలయంపై మరోసారి విమానం చక్కర్లు.. భక్తుల ఆగ్రహం



**అమరావతి,:** తిరుమల శ్రీవారి ఆలయంపై మరోసారి విమానం చక్కర్లు కొట్టింది. ఆగమశాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా ఆలయంపై విమానాలు వెళ్లడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరుమల శ్రీవారి ఆలయాన్ని నో ఫ్లైయింగ్ జోన్ ప్రకటించాలని అనేక మార్లు కేంద్రాన్ని కోరారు. కానీ కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ కూటమే అధికారంలో ఉంది. అయినా కూడా ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడంపై భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నా.. ఆలయం పైనుంచి విమానాలు ఎలా వెళ్తాయంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు. శ్రీవారి ఆలయాన్ని నో ఫ్లైయింగ్ జోన్‌గా తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీటీడీకి ఉగ్రవాద ముప్పు పొంచి ఉంది. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత తిరుమలలో సెక్యూరిటీ పెంచారు. తిరుమలకు ముప్పు పొంచి ఉందని ఎప్పటికప్పుడు నిఘా వర్గాలు హెచ్చరిస్తూనే ఉన్నాయి. అయినా కూడా తాజాగా శ్రీవారి ఆలయం పైనుంచి విమానం చక్కర్లు కొట్టడంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## అన్నామలైపై క్రిమినల్ కేసు..
## వివాదంగా పవన్ కళ్యాణ్ హాజరైన సభ..



**న్యూఢిల్లీ,:** ఇటీవల మధురై కేంద్రంగా మురుగన్ భక్తుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విద్వేష ప్రసంగాలు చేశారని బీజేపీ తమిళనాడు మాజీ అధ్యక్షుడు కే. అన్నామలైపై, హిందూ మున్నాని గ్రూపులోని ఇద్దరు సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. జూన్ 22న జరిగిన మురుగన్ భక్తుల సమావేశంలో నాయకులు రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని వంజినాథన్ అనే న్యాయవాది ఆరోపించారు. ప్రజల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడం, మతపరమైన భావాలను రెచ్చగొట్టేలా అన్నామలై, హిందూ మున్నాని రాష్ట్ర నాయకుడు కాదేశ్వర సుబ్రమణ్యం, మున్నాని కార్యకర్త సెల్వకుమార్ ప్రసంగించారని కేసులు పెట్టారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ రాజేంద్రన్ హాజరైన ఈ కార్యక్రమం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. ఈ కార్యక్రమంలో పలువురి ప్రసంగాలు, తీర్మానాలు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. మతపరమైన భావాలను దెబ్బతీసేలా మాట్లాడటం, శత్రుత్వాన్ని కలిగించడం మరియు ప్రజా సామరస్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడినందుకు బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 196 (1) (ఏ), 299, 302 , 353 (1) (2) (బి) కింద అన్నా నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మద్రాస్ హైకోర్టు నిబంధనల్ని ఉల్లంఘించారని ఆరోపించారు. అయితే, అన్నామలైపై కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి కాదు. గతేడాది డిసెంబర్‌లో ముందస్తు అనుమతి లేకుండా చెన్నైలో బ్లాక్ డే ఊరేగింపు నిర్వహించిందుకు అన్నామలైతో పాటు 900 మందికి పైగా బీజేపీ కార్యకర్తలపై కేసు నమోదైంది. కోయంబత్తూర్ పేలుళ్ల దోషి అంత్యక్రియల ఊరేగింపుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై అన్నామలై నిరసన వ్యక్తం చేశారు. దీనిపై డీఎంకే సర్కార్ అన్నామలైపై కేసు నమోదు చేసింది.

# ఈ ఘోర ప్రమాదాలు ఆగేదెన్నడు?



ఇటీవల మతపరమైన క్రతువుల్లో, పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించి పలువురు అకాల మరణాలు చెందుతుండంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఆయా కుటుంబాలు తీవ్ర దుఃఖంతో కుమిలిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో జరిగిన తొక్కిసలాటలో, సింహాచలంలో చందనోత్సవం సందర్భంగా గోడకూలిన ఘటనలో, గత వారంలో పూరీ జగన్నాథ్ రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పలువురు అకాల మరణం పొందడం అందరికీ తీవ్ర దుఃఖం కలిగించింది. దీనికి ప్రధాన కారణం ఆయా దేవాలయాల బోర్డులు, ప్రభుత్వాలు, భక్తుల తొందరపాటు. ఇక గత పరిశ్రమల్లో జరిగిన ప్రమాద సంఘటనలు పక్కన పెడితే, ఇప్పుడు పటాన్‌చెరు పాశమైలారం రసాయన పరిశ్రమలో సంభవించిన ప్రమాదంలో పలువురి అకాల మరణాలకు కారణం యాజమాన్యాలు, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా కనపడుతున్నది. నిబంధనలు పాటించకపోవడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, లేబర్ డిపార్ట్‌మెంట్, ప్రభుత్వ అధికారులు, ఫైర్ డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తున్నారు అనే ప్రశ్న అందరి మెదళ్లను తొలిచి వేస్తుంది. మరోపక్క ఇటీవల కాలంలో 'విమాన ప్రమాదాలు' దేశప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. దీనికి విమానయాన సంస్థలు అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యమే కారణమని తెలుస్తోంది. ఇక రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ప్రతీ సంవత్సరం సగటున ఒక లక్షా యాభై వేల మంది అకాల మరణాలు చెందుతున్నారు. దీనికి ప్రధాన కారణం ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించడం, వాహనాల ఫిట్నెస్ లోపం, అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కారణాలతోపాటు సంబంధించిన డిపార్ట్‌మెంట్స్ అలసత్వం. ఇక వీరాభిమానంతో సినిమా హాల్స్ వద్ద, క్రికెట్ స్టేడియాల వద్ద అకాల మరణాలు చెందుతున్నారు. దీనికి కూడా వ్యక్తిగత కారణాలతోపాటు యాజమాన్యం, పోలీసు, ఫైర్ డిపార్ట్‌మెంట్స్ కారణం కనపడుతుంది. ఇటీవల బెంగళూరు క్రికెట్ స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో కొందరు అకాల మరణాలు చెందడం మనం అందరం ప్రత్యక్షంగా చూసినాం. ఇలా పలు సందర్భాల్లో, పలు కార్యక్రమాల్లో ప్రజలు అకాల మరణాలు చెందడం చాలా బాధాకరం. దీనికి ప్రధాన కారణం కొంతమేరకు భక్తులు, ప్రజలు తొందరపాటు కారణం అయితే, ఎక్కువ శాతం యాజమాన్యాలు ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యమే కారణమని నిపుణులు చెబుతున్నారు. ఇక అనుకోకుండా ఇటువంటి ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తరచూ 'చాలా దురదృష్టకరమైన సంఘటన అని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం అని, పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిందితులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రశక్తి లేదు అనే డైలాగులు సర్వసాధారణంగా వినిపిస్తారు. పోయిన ప్రాణాలు తిరిగి వస్తాయా అని, అందరూ కోరేది 'భారీ నష్టపరిహారం' ఇవ్వాలి అని డిమాండ్ చేస్తారు. 'అంతే అక్కడితో అటువంటి సమస్యలకు స్వస్తి పలకడం సర్వసాధారణం అయిపోయింది. దోషులుపై చర్యలు తీసుకునే వరకూ ఎంతమంది నిలబడుతున్నారు అనేది అసలు ప్రశ్న? కానీ జరిగిన ప్రమాదాల్లో త్వరితగతిన విచారణ జరిపి, ఎంత మందిపై చర్యలు చేపట్టారు అని విశ్లేషిస్తే కనుచూపు మేరలో ఎక్కడా కనపడవు అంటే అతిశయోక్తికాదు. ఇటువంటి పరిస్థితుల్లో, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎలా చూడగలం! అనే విషయాన్ని అందరూ సీరియస్‌గా ఆలోచన చేయాలి. ముఖ్యంగా ప్రజలు తమ వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలి. ప్రభుత్వ సూచనలు, సలహాలు, మార్గదర్శకాలు పాటించాలి. ఏ విషయములోనైన 'అతి' అనేది ప్రమాదకరం అని గ్రహించాలి. ఇక ప్రభుత్వాలు జనసమీకరణ ప్రాంతాల్లో, ప్రదేశాల్లో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అధికారులు, సంబంధించిన డిపార్ట్‌మెంటల ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలి. నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. తరచూ తనిఖీలు నిర్వహించాలి. ముఖ్యంగా పరిశ్రమల్లో అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించాలి. కార్మికుల భద్రతపై దృష్టి సారించాలి. నైపుణ్యం కలిగిన వారిని సంబంధించిన పనుల్లో బాధ్యత అప్పగించాలి. ప్రభుత్వ యంత్రాంగం పారదర్శకంగా పరిపాలన అందించాలి. అవినీతి అధికారుల వలనే లోపాలు బయటపడటం లేదు. అందువలన ఇటువంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. సమన్వయలోపం, సిబ్బంది కొరత, సాంకేతికత, విజ్ఞానం అందిపుచ్చుకోలేకపోవడం. ఇటువంటి కారణాలు వలనే పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కార్మిక సంఘాల సూచనలు, సలహాలు తీసుకోవాలి. ప్రజలు కూడా సంయమనంతో వ్యవహరించాలి. జీవితం విలువైనది అని గ్రహించాలి. మనతోపాటు మన పొరుగువారు ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించడానికి అందరూ సహకరించుకోవాలి. ప్రభుత్వ యంత్రాంగానికి దేవాలయాల సిబ్బందికి సహకరించాలి. పరిశ్రమలు, సినిమా హాల్స్, స్టేడియంల తదితర ప్రజా కేంద్రీక స్థలాల యాజమాన్యం అక్కడ ప్రజల ప్రాణాలకు భద్రత ఏర్పాటుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రమాదాలు జరగకుండా, నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు పోకుండా కాపాడగలుగుతాం.

# రహదారి భద్రతకు 'ఏఐ' సాయం




దేశంలో రోడ్డు ప్రమాదాలు రానురాను విపరీతంగా పెరుగుతున్నాయి. 2023 లో దాదాపు 1.73 లక్షల మంది ప్రాణాలు కోల్పోగా, 2024లో 4.8 లక్షల మంది కన్నా ఎక్కువ మంది చనిపోయారు. అంటే 2023 కన్నా 4.2 శాతం ఎక్కువ. ప్రతి మూడు నిమిషాలకు ఒకరు వంతున రోజుకు 474 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. బాధితుల్లో ఐదో వంతు మంది పాదచారులు కాగా, టూవీలర్లు నడిపేవారు, ముఖ్యంగా హెల్మెట్ ధరించని వారు 44 శాతం వరకు ఉన్నారు. ఎక్కువగా మనుషులను చంపుతున్నది ఓవర్ స్పీడే. మరణాల్లో రెండింట మూడొంతులు ఓవర్‌స్పీడ్ వల్లనే జరుగుతున్నాయి. ఇది మేలుకోవలసిన హెచ్చరిక. ఈ ధోరణిని అరికట్టడానికి కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలు ఉపయోగపడతాయని అధ్యయనాల్లో తేలింది. పుణె వంటి నగరాల్లో ప్రజా రవాణా వ్యవస్థలు స్మార్ట్ కెమెరాలను వినియోగించడం ప్రారంభించాయి. డ్రైవర్లు మగతగా ఉన్నారా? పరధ్యానంలో ఉన్నారా? సిగ్నల్స్‌ను దాటుకుని స్పీడ్‌గా వెళ్తున్నారా? ఇలాంటి అపసవ్య విధానాలను ఈ స్మార్ట్ కెమెరాలు పట్టేస్తాయి. కెమెరాల నుంచి, స్టీరింగ్ నమూనాల నుంచి బ్రేకుల ఒత్తిడినుంచి డేటా సేకరిస్తారు. అలాగే డ్రైవర్ ఎన్నిసార్లు కనురెప్పలు మూస్తూ తెరుస్తూ ఉన్నాడో, తరచుగా వాహనం ఎన్నిసార్లు అదుపు తప్పిందో, రెడ్‌లైట్ సిగ్నల్ వద్ద డ్రైవర్ ఎలా ప్రమాదకరంగా ప్రవరిస్తున్నాడో తెలిసిపోతుంది. అలాంటి సమయాల్లో హెచ్చరికలు వస్తాయి. కొన్ని సార్లు కీచుమని శబ్దం రూపంలోనూ, మరికొన్ని సార్లు స్టీరింగ్ వీల్ ప్రకంపించడం ద్వారాను హెచ్చరికలు వస్తుంటాయి. డ్రైవర్ల జీవితం ఎక్కువగా రోడ్లపైనే సాగుతుంది. ఏఐ వ్యవస్థ డ్రైవింగ్ అవర్స్‌ను ట్రాక్ చేయడమే కాదు, వారు స్మార్ట్‌గా డ్రైవ్ చేయడానికి సహాయపడుతుంది. ఎప్పుడు కళ్లు మత్తుతో పడినా లేదా సిగ్నల్స్‌కు స్పందించే సమయం జారిపోయినా విపత్తును పసిగట్టి తక్షణం విశ్రాంతి తీసుకోవాలని డ్రైవర్‌లకు హెచ్చరిస్తుంది. ఓవర్ స్పీడ్‌తో వాహనం వెళ్తున్నప్పుడు స్వయం చాలకంగా నియంత్రించడం, ముందున్న వాహనానికి ఈ వాహనానికి మధ్య దూరాన్ని గమనించి అవసరాన్ని బట్టి వేగాన్ని తగ్గించడం లేదా పెంచడం చేస్తుంది. డ్రైవర్లు ఒత్తిడికి గురికాకుండా సౌకర్యవంతంగా ఉండే వరకు ఏకాగ్రతను పెంచుతుంది. అయితే ఇక్కడ కీలకమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏఐ ఆధారిత డ్రైవింగ్ వ్యవస్థ విఫలమైతే ఎవరు బాధ్యత వహిస్తారు? డ్రైవర్లా లేక సాంకేతిక గణాంకాలా? ఈ ఆటోమేషన్‌పై ఆధారపడడం పెరిగితే డ్రైవర్లకు అవగాహన, సహజమైన ప్రతిస్పందన సామర్థం తగ్గిపోతాయా? ఇవన్నీ మున్ముందు జాగ్రత్తగా క్రమాంకనం చేయవలసి ఉంది. కృత్రిమ మేధ వ్యవస్థలకు వాతావరణ మార్పులు, నిలకడ లేని మానవ ప్రవర్తన, అస్థిరమైన మౌలిక సదుపాయాలు వంటి కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. వీటి నమూనాలు నియంత్రిత అమరికల్లో బాగానే పనిచేస్తాయి. కానీ అస్తవ్యస్తమైన ట్రాఫిక్ జామ్‌లోకి ప్రవేశించినా లేదా గ్రామీణ రహదారుల్లో వెలుతురు సరిగ్గా లేకపోయినా వాటి పనితీరు సరిగ్గా ఉండదు. అమెరికా, జర్మనీ వంటి దేశాల్లో ఏఐ డేటా ఆధారిత పర్యవేక్షక వ్యవస్థలను ప్రయోగాత్మకంగా వాణిజ్య నౌకల్లో వినియోగించగా, నౌకలు ఢీకొనే ప్రమాదాలు 30 శాతం వరకు తగ్గాయని తేలింది. అదే విధంగా భారత దేశంలో బస్సుల్లో డ్రైవర్లకు సహాయక హెచ్చరికల పైలట్ ప్రణాళికలను కొన్ని చోట్ల అమలు చేయగా, ప్రమాదాలు చాలా వరకు తగ్గాయని తేలింది. రవాణా వ్యవస్థలో కృత్రిమ మేధ సహాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం ఏమంత కష్టం కాదు. ఇదిలా ఉండగా కృత్రిమమేధ సాయంతో అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఢిల్లీ గురుగ్రామ్ ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేపై అందుబాటులోకి కేంద్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా తీసుకు రావడం చెప్పుకోదగిన విశేషం. దీంతో దేశంలోనే మొట్టమొదటి ఏఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ రహదారి గుర్తింపుపొందింది. ట్రాఫిక్‌ను పర్యవేక్షించడం, ప్రమాదాలను గుర్తించి హెచ్చరించడం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం. ఈ రహదారిపై సీటు బెల్టు ధరించకుండా ప్రయాణిస్తే అత్యాధునిక కెమెరాలు టక్కున పట్టేస్తాయి. ఒకే టూవీలర్‌పై ముగ్గురు ప్రయాణించడం, ఓవర్ స్పీడ్ తదితర 14 రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలను ఈ ఎటిఎంఎస్ వ్యవస్థ పట్టుకుంటుంది. దీనికి ఎన్ఐసి ఇ చలానా పోర్టల్‌ను కూడా అనుసంధానం చేశారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే పోలీసులకు సమాచారం వెంటనే అందుతుంది. ఈ ఎటిఎంఎస్‌లో ఐదు రకాల వ్యవస్థలు ఉంటాయి. ట్రాఫిక్ మోనిటరింగ్, ప్రమాదాల వీడియో చిత్రీకరణ, వాహన వేగం, వివిధ సందేశాలతో కూడిన సైన్‌బోర్డులు, సెంట్రల్ కంట్రోల్ రూమ్ వంటివి ఇందులో ఇమిడి ఉంటాయి. ఇందులోని కమాండ్ సెంటర్ అనేది డిజిటల్ బ్రెయిన్‌గా వ్యవహరిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక , జాతీయ రహదారి సిబ్బందికి సమాచారం అందిస్తుంది. దట్టమైన పొగమంచు ఏర్పడినా, రహదారిపై అడ్డంకులు ఉన్నా, రహదారుల్లోకి జంతువులు ప్రవేశించి స్వైరవిహారం చేసినా, సంబంధిత సిబ్బందిని ఈ వ్యవస్థ అప్రమత్తం చేస్తుంది. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై అమలు చేయడానికి కేంద్రం మోచిస్తోంది. ఇది కార్యరూపం దాల్చితే రహదారులపై ప్రమాదాలు చాలా వరకు తగ్గుతాయి. అలాగే రహదార్లు ఆధునిక సాంకేతికతను సంతరించుకుంటాయి.

# 'యూత్ డిక్లరేషన్' మరిచారా?



ఎన్నికల సందర్భంగా తెలం గాణ విద్యార్థి, నిరుద్యోగ యువ తకి హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా నెరవేర్చడం లేదు. ప్రధానంగా విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ అందిస్తామని, బాసరలోని రాజీవ్ గాంధీ ఐఐటి తరహాలో నాలుగు నూతన ఐఐటిలను ఏర్పాటు చేసి గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యనంది స్తామని, అమెరికాలోని ఐఎంజీ అకాడమీ తరహాలో అన్ని వసతు లతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి కిందిస్థాయి క్రీడాకారులను కూడా ప్రోత్సహి స్తామని పేర్కొంది. అలాగే ప్రతి విద్యార్థికి రూ.5లక్షల విద్యా భరోసా కార్డు అందిస్తామని, విద్యార్థులకు ఫ్రీ వైఫై సౌకర్యం కల్పిస్తామని, భారత దేశంలోనే తెలం గాణను ఒక నాణ్యమైన ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటిం చింది.ప్రతి మండలంలో ఆధునా తనమైన సౌకర్యలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసి, ఉచిత ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని కూడా వాగ్దానాలు చేసింది. ఇందులో ఒక్క టంటే ఒక్క హామీ కూడా నెరవేర్చని పరిస్థితి ఉన్నది. ప్రయి వేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులను అరికట్టేందుకు ఫీ రెగ్యు లేషన్ కమిటీ ఏర్పాటుచేసి ప్రయి వేటు స్కూళ్లలో ఫీజులను నిర్ణయిస్తామని చెప్పింది. యువ మహిళా సాధికారత పేరుతో 18 ఏండ్లు పైబడి, చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రానిక్ స్కూటర్ అందిస్తామని, విద్యా జ్యోతుల పథకం పేరుతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పదవ తరగతి పాసైతే రూ. 10వేలు,ఇంటర్ పాసైతే 15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 25వేలు, పీజీ పూర్తి చేస్తే లక్ష రూపాయలు, ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తిచేసిన వారికి అక్షరాల రూ.5లక్షలు అందజేస్తామని హామీనిచ్చింది. అధికారంలోకి వచ్చి పందొమ్మిది నెలలు కావస్తున్నా కనీసం చర్చకు కూడా పెట్టడం లేదంటే హామీలన్నీ విస్మరిస్తున్నారనే చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో విద్యాశాఖ స్వయంగా ముఖ్యమంత్రి వద్దే ఉండటంతో తమ భవిష్యత్తు కలలు నెరవేరుతాయని విద్యా ర్థులు, నిరుద్యోగులు ఎన్నో కలలు కన్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తేవారికి నిరాశే ఎదురవుతున్నది. ప్రత్యేకంగా విద్యా శాఖకు మంత్రిని కేటాయిస్తే కనీసం పర్యవేక్షణైనా ఉండేది. ఇప్పుడా పరిస్థితి కూడా లేదు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ఆరంభమై ఒడిదొడుకుల మధ్య సాగుతున్నది. గురుకుల అద్దె భవనాలకు అద్దె చెల్లించకపోవడంతో ఈ విద్యా సంవ త్సరం ఆరంభంలోనే వాటి యజమానులు అద్దె భవనాలకు తాళాలు వేసుకున్న దుస్థితి నెలకొంది. అందాల పోటీలకు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన ప్రభుత్వం కనీసం అద్దెను చెల్లించడం చేతకావడం లేదా అని చాలామంది విద్యావేత్తలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి ఉంది. నిరుద్యోగ యువతకి పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపడతామని చెప్పి, మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించిన సర్కార్ ఇప్పుడేం చేస్తోంది? పైగా మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని హామీనిచ్చి బుట్టదాఖలు చేస్తోంది.ప్రతి ఏడాది జూన్ 2 నాటికీ అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17లోపు నియామకాలను పూర్తి చేస్తామని చెప్పింది. నిరుద్యోగ యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వరకు ప్రతినెలా రూ.4వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తా మని పేర్కొంది. సర్కార్ కనీసం ఆ ఊసే తీయడం లేదు. నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణ తీర్చిదిద్దేందుకు సెంట్రలైజడ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌పోర్టలు ఏర్పాటు చేసి, ఏడు జోన్‌లలో ఎంప్లాయి మెంట్ ఎక్సెంజ్‌లను, ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను నెలకొల్పుతామని హామీనిచ్చింది. ప్రభుత్వ రాయి తీలు పొందిన ప్రయివేట్ కంపెనీల్లో తెలం గాణ యువతకి 75శాతం రిజర్వేషన్‌ను, విద్యా,ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు చేసి రూ. పది లక్షల వరకు వడ్డీలేని రుణ సదుపాయాన్ని కల్పి స్తామని నమ్మబలికింది. రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను రూ.1000 కోట్ల నిధితో ఏర్పాటు చేసి యువతకు స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తామని ప్రకటించింది. ఈ హామీలన్నీ అటకెక్కించినట్టేనా? వీటి గురించి ఎందుకు ఆలోచించడం లేదు. ఇప్పటికైనా హైదరా బాద్ యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి. ఎంతోమంది ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. కోచింగ్‌సెంటర్లలో శిక్షణ పొందుతున్నారు. ఏవో కొన్ని ఉద్యోగాలిచ్చి చేతులు దులుపుకోవడం కాదు. వెంటనే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలి. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి.లేదంటే విద్యార్థులు, నిరుద్యోగులు తమ భవిష్యత్తు కోసం పోరాటాల తోనే పాలకులపై ఒత్తిడి తీసుకురావాలి.

## మేడారం మహాజాతర తేదీలు ఖరారు!



**హైదరాబాద్, :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన 'మేడారం' మహాజాతర తేదీలు ఖరారు అయ్యాయి. జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుందని పూజారుల సంఘం ప్రకటించింది. సమ్మక్క-సారలమ్మ పూజారుల సంఘం 2026 మేడారం మహాజాతర తేదీలను ఖరారు చేసి.. దేవాదాయ శాఖకు పంపించింది. త్వరలోనే దేవాదాయ శాఖ ఆమోదం తెలపనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క-సారలమ్మలు వెలిసి ఉన్న విషయం తెలిసిందే. శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరగనుంది. 28న కన్నెపల్లి నుంచి సారలమ్మ.. 29న చిలకలగుట్ట నుంచి సమ్మక్క మేడారం గద్దెలకు చేరుకుంటారని పూజారుల సంఘం తెలిపింది. 30న భక్తులు వనదేవతలు సమ్మక్క-సారలమ్మలకు మొక్కులు చెల్లించుకుంటారు. ఇక 31న అమ్మవార్ల వనప్రవేశం ఉంటుంది. నాలుగు రోజుల పాటు జాతర జరుగుతుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారం జాతరను నిర్వహిస్తుంటారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు.

## అతి తక్కువ సుంకాలతో భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం..



**న్యూఢిల్లీ,:** భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం చర్చలు దగ్గరపడినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, భారత్-యూఎస్ త్వరలో "చాలా తక్కువ సుంకాలతో" వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం అన్నారు. దీని వల్ల రెండు దేశాలు పోటీ పడుతాయని చెప్పారు. "భారతదేశంతో మనం ఒప్పందం కుదుర్చుకోబోతున్నామని నేను అనుకుంటున్నాను. అది వేరే రకమైన ఒప్పందం అవుతుంది. మనం భారత్ లోపలికి వెళ్లి పోటీ పడగలిగే ఒప్పందం ఇది అవుతుంది. ప్రస్తుతం, భారతదేశం ఎవరినీ అంగీకరించదు. భారతదేశం అలా చేయబోతోందని నేను భావిస్తున్నాను, వారు అలా చేస్తే, చాలా తక్కువ సుంకాలకు ఒప్పందం కుదుర్చుకోబోతున్నాము" అని ట్రంప్ చెప్పారు. సుంకాల పెంపు, పరస్పర సుంకాల గడువు జూలై 09తో ముగియబోతున్న నేపథ్యంలో ట్రంప్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. ఇప్పటికీ, భారత్ అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై చర్చలు జరుపుతున్నాయి. చర్చలు చివరి క్షణాలకు చేరుకున్నాయి. అయితే, భారత్ పాడిపరిశ్రమ, వ్యవసాయం విషయంలో దృఢంగా వ్యవహరిస్తోంది. ఈ రంగాల్లోకి అమెరికాను అడ్డుకుంటోంది. మరోవైపు, ఆపిల్స్, జన్యుపరంగా మార్పు చేసిన పంటల వంటి వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల తగ్గింపు కోసం అమెరికా ఒత్తిడి చేస్తోంది. ఒక వేళ చర్యలు విఫలమైతే తిరిగి 26 శాతం సుంకాల విధింపు అమలు చేయడానికి దారితీస్తుంది.

## తెలంగాణ రైతులకు శుభవార్త.. రెండు రోజుల పాటు వర్షాలు!



**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా నిన్న విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్ఎంసీ పరిధిలోని సెంట్రల్ %ు% సాత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌండ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

## 'నితీష్‌కు తెలివే లేదు': తేజస్వి సంచలన వ్యాఖ్యలు



పట్నా: ఈ ఏడాది చివరిలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో అక్కడి రాజకీయాలు హీటెక్కుతున్నాయి. రాజకీయ నేతలు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ, ఎన్నికల వాతావరణానికి కొత్త ఊపు తెస్తున్నారు. తాజాగా బీహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. నితీష్ కుమార్‌కు ప్రజల్లో విశ్వసనీయత లేదని, ఆయన బీహార్‌ను ఇకపై పరిపాలించలేరని తేజస్వి యాదవ్ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్రం సిద్ధమవుతున్న వేళ తేజస్వి ఈ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది. రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ)నేత తన మాజీ మిత్రుడైన నితీష్‌పై పలు వ్యాఖ్యలు చేయడమే కాకుండా, జేడీయూ కార్యాలయంలో ఎప్పుడూ లేనిది.. ఇప్పుడు ప్రధాని మోదీ ఫోటో కనిపిస్తున్నదన్నారు. నితీష్‌కు తెలివే లేదు... అందుకే మోదీ ఫోటోను కార్యాలయంలో తగిలించారని అన్నారు. ఇదే ముఖ్యమంత్రి ఒకప్పుడు ?ప్రధాని మోదీతో కరచాలనం చేసి, వివాదాల్లో చిక్కుకున్నారని తేజస్వి పేర్కొన్నారు. నితీష్ కుమార్ అతని హృదయం చెప్పిన మాట వినరని, ఎందులో అతనికి సమ్మతి ఉందని తేజస్వి ప్రశ్నించారు. ఆయన పార్టీ మారుతూ ఉంటారని చెబుతూ, అందుకు పదే పదే ఇందుకు రుజువులు ఇవ్వడానికి ప్రయత్నిస్తుంటారని ఆరోపించారు. ఆయనకు ప్రజల్లో విశ్వసనీయత లేదని,అతని వయస్సు కూడా ఇందుకు ఒక కారణమని తేజస్వి వ్యాఖ్యానించారు. బీహార్‌లో ఎన్నో సంఘటనలు చోటుచేసుకున్నాయని, అటువంటి సందర్భాల్లో ఆయన ఇంటర్వ్యూ ఇచ్చిన దాఖలాలే లేవని ఆరోపించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణకు రెండేళ్లు పట్టవచ్చని, ఎన్నికలకు ఆరు నెలల కన్నా తక్కువ సమయమే ఉన్నందున ఈ కసరత్తు ఇప్పుడు ఎందుకని తేజస్వి ప్రశ్నించారు. ఈ ఏడాది నవంబర్‌లో ఎన్నికలు జరగనున్నాయి.నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభానికి రెండు నెలలే మిగిలి ఉంది. ఇప్పుడు ఎన్నికల కమిషన్ ఎనిమిది కోట్ల మందితో కూడిన కొత్త జాబితాను కేవలం 25 రోజుల్లో తయారు చేయాలి. రాష్ట్రంలోని 73 శాతం మంది వరదల బారిన పడిన సమయంలో కొత్త ఓటర్ల జాబితా రూపకల్పన సాధ్యమవుతుందా? అని తేజస్వి యాదవ్ ప్రశ్నించారు.

# 500కు పైగా పక్షి జాతులకు పొంచి ఉన్న ప్రమాదం

### పక్షులకూ భూతాపం సెగలు
### వచ్చే వందేళ్లలో మరెన్నో కనుమరుగు
### కఠోర వాస్తవాలను వెల్లడించిన అధ్యయనం



ఆహార వ్యవహారాలు, సంస్కృతికి పట్టు గొమ్మ లాంటి పక్షిజాతులలో ఉదయం వెచ్చటి సూర్య కిరణ కాంతులు ఎంతటి హాయి గొల్పుతాయో అక్కడి పక్షుల కిలకిలారావాలు అంతకంటే ఎక్కువగా మనల్ని మైమరపింపజేస్తాయి. ఎలాంటి బాదరబందీలేకుండా స్వేచ్ఛగా విహరించే అలాంటి పక్షిజాతులకు ఇప్పుడు మానవ తప్పిదాలు శాపంగా మారుతున్నాయి. శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగం, ఇష్టారీతిన సాగుతున్న మానవ కార్యకలాపాలు, పరిశ్రమల కాలుష్యం, అడవుల నరికివేత తదితరాలతో భూగోళం మండిపోతోంది. భూతాపోన్నతి ఏటికేడు పైకి పోతోంది తప్ప కిందకు దిగిరావట్లేదు. ఈ వాతావరణ మార్పుల దుష్ప్రభావాలు ఇప్పుడు పక్షులపై పడ్డాయి. అన్నెంపున్నెం ఎరుగని పక్షులను వాతావరణమార్పుల మాటున పరోక్షంగా మానవుడు చేజేతులా చంపేస్తున్నాడన్న కఠోర వాస్తవాలు తాజాగా వెలుగుచూశాయి. వాతావరణ మార్పుల కారణంగా 500కుపైగా పక్షిజాతులు త్వరగా అంతరించిపోయే ప్రమాదపుటంచున చేరుకున్నాయని తాజా అధ్యయనం ఒకటి కుండబద్దలు కొట్టింది. ఇంగ్లండ్‌లోని డెర్బిషైర్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ పరిశోధకులు చేసిన అధ్యయనం ప్రకారం అడవుల నరికివేత కారణంగా తమ సహజ ఆవాసాలను కోల్పోతున్న వందలాది పక్షిజాతులు వచ్చే వందేళ్లలో కనుమరుగవడం ఖాయమని పరిశోధకులు తేల్చిచెప్పారు.

### మూడు రెట్లు పెరిగిన ముప్పు

గతంలోనూ వ్యాధుల ప్రబలడం, సహజావరణంలో ఆహారం, అస్తిత్వం కోసం పోటీ, కొత్త ప్రాంతాలకు వలసలు.. ఇలా పలు కారణాల కారణంగా కొన్ని పక్షిజాతులు అంతర్థానమయ్యాయి. అయితే 1500 సంవత్సరం నుంచి చూస్తే నాడు అంతరించిపోయిన పక్షిజాతుల కంటే ఇప్పుడు వాతావరణ మార్పులు, అడవుల నరికివేత కారణాలతో అంతర్థానమవుతున్న పక్షిజాతుల సంఖ్య మూడు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధకులు ఆందోళన వ్యక్తంచేశారు. సంబంధిత పరిశోధనా తాలూకు వివరాలు 'నేచర్ ఎకోలజీ అండ్ ఎవల్యూషన్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఒంటి మెడ గొడుగు పక్షి, హెల్మెటెడ్ హార్న్‌బిల్ వంటి ప్రఖ్యాత పక్షిజాతులు సైతం అంతరించిపోయే ప్రమాదముంది. " ఇప్పటికే పరిస్థితి చేయిదాటి పోయిందనే చెప్పాలి. అడవుల నరికివేత, వేటను అడ్డుకోవడంతోపాటు వాతావరణ మార్పులకు అడ్డుకట్టవేసినా పెద్దగా ప్రయోజనం ఉండదు. ఇప్పుడు మరింతగా శ్రమించాల్సి ఉంది. ప్రత్యేకంగా ఈ జాతి పక్షులను పెంచి వీటి సంతతిని వృద్ధి చేయాలి. బ్రీడింగ్ విధానాలను అమలుచేయాలి" అని పరిశోధనలో కీలక రచయిత కెర్రీ స్ట్రేవార్డ్ వ్యాఖ్యానించారు.

### విస్తృతస్థాయిలో పరిశోధన

వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావం ఏవీ జాతి పక్షులపై అత్యధికంగా ఉండనేది నిర్ధారించుకునేందుకు పరిశోధకులు పెద్ద కసరత్తే చేశారు. అంతరించిపోయే ప్రమాదమున్న శిరోద్రాలు, మొక్కలు, జంతువులు, పక్షుల జాబితాను తెప్పించి అందులోని 10,000కుపైగా పక్షిజాతులపై సమగ్రస్థాయిలో అధ్యయనం చేశారు. ముఖ్యంగా వాతావరణ మార్పు ప్రభావాలకు లోనయ్యే పెద్ద రెక్కల పక్షులపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. పెద్ద రెక్కల పక్షులు ఎక్కువగా వేటగాళ్ల బారిన పడుతున్నాయి. ఈ పక్షులుండే అటవీ ప్రాంతాలు సైతం గనుల తవ్వకం, నూతన పరిశ్రమల ఏర్పాటు వంటి కారణాలతో కనుమరుగవుతు న్నాయి. " ఆధునిక ప్రపంచంలో పక్షిజాతుల అంతర్థానం అనేది మరో అతిపెద్ద ముప్పు. అరుదైన, అంతర్థానమవుతున్న పక్షిజాతుల సంరక్షణ ఇప్పుడు తక్షణావసరం" అని స్ట్రేవార్డ్ అన్నారు. " అడవి బాగుండాలంటే పక్షులు ఉండాలి. పక్షులు అడవికి ఎంతో మేలుచేస్తాయి. వందల వేల రకాల చెట్ల పళ్లను తిని గింజలను విస్తారంగా పడేస్తాయి. తద్వారా అవి అంతటా అన్ని రకాల మొక్కలు పుట్టుకొస్తాయి. రోజు లెక్కలేనన్ని కీటకాలను తిని పురుగుల బెడదను నివారిస్తాయి. ఆకుల్ని, పూతను తిని చెట్లను నాశనంచేసే చిన్న కీటకాలను పక్షులు వేటాడి ఆయా ప్రాంతాల్లో చెట్లను పరోక్షంగా కాపాడతాయి. చిన్న పక్షులు చెట్ల పరపరాగ సంపర్కానికీ దోహదపడి పూత, కాతకు కారణమవుతాయి. అడవిలో ఆహారచక్రం సవ్యంగా ముందుకు సాగాలన్నా పక్షులు ఉండాల్సిందే. ఇంతటి కీలకమైన వందలాది పక్షిజాతులు కనుమరుగైతే జరిగే జీవావరణ నష్టాన్ని పూడ్చడం అసాధ్యం. అందుకే తక్షణం అడవుల అనవసర నరికివేతకు స్వస్తి పలకాలి. వేటగాళ్ల ఆగడాలను అడ్డుకోవాలి. అరుదైన పక్షులను ప్రత్యేకంగా పెంచి వాటి సంతతిని వృద్ధి చెందించాలి" అని పరిశోధనలో మరో సీనియర్ రచయిత, ప్రొఫెసర్ మాన్యువెల్ గొంజాలెజ్ సారెజ్ చెప్పారు.

### రెమిటెన్స్‌ల్లో ప్రపంచంలో.. భారత్ నం.1
### 2024-25లో రూ.11.6 లక్షల కోట్ల వరద
### దేశంలో ఇప్పటివరకు ఈ మొత్తమే రికార్డు
### రాష్ట్రాల్లో టాప్-4లో తెలంగాణ, 6లో ఆంధ్రప్రదేశ్

# డబ్బులు వచ్చిపడుతున్నాయ్!



రూ.11.6 లక్షల కోట్లు.. ప్రపంచంలోని వివిధ దేశాల్లోని భారతీయులు 2024-25లో మనదేశానికి పంపిన డబ్బులివి. ఇలా అందుకున్న మొత్తం పరంగా ప్రపంచంలో భారత్ అగ్రస్థానంలో నిలిచి జెండా ఎగరేసింది. ఈ స్థాయిలో నగదు వెల్లువెత్తడం ఇదే తొలిసారి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను మించి రెమిటెన్స్‌లు ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది. దేశాల పరంగా చూస్తే అత్యధికంగా యూఎస్ నుంచి రెమిటెన్స్‌ల వరద పారుతోంది. -సాక్షి, స్పెషల్ డెస్క్ విదేశాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ మనదేశంలోని తమ వాళ్లకు డబ్బులు పంపే భారతీయులు కోటిన్నరకు పైగానే ఉంటారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచ దేశాలలోని ప్రవాసీయులు నుంచి భారత్‌కు బట్వాడా అయిన స్థూల నగదు విలువ 135.46 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.11.6 లక్షల కోట్లకుపైనే) చేరుకుందని భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసిన తాజా గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు వచ్చిన మొత్తాల్లో ఇదే అత్యధికమని, మునుపటి ఆర్థిక సంవత్సరం కంటే 14 శాతం ఎక్కువని కూడా ఆర్బీఐ పేర్కొంది. ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం.. 2023-24లో ఇలా అత్యధిక మొత్తం అందుకున్న దేశం మనదే.

### ఆ మూడు దేశాల నుంచే...

నిజానికి భారత్ ఒక దశాబ్దానికి పైగానే దేశాలన్నిటి కంటే అధిక మొత్తంలో నగదు చెల్లింపులను అందుకుంటోంది. గత ఎనిమిదేళ్లలో భారత్‌కు ఈ నగదు ప్రవాహం రెట్టింపు అయింది. 2016-17లో మన దేశానికి అందిన నగదు మొత్తం 61 బిలియన్ డాలర్లు మాత్రమే. కాగా, గత ఆర్థిక సంవత్సరంలో రెట్టింపునకుపైగా వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలు, యుద్ధ వాతావరణం, ముడి చమురు ధరలు బలహీనంగా ఉన్నప్పటికీ ఎన్నారైలు స్వదేశానికి పంపుతున్న నగదు మొత్తాలు మాత్రం ఏటా పెరుగుతూ ఉండటం గమనార్హం. అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యూకే.. ఏటా భారత్‌కు బట్వాడా అవుతున్న నగదు మొత్తంలో ఈ మూడు దేశాల నుంచే దాదాపు 60 శాతం మనదేశానికి వస్తోంది. ఇదే సమయంలో జీ.సీ.సి. (గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్) దేశాల నుంచి వస్తున్న నగదు స్వల్పంగా తగ్గుతోంది. (ఆధారం : ఆర్బీఐ)

### ప్రధానంగా ఇంటి ఖర్చులకే

ప్రపంచ బ్యాంకు డేటా ప్రకారం కూడా ఇండియానే ఎక్కువ నగదును పొందుతున్న దేశంగా ఉంది. 2024లో మెక్సికో 68 బిలియన్ డాలర్ల అంచనా మొత్తంతో రెండవ స్థానంలో, చైనా 48 బిలియన్లతో మూడవ స్థానంలో ఉంది. భారత్‌కు ప్రధానంగా వివిధ దేశాలకు వెళ్లిన స్వదేశీయుల నుంచే నగదు అందుతోంది. ఇలా దేశానికు బట్వాడా అయ్యే నగదు మొత్తాలను అంతర్జాతీయ ద్రవ్య నిధి రెండు రకాలుగా వర్గీకరించింది. ఒకటి ప్రాథమిక ఆదాయ ఖాతా కింద ఉద్యోగులు తమ సంపాదన నుంచి ఇక్కడకు పంపిస్తున్నవి, రెండు.. ద్వితీయ ఆదాయ ఖాతా కింద వ్యక్తిగత మొత్తాలు బదిలీలు (ఉదా: విరాళాలు, నగదు సహాయాలు వగైరా..) భారత్ విషయంలో - నగదు బట్వాడాలు అన్నీ ప్రధానంగా విదేశాలలో నివసిస్తున్న భారతీయ ఉద్యోగులు, కార్మికుల నుంచి కుటుంబ నిర్వహణ కోసం అందుతున్నవేనని ఆర్బీఐ 2025 మార్చిలో తన సెలవరి బులెటిన్ లో పేర్కొంది.

### పెట్టుబడుల కంటే ఎక్కువ!

నగదు బదిలీ ఖర్చులు తక్కువగా ఉండే దేశాలలో భారత్ నేటికీ ఒకటిగా కొనసాగుతోందని ఆర్బీఐ డేటా వెల్లడించింది. 'భారత్‌కు అందుతున్న నగదు మొత్తం భారత్‌కు వస్తున్న స్థూల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల కంటే ఎక్కువగా ఉంది. దాంతో బయటి నుంచి వచ్చే నగదు భారత్‌కు ఒక స్థిరమైన వనరు అయింది' అని ఆర్బీఐ సిబ్బంది సర్వే నివేదిక పేర్కొంది. అంతేకాకుండా, ఆ మొత్తాలు భారతదేశ వాణిజ్య లోటు నిధుల భర్తీలో ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్థూల నగదు ప్రవాహం దేశంలోని 287 బిలియన్ల వాణిజ్య లోటులో దాదాపు సగంగా (47 శాతం) ఉంది.

# భారత్‌లో ఓ-1 వీసాలకు పెరుగుతున్న ఆదరణ

### ఓ-1 రూట్లో యూఎస్‌కు!
### అసాధారణ సామర్థ్యం గల వ్యక్తులకే ఈ వీసా
### ప్రపంచంలో మూడో స్థానంలో మన దేశం
### హెచ్-1బీ కంటే ఖరీదైనా సక్సెస్ రేటు ఎక్కువే




అగ్ర రాజ్యంలో ఉద్యోగం చేయాలన్నది లక్షలాది మంది కల. యూఎస్ వర్క్ వీసా పొందడం అషామాషీ కాదు. ఈ వీసా కోసం సుదీర్ఘ కాలం వేచి ఉండడం, వలసలపై ట్రంప్ ప్రభుత్వ కఠిన చర్యలు.. వెరసి అమెరికాలో ఉద్యోగ అవకాశాలను కోరుకునే నిపుణులకు ఓ-1 వీసా ప్రత్యామ్నాయంగా అవతరిస్తోంది. స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం), కళలు, విద్య, వ్యాపారం, అథ్లెటిక్స్, సినిమా, టెలివిజన్ రంగంలో 'అసాధారణ సామర్థ్యం' కలిగిన వ్యక్తులకు తాత్కాలిక నివాసం కోసం ఈ ప్రత్యేక నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా జారీ చేస్తారు. తీవ్ర పోటీ ఉన్న హెచ్-1బీ వీసాకు ప్రత్యామ్నాయంగా ఓ-1 వీసా వినుతికెక్కుతోంది. అయితే లాటరీ లేకుండానే వీసా పొందే అవకాశం ఉండడం అభ్యర్థులకు కలిసి వచ్చే అంశం. జాతీయ, అంతర్జాతీయ ప్రశంసలందుకున్న వ్యక్తులు, చలనచిత్రం, టెలివిజన్ పరిశ్రమలో అసాధారణ విజయాల రికార్డు ద్వారా.. అసాధారణ సామర్థ్యాన్ని ప్రదర్శించే వ్యక్తులు యూఎస్‌లోకి ఓ-1 వీసా తాత్కాలిక ప్రవేశాన్ని అందిస్తోంది. ఈ వీసా పొందాలంటే దరఖాస్తుదారులు ప్రముఖ అవార్డులు, విద్యా పరిశోధన ప్రచురణలు, వారున్న రంగానికి చేసిన సేవల వంటి ఎనిమిది కఠిన ప్రమాణాలలో కనీసం మూడింటిని కలిగి ఉండాలి. కఠిన పరిశీలన కారణంగా కేవలం 37 శాతం మాత్రమే దరఖాస్తులు ఆమోదం పొందుతున్న హెచ్-1బీ వీసా మాదిరిగా కాకుండా.. అధిక నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులు వ్యవస్థాగత అడ్డంకులను దాటడానికి ఓ-1 వీసా లీప్ కల్పిస్తోంది. అర్హతల విషయంలో ఇది దరఖాస్తుదారులకు మరింత సౌలభ్యాన్ని అందిస్తోంది. ఈ వీసా పొందాలంటే కనీస జీతం లేదా అధికారిక డిగ్రీ అవసరం లేదు. సాధించిన విజయాలకు రుజువుగా అంతర్జాతీయ అవార్డులు, మీడియా కవరేజీ పొందుపరిస్తే చాలు. మూడవ స్థానంలో మనమే..: ఓ-1 వీసాలు పొందిన దేశాల జాబితాలో గ్రేట్ బ్రిటన్, బ్రెజిల్ తర్వాత మూడవ స్థానంలో భారత్ నిలిచింది. 2022-23లో భారతీయులు 1,418 ఓ-1 వీసాలు దక్కించుకున్నారు. అధిక నైపుణ్యం కలిగిన విదేశీ ప్రతిభను ఆకర్షించడానికి, కొనసాగడానికి టెక్నాలజీ కంపెనీలు దృష్టిసారించాయి. అమెరికా ప్రస్తుతం భారీగా నిపుణుల వేటలో ఉంది. ప్రధానంగా ఏఐ నిపుణుల అవసరం పెరిగింది. దీంతో విదేశీ పరిశోధకులు, ఇతర అధిక నైపుణ్యం కలిగిన నిపుణులకు డిమాండ్ను పెంచుతోంది. వీరిలో అత్యధికులు యూఎస్‌లోకి సులభ మార్గాన్ని ఓ-1 వీసా అందిస్తుందని భావిస్తున్నారు.

### చాలా ఖరీదు...

ఓ-1 వీసా దరఖాస్తు సాధారణంగా హెచ్-1బీ వీసా దరఖాస్తు కంటే చాలా ఖరీదైనది. దీని ఖర్చులు 10,000-30,000 డాలర్ల వరకు ఉంటాయి. హెచ్-1బీ ఫీజుల కంటే దాదాపు 10 రెట్లు ఎక్కువ అన్నమాట. కానీ సక్సెస్ రేట్ 93 శాతం ఉంది. తొలుత గరిష్టంగా మూడేళ్ల వరకు యూఎస్‌లో నివాసానికి అనుమతిస్తారు. అసాధారణ సామర్థ్యాన్ని ప్రదర్శించడం కొనసాగించినంత వరకు సంవత్సర కాల పరిమితితో అభ్యర్థి కోరుకున్నన్నిసార్లు గడువు పొడిగిస్తారు. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ అధికారిక డేటా ప్రకారం మంజూరైన ఓ-1 వీసాల సంఖ్య 2019-20లో 8,838 మాత్రమే. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రెండున్నర రెట్లకుపైగా పెరిగింది.

### దిగ్గజ కంపెనీల క్యూ..

గూగుల్, ఓపెన్ ఏఐ, టెస్లా, మెటా వంటి దిగ్గజ కంపెనీలు భారత్ నుండి కొత్త ప్రతిభను ప్రోత్సహించడానికి రెడీ అయ్యాయి. ఈ కంపెనీలు సేవలందిస్తున్న రంగాల్లో బాగా స్థిరపడిన అభ్యర్థులను వారి యూఎస్ ప్రధాన కార్యాలయానికి ఆకర్షించడానికి సిద్ధంగా ఉన్నాయి. హార్వర్డ్, యేల్, కొలంబియా వంటి అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు ఎల్లప్పుడూ ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ అధ్యాపకులను, పరిశోధకులను నియమించుకునే పనిలో ఉంటున్నాయి.

### ఏటా పెరుగుతున్నాయ్..

హెచ్1-బీతో పోలిస్తే ఓ-1 వీసాల సంఖ్య తక్కువగా ఉంది. 2023-24లో మొత్తం 2,25,957 హెచ్1-బీ వీసాలకు ఆమోద ముద్రపడింది. ఓ-1 వీసాల విషయంలో ఈ సంఖ్య 22,669 మాత్రమే. హెచ్1-బీ డిమాండ్ తగ్గుతున్న ధోరణిలో ఉన్నప్పటికీ.. ఓ-1 వీసాలు సంవత్సరానికి దాదాపు 10% పెరుగుతున్నాయి. ఓ-1 వీసాలకు అయ్యే ఖర్చు ఎక్కువైనప్పటికీ కంపెనీలు, వ్యక్తులు ఇప్పటికీ ఇంత పెద్ద మొత్తం వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నారు.

# ఉస్తాద్ సెట్‌లో





చిరంజీవి తాజాగా పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో సందడి చేశారు. చిరంజీవి ఓ వైపు అనిల్ రావిపూడి సినిమా చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. పక్కనే ఉస్తాద్ మూవీ షూటింగ్ జరుగుతుండటంతో చిరంజీవి ఇలా సర్ ప్రైజ్ ఇచ్చారు. ఉస్తాద్ సెట్‌లో చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఇలా కలిసి కనిపించారు. ఇందులో బాస్ లుక్స్, పవన్ కళ్యాణ్ లుక్స్ వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం అన్నాదమ్ముల్లిద్దరూ కూడా తమ తమ సినిమా షూటింగ్‌లతో బిజీగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇంత వరకు వీరమల్లు, ఓజీ అంటూ బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్‌తో నిమగ్నమైపోయారు. ఉస్తాద్ భగత్ సింగ్, చిరు అనిల్ రావిపూడి ప్రాజెక్టులు పక్క పక్కనే షూటింగ్ చేసుకుంటున్నాయి. దీంతో చిరంజీవి ఇలా ఉస్తాద్ సెట్‌లోకి వచ్చినట్టుగా కనిపిస్తోంది. చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఇలా కలిసి సెట్‌లో కనిపించడం, ఆ ఫోటోలు బయటకు రావడంతో ఒక్కసారిగా వైరల్ అవుతున్నాయి.

పవన్ కళ్యాణ్ వరుసగా తన కమిట్మెంట్లను పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. ముందుగా వీరమల్లు షూటింగ్‌ను ఫినిష్ చేశారు. ఆ తరువాత కొన్ని రోజులు ఓజీకి డేట్లు ఇచ్చారు. ఇక ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ కోసం డేట్లు కేటాయించారు. హరీష్ శంకర్ సైతం తన సొంత కథకు సాన పెట్టినట్టుగా సమాచారం. ఇంతకుముందులా తేరీ రీమేక్ కథ కాకుండా కొత్త కథతోనే హరీష్ శంకర్ ఈ మూవీని తీస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇక ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ తన స్టైల్లో మ్యూజిక్ ఇవ్వబోతోన్నారట.

ఉస్తాద్ తరువాత పవన్ కళ్యాణ్ మరో ప్రాజెక్టుని కూడా అంగీకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరి ఆ ప్రాజెక్ట్‌కి నిర్మాత ఎవరు? దర్శకుడు ఎవరు? అన్న విషయాలేవీ ఇప్పుడే బయటకు రావడం లేదు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఫోకస్ అంతా కూడా ఉస్తాద్ మీదే ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను త్వరగా ఫినిష్ చేయాలని అనుకుంటున్నారు. షూటింగ్‌లో పవన్ కళ్యాణ్ ఉంటే.. పక్కన సెట్‌లో షూట్ చేస్తున్న చిరంజీవి ఇలా వచ్చారట.

చిరంజీవి, పవన్ కళ్యాణ్ కలిసి కాసేపు అలా ఉస్తాద్ సెట్లోనే ముచ్చట్లు పెట్టారని తెలుస్తోంది. ఉస్తాద్ వివరాల్ని అడిగి మరీ చిరంజీవి తెలుసుకున్నారట. చిరు ప్రస్తుతం అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ ఫినిష్ చేసే పనిలో ఉన్నారు. ఆ మూవీ సంక్రాంతికి రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఇక చిరంజీవి విశ్వంభర రిలీజ్ డేట్ మీద ఇంకా ఎవ్వరికీ క్లారిటీ రావడం లేదు. అసలు ఈ ఏడాదికే వస్తుందా? వచ్చేఏడాదికి వాయిదా వేస్తారా? అన్నది తెలియడం లేదు.

# పెళ్లి కుదరడంతో...





ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా సూపర్‌హిట్ సినిమాలతో అలరించారు నటి మధుబాల. 1999లో వివాహం చేసుకున్న తర్వాత వెండితెరకు దూరమైన ఆమె.. మళ్లీ సహాయ నటి పాత్రలతో పలకరిస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నటనకు విరామం తీసుకోవడం గురించి మాట్లాడారు. దక్షిణాదిలో నటించిన తర్వాత బాలీవుడ్ సినిమాల్లో చేయడం సౌకర్యంగా ఉండేది కాదన్నారు.

"1997 తర్వాత నేను చేసే పాత్రలు ఆసక్తికరంగా అనిపించలేదు. ఉత్సాహంగా సెట్స్‌కు వెళ్లాలనిపించేది కాదు. దక్షిణాదిలో గొప్పగొప్ప దర్శకులతో పనిచేశాను. ఆ తర్వాత బాలీవుడ్‌లో నటించాను. ఇక్కడ కొన్ని చిత్రాల్లో వర్క్ చేశాక నాకు వింత అనుభవాలు ఎదురయ్యాయి. ఒక నటిగా నాకు సెట్స్‌కు వెళ్లడం బాధగా అనిపించేది. ఒకప్పుడు ఎప్పుడూ సెట్స్‌లో ఉండాలని కోరుకున్న నేను.. కొంతకాలానికి సెట్స్‌లో ఉండాలంటేనే చిరాకు అనిపించడం ప్రారంభించింది. అందుకే విరామం తీసుకుందామను కున్నాను" అని చెప్పారు.

ఇక అమితాబ్ సినిమాను తిరస్కరించడం గురించి మాట్లాడుతూ..

"సినిమాలకు కొన్ని రోజులు విరామం తీసుకుందామని నిర్ణయించుకున్నప్పుడే ప్రేమ నా జీవితంలోకి ప్రవేశించింది. వివాహం నిశ్చయమైంది. ఆ సమయంలోనే అమితాబ్ సినిమాలో అవకాశం వచ్చింది. అప్పటికే పెళ్లి తేదీ ఫిక్స్ కావడంతో ఆ సినిమాను తిరస్కరించాను. నా మేనేజర్ కూడా ఒకసారి నా ఆలోచనను పునఃపరిశీలించుకోవాలని కోరారు. నేను అదే మాట మీద ఉండడంతో ఆ అవకాశం సౌందర్యను వరించింది" అని చెప్పారు. అదే 'సూర్యవంశం' మూవీ.

తెలుగులో ఈ మూవీని వెంకటేశ్‌తో తీసిన సంగతి తెలిసిందే. 1991లో తమిళ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు మధుబాల. ఆ తర్వాత హిందీ, మలయాళం, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో వరుస సినిమాలు చేసి ఆకట్టుకున్నారు. 1999లో వివాహం అనంతరం ముంబయిలో స్థిరపడిన మధు నటనకు విరామం తీసుకున్నారు. మళ్లీ కొన్నేళ్ల నుంచి సహాయ నటి పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల వచ్చిన 'కన్నప్ప' సినిమాలో అతిథి పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే.

# రణ్‌బీర్ కపూర్ రామాయణం అప్డేట్ ఇదే

నితీష్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్ హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా 'రామాయణం' సినిమా షూటింగ్ పూర్తయినట్టుగా తెలుస్తోంది. షూట్ చివరి రోజున రణబీర్ ఎంతో భావోద్వేగంగా మాట్లాడినట్టుగా సమాచారం. ఇది తన కెరీర్ లోనే ముఖ్యమైన పాత్ర అని ఆయన అన్నారట. సాయి పల్లవి, యష్, రవి దూబేలకు రణ్‌బీర్ కృతజ్ఞతలు తెలిపారు. జూలై 3న ఈ చిత్రం నుంచి పోస్టర్, ఫస్ట్ గ్లింప్స్ రానుందట.

నితీష్ తివారీ తీస్తున్న ' రామాయణం 'పై ఇప్పటికే బయటకు వచ్చిన లీకులు అందరినీ ఆకట్టుకున్నాయి. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి పాత్రకు సంబంధించిన స్టిల్స్ లీక్ అయిన సంగతి తెలిసిందే. అయితే రామాయణం నుంచి ఇంత వరకు సరైన అప్డేట్ కూడా రాలేదు. అసలు ఈ మూవీని ప్రారంభించినట్టుగా కూడా ఎక్కడా అధికారికంగా ప్రకటించలేదు. చూస్తుంటే టీం ఇప్పుడు సర్ప్రైజ్ చేయబోతోంది. ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్టుగా తెలుస్తోంది.

సినిమా షూటింగ్ చివరి రోజున రణబీర్ కపూర్ ఎమోషనల్ అయినట్టుగా సోషల్ మీడియాలో ఓ వీడియో అయితే వైరల్ అవుతోంది. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన కెరీర్ లో ఇది చాలా ముఖ్యమైన పాత్ర అని రణ్‌బీర్ చెప్పినట్టుగా తెలుస్తోంది. సాయి పల్లవి , యష్ , రవి దూబే లాంటి నటులు ఈ సినిమాలో భాగమైనందుకు సంతోషంగా ఉందన్నారు. లక్ష్మణుడి పాత్ర పోషించిన రవి దూబే కూడా వీడియోలో రణబీర్ పక్కనే ఉన్నారు.

ఈ సినిమాకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను, గ్లింప్స్‌ను జూలై 3న విడుదల చేయనున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని 2026 దీపావళికి విడుదల చేయనున్నట్టుగా ఇది వరకే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి కొనసాగింపుగా రెండో భాగం 2027 దీపావళికి విడుదల అవుతుందన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యష్ నటిస్తున్నారు.

హనుమంతుడిగా సన్నీ డియోల్, మండోదరిగా కాజల్ అగర్వాల్, కైకేయిగా లారా దత్తా వంటి వారు కనిపించనున్నారని సమాచారం. ఆస్కార్ అవార్డు గెలుచుకున్న సంస్థ ఈ సినిమాకు వీఎఫ్ఎక్స్ అందిస్తోంది. ఈ సినిమాను ప్రపంచ స్థాయిలో చాలా గ్రాండ్‌గా తెరకెక్కించారని తెలుస్తోంది. ఇక ఈ మూవీలో యష్ నటించడమే కాకుండా నిర్మాణంలో కూడా భాగస్వామ్యం అయినట్టుగా తెలిసిందే. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యష్ రావణుడిగా ఏ మేరకు ఆకట్టుకుంటారో.. జనాలు ఏ మేరకు రిసీవ్ చేసుకుంటారో చూడాలి. ఇప్పటికే ఎన్నో సార్లు.. ఎంతో మంది దర్శకులు.. ఎంతో మంది నటీనటులు ఈ గాథను తెరపైకి తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే.

# బీజీఎంతో దుమ్ములేపారే



నితిన్ హీరోగా జూలై 4న రిలీజ్ కాబోతోన్న చిత్రం తమ్ముడు. ఈ మూవీని శ్రీరామ్ వేణు తెరకెక్కించారు. దిల్ రాజు, శిరీష్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈక్రమంలో తాజాగా రిలీజ్ ట్రైలర్ అంటూ అంచనాలు పెంచేశారు. ఇది వరకే తమ్ముడు నుంచి ఓ ట్రైలర్‌ను వదిలారు. ఇక ఈ రెండో ట్రైలర్‌ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులోని విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్, డైలాగ్స్ ఇలా అన్నీ కూడా అదిరిపోయాయి.

నితిన్ తమ్ముడు చిత్రం నుంచి తాజాగా వచ్చిన రెండో ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. గత నెలలో విడుదల చేసిన ట్రైలర్ సినిమా మీద అంచనాల్ని పెంచేసింది. తాజాగా రిలీజ్ ట్రైలర్ అంటూ టీం మరోసారి సినిమా మీద ఆసక్తిని పెంచేసింది. ఈ సారి విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్, బీజీఎం వంటి వాటి మీద ఎక్కువగా ఫోకస్ పెట్టింది. ముందు నుంచీ కూడా ఇదొక విజువల్ వండర్, థియేట్రికల్ ఎక్స్ పీరియెన్స్ సినిమా అని దిల్ రాజు చెబుతూనే ఉన్నారు. దానికి తగ్గట్టుగానే ఈ రిలీజ్ ట్రైలర్ ఉంది.

అక్కా, తమ్ముళ్ల ఎమోషనల్ సీన్స్‌ను ఈ రిలీజ్ ట్రైలర్‌లో కాస్త ఎక్కువగానే చూపించారు. ఇక సప్తమి గౌడకు ఎంత ఇంపార్టెన్స్ ఉందనేది ఈ రిలీజ్ ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. వర్ష బొల్లమ్మ కూడా యాక్షన్ సీక్వెన్స్‌తో అదరగొట్టేసినట్టు అనిపిస్తోంది. లయకు అయితే చాలా ఏళ్ల తరువాత ఓ స్ట్రాంగ్ కారెక్టర్ దక్కినట్టు కనిపిస్తోంది. శ్రీరామ్ వేణు ఈ సారి తన జానర్‌ను పక్కన పెట్టి ఓ కొత్త ప్రయోగం చేసినట్టుగా కనిపిస్తోంది.కల్పిత ప్రాంతం, ఆ ప్రాంతాన్ని చూపించిన తీరు, వాడిన వీఎఫ్ఎక్స్, అజనీష్ సౌండింగ్ ఇలా అన్నీ కూడా కొత్తగా ఉన్నాయి. ఇదొక రెగ్యులర్ తెలుగు కమర్షియల్ చిత్రంలా అయితే కనిపించడం లేదు. చూస్తుంటే నితిన్, దిల్ రాజు, శ్రీరామ్ వేణు కాన్ఫిడెన్స్ ఈ సారి నిజం అయ్యేలా ఉంది. తమ్ముడు మూవీ బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం ఆడియెన్స్‌లోనూ ఏర్పడింది. ఇక చిత్రయూనిట్ నమ్మకంతో ఈ మూవీని ఒక రోజు ముందే అంటే జూలై 3న స్పెషల్ ప్రీమియర్లతో సందడి చేయబోతోంది.

తమ్ముడు ప్రమోషన్స్‌లో భాగంగా గేమ్ ఛేంజర్ గురించి దిల్ రాజు మాట్లాడిన మాటలు వైరల్ అవుతున్నాయి. రామ్ చరణ్‌తో ఓ సినిమా తీసి హిట్టు కొడతానని, గేమ్ ఛేంజర్ ఫ్లాప్ అయిందనే గిల్ట్ ఉండిపోయిందని దిల్ రాజు చెప్పుకొచ్చారు. ఆల్రెడీ రామ్ చరణ్‌తో ఓ ప్రాజెక్ట్‌కి సంబంధించిన చర్చలు స్టార్ట్ చేశామని దిల్ రాజు అన్న మాటలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఇక తమ్ముడు ప్రమోషన్స్ అంటూ శిరీష్ బయటకు వచ్చి ఇంటర్వ్యూ, అందులో చెప్పిన మాటలు ఇప్పుడు నెట్టింట్లో అగ్గా రాజేసింది. ఆల్రెడీ శిరీష్ మాటలతో రామ్ చరణ్ మీద బన్నీ, ఎన్టీఆర్, మహేష్ బాబు ఫ్యాన్స్ ట్రోలింగ్ స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# ఎప్పుడు ఫీలవ్వలేదు



తెలుగులో చాలా సినిమాల్లో హీరోయిన్‌గా మెప్పించిన బ్యూటీ లయ. అయితే పెళ్లి తర్వాత యూఎస్ వెళ్లిపోయిన లయ.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా జాబ్ కూడా చేసింది. మళ్లీ చాలా ఏళ్ల తర్వాత టాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇస్తోంది.

నితిన్ హీరోగా వస్తోన్న తమ్ముడు చిత్రంలో కీలక పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా జూలై 4న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో రిలీజ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ జరిగింది. ఈ ఈవెంట్‌కు హాజరైన లయ.. తమ్ముడు సినిమా గురించి తన అనుభవాలు పంచుకుంది. నా రియల్ లైఫ్‌లో అక్కా, తమ్ముడు అంటూ తనకెవ్వరు లేరని తెలిపింది. అందుకే ఈ చిత్రం తన కెరీర్‌లో చాలా స్పెషల్ ?అని ఆనందం వ్యక్తం చేసింది. ఈ మూవీ కోసం దాదాపు 90 రోజుల పాటు చెప్పుల్లేకుండానే పని చేశానని లయ వెల్లడించింది. లయ మాట్లాడుతూ..' ఈ సినిమాలో ఉన్న ఎమోషన్స్‌కు నేను ఎప్పుడు ఫీలవ్వలేదు. ఎందుకంటే నాకు అక్కా, తమ్ముడు, చెల్లి లాంటి వాళ్లు ఎవరూ లేరు. నా సినిమా జర్నీలో ఇది ఒక కొత్త ఎక్స్‌పీరియన్స్. దెబ్బ మీద దెబ్బ తగిలి అలానే అలవాటు చేసుకున్నా. ఇన్నాళ్లు నా పాత సినిమాలు చూసి ఎలా అభిమానించారో.. నా తమ్ముడు సినిమాకు కూడా అలాగే మద్దతిస్తారని ఆశిస్తున్నా' అని తన అనుభవాన్ని పంచుకుంది. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో వర్ష బొల్లమ్మ, సప్తమీ గౌడ కీలక పాత్రలు పోషించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం జూలై 4న రిలీజ్ కానుంది. ఈ సినిమాలో నితిన్ అక్కగా ఝాన్సీ కిరణ్మయి పాత్రలో నటించింది.

# ఏ సినిమాకు ఎంత...



డిస్ట్రిబ్యూటర్‌గా శిరీష్ ఏ ఏ సినిమాకు ఎంతెంత పోయిందనే విషయాల్ని పూస గుచ్చినట్టుగా వివరించారు. కొరటాల శివతో ఎక్కడ చెడింది?.. మైత్రితో వైరం ఎలా మొదలైంది? అన్న విషయాల్నీ బయటకు చెప్పేశారు. మైత్రితో నాగ చైతన్య, నాని చేసిన సినిమాల ద్వారా మొత్తం లాస్ అయ్యామని శిరీష్ అన్నారు. ఇక వరంగల్ శ్రీను మ్యాటర్‌లో తాను హెల్ప్ చేశానని శిరీష్ చెప్పుకొచ్చారు. తనను తిట్టినా కూడా లైగర్ విషయంలో సాయం చేశానని అన్నారు. దిల్ రాజు సోదరుడు శిరీష్ తాజాగా మాట్లాడిన మాటలు, బయట పెట్టిన లెక్కలన్నీ కూడా హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. నిర్మాత నాగవంశీతో తమకున్న బంధం గురించి చెప్పడం, మైత్రి మీద ఆరోపణలు చేయడం వంటివన్నీ కూడా చర్చలకు దారి తీస్తున్నాయి. ఇక రామ్ చరణ్ మీద శిరీష్ చేసిన వ్యాఖ్యలు అయితే ఫ్యాన్ వార్‌కు దారి తీస్తున్నాయి. సితార బ్యానర్ నుంచి తీసుకున్న ఏ సినిమా వల్ల కూడా తాము నష్టపోలేదని శిరీష్ చెబుతున్నారు.

తమలా డిస్ట్రిబ్యూటర్ గురించి ఆలోచించే నిర్మాత ఎవరైనా ఉన్నారంటే అది నాగవంశీ మాత్రమే అని శిరీష్ అన్నారు. నాగవంశీ తన సినిమాల్ని కొన్ని డిస్ట్రిబ్యూటర్లు నష్టపోతే.. వాటిని పూడ్చేలా ఏదైనా సాయం చేస్తాడని చెప్పుకొచ్చారు. అలా తనకు చాలా సార్లు డబ్బుని రిటర్న్ ఇచ్చాడని, ఇతర సినిమాల్లో సర్దుబాటు చేశాడని, అందుకే నాగవంశీ ఏ రేటు చెప్పినా మేం కొనేస్తుంటామని శిరీష్ చెప్పుకొచ్చారు. కానీ మైత్రిలో మాత్రం అలా ఉండదని అన్నారు. మైత్రిలో ప్రతీ సారి ఎక్కువ రేట్లు చెబుతుంటారని, ఆ రేట్లకే కొనాల్సి ఉంటుందని, అక్కడ మాత్రం డిస్ట్రిబ్యూటర్లు ఎంత నష్టపోయినా మైత్రి వాళ్లు పట్టించుకోరు అని శిరీష్ చెప్పుకొచ్చారు. మైత్రి నుంచి తీసుకున్న సవ్య సాచి వల్ల మూడు కోట్లకు పైగా నష్టపోయామని, నాని గ్యాంగ్ లీడర్, అంటే సుందరానికి వల్ల కూడా రెండు కోట్ల చొప్పున నష్టపోయినట్టుగా చెప్పుకొచ్చారు. వీటిలో కొంత సర్దుబాటు చేస్తామని చెప్పారు కానీ ఇంత వరకు ఏం చేయలేదని మైత్రి గురించి శిరీష్ అన్నారు.

ఉప్పెన టైంలో మైత్రితో కాస్త విబేధాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ సినిమా నుంచి మైత్రి వాళ్లు సొంతంగా డిస్ట్రిబ్యూట్ చేసుకుంటామని అన్నారట. పుష్ప రేట్ విషయంలోనూ కాస్త తేడాలు వచ్చాయని శిరీష్ తెలిపారు. ఆచార్య విషయంలో కొరటాల శివ రేటు ఎక్కువగా చెప్పారని.. అందుకే చివరి నిమిషంలో ఆ మూవీని కొనలేదని, అది అలా వరంగల్ శ్రీనుకు వెళ్లి.. పెద్ద నష్టాల్ని తెచ్చి పెట్టిందని శిరీష్ చెప్పుకొచ్చారు.

డబ్బింగ్ రూపంలో వచ్చిన పెద్దన్నకి 12 కోట్లు, బీస్ట్, వేట్టయాన్ ఇలా అన్ని చిత్రాలకు నష్టపోయామని శిరీష్ అన్నారు. ఒక్క జైలర్ చిత్రానికి మాత్రమే డబ్బులు వచ్చాయని తెలిపారు. ఇక ఇప్పుడు కూలీ సినిమాను మొదట్లో సునీల్ నారంగ్‌కు 30 కోట్ల మేరకు డీల్ వచ్చిందట. కానీ ఇప్పుడు క్రేజ్, డిమాండ్ పెరగడం వల్ల అది 45 కోట్ల వరకు వెళ్లిందని శిరీష్ చెప్పుకొచ్చారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499